ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

ఆదివారం 15 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 285 | Sunday 15 February 2026 | Vol.No 27 Issue No .285 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

# తెలంగాణలో మారుతున్న సమీకరణాలు

- హంగ్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ నజర్
- కనీసం 20 కైవసం చేసుకునేలా కసరత్తు
- మంత్రులు, పార్టీ నేతలతో సిఎం రేవంత్ సమీక్ష
- ఆయారామ్ గయారామ్ ల హడావిడి
- సిఎం రేవంత్‌తో భేటీ అయిన వడ్డేపట్టి కౌన్సిలర్లు



హైదరాబాద్,ఫిబ్రవరి14 : మున్సిపల్ ఎన్నికల ఫలితాల తరవాత సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మరోవైపు ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎంన్నికపై అనుసరించాల్సిన వ్యూహంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రధానంగా రాష్ట్రంలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారనున్నారు. మ్యాజిక్ ఫిగర్ దాటని మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లోని సిఎం క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు.. తదుపరి కార్యాచరణపై చర్చించారని సమాచారం. ప్రధానంగా 38 హంగ్ మున్సిపాలిటీలపై చర్చ జరగనుంది. వీటిలో ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకునేలా మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. 20కిపైగా హంగ్ మున్సిపాలిటీలు 'హస్త'గతం అవుతాయని ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. ఈ సమావేశానికి పలువురు సీనియర్ నేతలూ హాజరయ్యారు. ఇకపోతే తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్నికల్లో గెలిచిన పలువురు స్వతంత్ర అభ్యర్థులు తమకు నచ్చిన పార్టీల్లో చేరుతున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ లావణ్య, ఇస్నాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ రాహుల్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. మరోవైపు నారాయణపేట పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ జయశ్రీ భాజపాలో చేరారు. హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సమక్షంలో కాషాయం కండువా కప్పుకొన్నారు. నారాయణపేటలో మొత్తం 24 స్థానాలకు భాజపా 11 స్థానాలు గెలుచుకుంది. స్వతంత్ర అభ్యర్థి చేరికతో భాజపా సభ్యుల సంఖ్య 12కి చేరింది. దీంతో నారాయణపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు కీలకం కానుంది. ఇప్పటికే బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు, భాజపాకు చెందిన ఒక కౌన్సిలర్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అక్కడ మొత్తం 34 స్థానాలు ఉండగా.. కాంగ్రెస్‌కు 14, బీఆర్ఎస్‌కు 14, స్వతంత్రులకు 5, భాజపాకు 1 స్థానం దక్కాయి. దీంతో ఆ పార్టీ బలం 17కు చేరింది. ఈ నెల 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మిగతా 2లో..

## జాతీయ రహదారిపై విమాన ల్యాండింగ్ సౌకర్యం

- అసోంలో ల్యాండ్ అయిన ప్రధాని మోదీ విమానం



గౌహతి,ఫిబ్రవరి14 : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. అస్సాం పర్యటన నిమిత్తం అక్కడకు చేరుకున్నారు. దిబ్రూగఢ్ – మోరాన్ జాతీయ రహదారిపై నిర్మించిన అత్యవసర ల్యాండింగ్ ఫెసిలిటీ రోడ్డుపై మోదీ ప్రయాణించిన ప్రత్యేక విమానం దిగింది. దీంతో అస్సాంలో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైనట్టయింది. ఆ తర్వాత.. మోదీ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఏర్పాటుచేసిన యుద్ధ, రవాణా, ఎయిర్‌క్రాఫ్ట్‌ల వైమానిక ప్రదర్శనను వీక్షించారు. ఈ ఈఎల్‌ఎఫ్ గురించి ఎక్స్ వేదికగా ప్రత్యేక పోస్ట్ చేశారు. క్లిష్ట సమయంలో సహాయ కార్యకలాపాలకు, అత్యవసర ప్రతిస్పందనకు ఈ ఫెసిలిటీ కీలకం కానుందని పేర్కొన్నారు మోదీ. ఈశాన్య భారతదేశంలో ఏర్పాటుచేసిన ఈ ఎమ్జ్గ్ర÷న్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ(ఇఒఈ).. చైనా మిగతా 2లో..

## ఫార్ములా-ఈ కార్ రేసులో కీలక పరిణామం

- ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు అనుమతి



హైదరాబాద్,ఫిబ్రవరి14 : ఫార్ములా–ఈ కార్ రేసు కేసు కీలక మలుపు తిరిగింది. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా అనుమతి లభించింది. ప్రాసిక్యూషన్ విషయంపై రాష్ట్రానికి కేంద్రం సమాచారం ఇచ్చింది. మిగతా 2లో..

## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

- ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే
- అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి14 : తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ మిగతా 2లో..



## రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

- అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం
- ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరిగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం మిగతా 2లో..



## బిజెపితో బిఆర్ఎస్ పొత్తులకు తెర



- తోకపార్టీలకే తోక పార్టీగా మారిన బిఆర్ఎస్
- సిపిఐకి మద్దతు ఇస్తామనడమే ఇందుకు నిదర్శనం
- మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్,ఫిబ్రవరి14 : మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మిగతా 2లో..

## కరీంనగర్ మేయర్ పీఠం బిజెపిదే

- మ్యాజిక్ ఫిగర్ దాటిన లెక్క
- కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం
- ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలు
- కేంద్రమంత్రి బండి సంజయ్



హైదరాబాద్,ఫిబ్రవరి14 : కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీ చేతికి వెళ్తుందా లేదా కాంగ్రెస్‌కా? అనే విషయానికి దాదాపు తెరపడింది. కార్పొరేషన్‌లో గెలిచిన ఇద్దరు స్వతంత్ర కార్పొరేటర్లు బీజేపీ గూటికి చేరారు. కేంద్రమంత్రి బండి సంజయ్ వారికి కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇది వరకే మరో ఇద్దరు కార్పొరేటర్లు బీజేపీలో చేరగా.. తాజాగా మరో ఇద్దరు కమలం పార్టీకే జై కొట్టారు. దీంతో కార్పొరేషన్‌లో బీజేపీ బలం 34కు చేరింది. మొత్తం 66 డివిజన్లలో ఎన్నికలు జరగ్గా.. బీజేపీ 30 మిగతా 2లో..

## ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ

- అది వారసత్వంగా వస్తున్న ప్రక్రియ
- ఉన్నంతలో మెరుగైన బడ్జెట్ అందించాం
- బడ్జెట్‌పై సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు



అమరావతి,ఫిబ్రవరి14 : ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. ఇబ్బందులు అధిగమించి ఇప్పుడిప్పుడే ట్రాక్ మిగతా 2లో..

## 16న ఎపికి వస్తున్న బిల్‌గేట్స్

- మూడుసార్లు ఎపికి రప్పించిన ఘనత నాదే
- సంజీవిని పథకం వస్తున్నారని వెల్లడించిన చంద్రబాబు



అమరావతి,ఫిబ్రవరి14: మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 16న సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం అమరావతిలో పార్టీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన భేటీలో సీఎం చంద్రబాబు ఈ విషయం వెల్లడించారు. 'ఎల్లుండి మిగతా 2లో..

# అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు

- రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు
- రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు
- మూలధన వ్యయం రూ. 53,915 కోట్లగా అంచనా
- రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు
- విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు
- రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు
- ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు
- జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు
- మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రూ.9,906 కోట్లు
- అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు
- పోలవరం రూ.6,105 కోట్లు కేటాయింపు
- విభజన సమస్యలతో పాటు, గత ఐదేళ్ల నష్టాలను అధిగమించేలా ముందుచూపు
- బడ్జెట్ అంటే కేవలం లెక్కులు మాత్రమే కాదు
- బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



అమరావతి,ఫిబ్రవరి14 : 2026–27కు సంబంధించిన వార్షిక బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.3,32,205 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు ఏపీ అసెంబ్లీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా పరుగులు పెట్టించాలనే సంకల్పం లాంటిదని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. వరుసగా మూడోసారి ఆయన బడ్జెట్‌ని ప్రవేశ పెట్టారు. ఒకసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్.. రెండు సార్లు పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన పయ్యావుల.. రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు, మూలధన వ్యయం రూ. 53,915 కోట్లుగా అంచనా వేశారు. రెవెన్యూ లోటు రూ. 22,002 కోట్లు, ద్రవ్య లోటు రూ. 75,868 కోట్లగా అంచనా వేశారు. అయితే, రాష్ట్ర రెవెన్యూ లోటు గణనీయంగా తగ్గింది అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. 2025– 26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ. 41, 118.36 కోట్లుకు చేరింది. 2026–27 బడ్జెట్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ. 22, 002.50 కోట్లు ఉంది. 2025–26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రూ. 80,567.47 కోట్ల ద్రవ్య లోటుగా నమోదు అయింది. ఇక, 2026–27బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్య లోటు రూ. 75,868.09 కోట్లుగా ఉండొచ్చని అంచనా. 2026–27 వార్షిక బ్జడెట్:



రూ.3,32,205 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం: రూ.2,56,143 కోట్లు,మూలధన వ్యయం: రూ.53,915 కోట్లు,రెవెన్యూ లోటు: రూ.22,002 కోట్లు,ద్రవ్య లోటు: రూ.75,868 కోట్లుగా చూపారు. ప్రధానంగా రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు, రోడ్లు, పోర్టు, మిగతా 2లో..

## తెలంగాణలో మారుతున్న సమీకరణాలు

నేపథ్యంలో ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన 8 మంది కౌన్సిలర్లు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డేపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కౌన్సిలర్లు కుర్వ పావని, శారద, మంజుల, యుగేందర్‌రెడ్డి, దేవమ్మ, విజయ్‌భాస్కర్, జయశ్రీ, తిమ్మప్ప నగరానికి చేరుకొని సీఎంతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తాము కాంగ్రెస్ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ జాగృతి పార్వర్డ్ బ్లాక్ ద్వారా పోటీ చేసింది. అయితే అభివృద్ధికి సహకరిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## జాతీయ రహదారిపై విమాన ల్యాండింగ్ సౌకర్యం

సరిహద్దుకు 300 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇటీవల నిర్మించిన 4.2 కిలోమీటర్ల ఈ హైవేపై రఫేల్, సుఖోయ్ వంటి యుద్ధ విమానాలను ల్యాండ్ చేయవచ్చు. అంతేకాకుండా.. అత్యవసర పరిస్థితుల్లో సైనిక, పౌర విమానాలను దింపేందుకూ ఇది ఉపయుక్తం కానుంది. దిబ్రూగఢ్ ఎయిర్‌పోర్ట్, చబువా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్లలో కార్యకలాపాలు నిర్వహించలేని సందర్భాల్లో దీనిని ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకోవచ్చు.దీంతో సరిహద్దు ప్రాంతాల్లో ఏమైనా ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు.. భారత వాయుసేన వేగంగా స్పందించేందుకూ మార్గం సుగమం కానుంది. టేకాఫ్, ల్యాండింగ్ రెండింటికీ అనుకూలంగా ఈ ఫెసిలిటీని డిజైన్ చేశారు. పశ్చిమ, ఉత్తర, మధ్య భారతంలో ఇప్పటికే ఈ ఈఎల్ఎఫ్‌లు ఉన్నాయి.

## రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

తెలిపింది. రోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా- బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- ట్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఫార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

## ఫార్ములా-ఈ కార్ రేసులో కీలక పరిణామం

ఫార్ములా-ఈ రేసింగ్ ఒప్పందాల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ గతంలోనే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ని విచారించడానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా అరవింద్ కుమార్ విషయంలో కేంద్రం అనుమతి ఇవ్వడంతో.. ఇప్పుడు ఏసీబీ ఆయనపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు పూర్తి స్వేచ్ఛ పొందింది. కాగా, ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ ఉన్నారు.

# ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ

ఎక్కుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పారు. ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చింది. కేంద్ర సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం. వ్యవసాయం, సేవారంగాల నుంచి ఎక్కువ ఆదాయం రావాలి. రెండుమూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది. అక్కడి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నాం. అమరావతికి రాకపోకలు పెరిగి ఆదాయమూ వస్తుంది. అమరావతికి పశ్చిమ బైపాస్‌తో యాక్సెస్ పెరిగింది. ఇన్నర్, ఔటర్ రింగురోడ్డుతో మరింత పెరుగుతుంది. హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడం బాగుంది. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదు. 2014-19 మధ్య కూడా రెయిన్ గన్స్‌తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది. అప్పుడే హంద్రీనీవాను సీరియస్‌గా తీసుకున్నాం. రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే. దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి. ఇక్కడ పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉంది. ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో ఇచ్చే నివేదిక వారి పనితీరుకు నిలువుటద్దం. నేను గతంలో ఉన్నట్లు నిక్కచ్చిగానే ఉంటా. మారకపోతే వాళ్లకే నష్టం. మొత్తం 9 పారామీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా. వారికి తెలియని ఇంకొన్ని పారామీటర్లు కూడా నా వద్ద ఉన్నాయి. లోకేశ్ తన పని తాను చేస్తున్నాడు. నా పని నేను చేస్తున్నా. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్.. భయం-భక్తిలా ఉండాలి. మంగళగిరి చీరలకు లోకేశ్ బాగా బ్రాండింగ్ కల్పిస్తున్నారని చంద్రబాబు తెలిపారు.

## కరీంనగర్ మేయర్ పీఠం బిజెపిదే



స్థానాల్లో విజయ ఢంకా మోగించింది. తాజాగా మరో నలుగురు చేరడంతో మ్యాజిక్ ఫిగర్ దాటేసింది. దీంతో దాదాపు బీజేపీకే కరీంనగర్ కార్పొరేషన్ వెళ్లనుంది. అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజిక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా? అని నిలదీశారు. వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడుతూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు

ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు, 'వీబీ జీ రామ్ జీ'కి రూ.8,365 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ.5,451 కోట్లు, పరిశ్రమలకు రూ.3,161 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సర్దుబాటు నిధి రూ.1,500 కోట్లు, స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు, జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు కేటాయించారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రూ.9,906 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు, పోలవరం రూ.6,105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.1,927 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లు, మత్స్యకార సేవలో రూ.260 కోట్లు, పంటల బీమా రూ.250 కోట్లు, పీఎం కృషి సించాయి యోజన రూ.190 కోట్లు కేటాయించారు. సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు కేటాయింపులు పరిశీలిస్తే ...ఎన్టీఆర్ భరోసా - రూ.27,719 కోట్లు,దీపం 2.0 - రూ.2,601 కోట్లు, వివిధ వర్గాలకు ఆర్థిక మద్దతు - రూ.2,320 కోట్లు, స్త్రీశక్తి - రూ.1,420 కోట్లు, వీకర్ సెక్షన్లకు సబ్సిడీ, ఉచిత విద్యుత్ - రూ.600 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలో - రూ.450 కోట్లు, తల్లికి వందనం రూ.9,668 కోట్లు స్త్రీ, శిశు సంక్షేమం రూ.4,581 కోట్లు,ఉపకార వేతనాలు రూ.3,836 కోట్లు ,మగ్ర శిక్ష రూ.2,946 కోట్లు ఉన్నత విద్య రూ.2,566 కోట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం- రూ.2,161 కోట్లు ,మనబడి మన భవిష్యత్ రూ.1,500 కోట్లు, నైపుణ్యాభివృద్ధి కిరూ.1,232 కోట్లు,పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా రూ.707 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్రకు రూ.654 కోట్లు, యువత, క్రీడలు రూ.438 కోట్లు కేటాయించారు. శాఖల వారిగా బ్జడెట్ కేటాయింపులు పరిశీలిస్తే... వ్యవసాయ అనుబంధ రంగాలు - రూ.13,598 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ - రూ.22,942 కోట్లు, మున్సిపల్ శాఖ - రూ.14,539 కోట్లు జలవనరుల శాఖ - రూ.18, 224 కోట్లు, పాఠశాల విద్యాశాఖ - రూ.32,308 కోట్లు, ఇంధన శాఖ - రూ.13,934 కోట్లు, సాంఘిక సంక్షేమ శాఖ - రూ.11,118 కోట్లు, కార్మిక శాఖ - రూ.735 కోట్లు, గృహ నిర్మాణ శాఖ - రూ.6357 కోట్లు, రోడ్లు, భవన నిర్మాణాల శాఖ - రూ.9,856 కోట్లు, హోం శాఖ - రూ.9,165 కోట్లు కేటాయించారు. ఇక ఇతర కేటాయింపులు పరిశీలిస్తే ..పోలీస్ శాఖకు 3 వేల కొత్త వాహనాలు కొత్త పోలీస్ అకాడమీ కోసం 94 ఎకరాలు,ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు,జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు,స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు,విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ.28,000 కోట్లు,రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30,000 కోట్లు, కేటాయించారు. వరుసగా మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం తన అదృష్టమని అన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యానికి అనుగుణంగా బ్జడెట్ రూపొందించినట్లు తెలిపారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాయలసీమ రైతుల కలలను సాకారం చేసేది బడ్జెట్ అన్నారు. కుటుంబాన్ని నడిపిస్తున్న గృహిణికి భరోసా ఇచ్చేది బడ్జెట్ అని చెప్పుకొచ్చారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలో పరుగులు పెట్టించాలనే సంకల్పం తమది అని స్పష్టం చేశారు.

బ్రాండ్ చంద్రబాబు వల్లే స్వర్ణాంధ్ర సాకారమన్నారు ఆర్థిక మంత్రి . గూగుల్‌తో ఏపీ ప్రభుత్వం చేసుకుంది బాహుబలి ఒప్పందమని తెలిపారు. రైతుల కలలను నెరవేర్చేలా, యువతకు ఉద్యోగవకాశాలు కల్పించేలా, తన బిడ్డలను చక్కగా పెంచాలనే తల్లికి భరోసా ఇచ్చేలా బడ్జెట్ ఉందన్నారు. పాలన ఎలా చేయకూడదో అనేది గత ప్రభుత్వ రాష్ట్రానికి చేసిన నష్టాన్ని చూస్తే అర్థమవుతుందని తెలిపారు . గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దేలా 2024లో బడ్జెట్ ప్రవేశపెడితే... స్వర్ణాంధ్ర విజన్-2047కు బాటలు వేస్తూ 2025లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టామని చెప్పారు. ఆర్థిక విధ్వంసం ఎదుర్కొన్న రాష్ట్రాన్ని సరిదిద్దడానికి రెండేళ్ల సమయం ఎంత మాత్రమూ సరిపోదని మంత్రి చెప్పారు. ఈరాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టంతో పాటు... గత ప్రభుత్వ పాలన కూడా తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు మంత్రి. చాలా సవాళు ఉన్నా రాష్ట్రం చెప్పుకోదగ్గ స్థాయిలో అభివృద్ధి జరిగిందని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. ఇప్పటి వరకు ఏం సాధించాం... ఇంకా ఏం సాధించాలనే అంశాల ఆధారంగా బ్జడెట్ రూపొందించామని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని ప్రాంతాల్లోనూ అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఈ బడ్జెట్‌ను తీర్చిదిద్దామన్నారు. కాగితాలకే పరిమితం కాకుండా... క్షేత్ర స్థాయిలో సంక్షేమాన్ని అమలు చేయడమే లక్ష్యంగాబడ్జెట్ రూపొందించామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

## 16న ఎపికి వస్తున్న బిల్‌గేట్స్

అమరావతికి బిల్ గేట్స్ వస్తున్నారు. బిల్ గేట్స్‌ను 3 సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత నాదే' అని సగర్వంగా ప్రకటించారు. తొలిసారి హైటెక్ సిటీ (హైదరాబాద్) కోసం, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం గేట్స్‌ను రప్పించానని, ఇప్పుడు సంజీవని పథకం కోసం పిలిపిస్తున్నామని వివరించారు. ఆరోగ్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చే లక్ష్యంతో సంజీవని పథకం రూపొందుతోంది. బిల్ / మెలిండా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఈ పథకం ద్వారా గ్రామీణ ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్, మాతా శిశు సంరక్షణ వంటి అంశాల్లో పురోగతి సాధించాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా, సంజీవని పథకం అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 2025లో ప్రవేశపెట్టిన టెక్నాలజీ ఆధారిత ప్రజా ఆరోగ్య కార్యక్రమం. ఇది రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్'గా మార్చడం, ప్రతి పౌరుడికీ డిజిటల్ హెల్త్ రికార్డులు, ముందస్తు రోగ నిర్ధారణ, ఉచిత, సులభ వైద్య సేవలు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ హెల్త్ రికార్డులు: సంజీవని పథకం కింద ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొ÷ల్/డిజిటల్ హెల్త్ కార్డ్ ఇస్తారు. ఇందులో వైద్య పరీక్షలు, చికిత్స చరిత్ర, ప్రిస్క్రిప్షన్లు, ల్యాబ్ రిపోర్టులు, వ్యాక్సినేషన్ రికార్డులు స్టోర్ అవుతాయి. మొబైల్ ఫోన్ ద్వారా డాక్టర్ అపాయింట్‌మెంట్లు బుక్ చేసుకోవచ్చు. క్యాష్‌లెస్, పేపర్‌లెస్ మాత్రమే కాకుండా తక్షణ సాయం అందుతుంది. ప్రతి కుటుంబానికీ సంవత్సరానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స (యూనివర్సల్ హెల్త్ కవరేజ్). అవసరమైతే ట్రస్ట్ ద్వారా అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్ కోసం రూ.25 లక్షల వరకు సాయం అందించనున్నారు. ముందుగానే రోగాలను గుర్తించడం. ఉదాహరణకు 30 ఏళ్లు దాటిన వారికి, హై-రిస్క్ కేసులకు స్క్రీనింగ్. రాష్ట్రవ్యాప్తంగా 72.73 లక్షల మందికి 42 రకాల వైద్య పరీక్షలు (రక్త పరీక్షలు, డయాబెటిస్, , గుండె సంబంధిత వంటివి) చేస్తారు.ఎఐఆధారిత స్క్రీనింగ్, పర్సనలైజ్డ్ మెడిసిన్ కార్యక్రమాన్ని బిల్ / మెలిండా గేట్స్ ఫౌండేషన్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సహకారంతో అమలు చేస్తున్నారు. ఇది ఆయుష్మాన్ భారత్, హెల్త్ సర్వీసెస్‌తో ఇంటిగ్రేట్ అవుతుంది.

అమరావతి రాజధాని ప్రాంతంగా ఉండటంతో.. సంజీవని పథకం ఇక్కడ ప్రధానంగా అమలు చేయాలని చూస్తున్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులు, పర్సనలైజ్డ్ మెడిసిన్ వంటి అంశాలు అమరావతిలో ఫోకస్ చేస్తున్నారు. బిల్ గేట్స్ తన పర్యటనలో (ఫిబ్రవరి 16) అమరావతికి వచ్చి ఈ పథకంపై చర్చలు జరుపుతారు. ఇది అమరావతిని హెల్త్‌కేర్ / టెక్నాలజీ హబ్‌గా మార్చే భాగంగా చూస్తున్నారు. మొదటి పైలట్ ప్రోగ్రాం కుప్పం నియోజకవర్గంలో విజయవంతంగా ప్రారంభమైంది. తర్వాత 2026 జనవరి నుంచి చిత్తూరు జిల్లా మొత్తం అమల్లోకి తెచ్చారు. 2026లో రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా అమలు చేస్తారు. జూలై 2026 నాటికి లక్షల మంది స్క్రీనింగ్ పూర్తి చేసి, ఆరోగ్య భద్రతను బలోపేతం చేయాలనేది ఈ పథకం లక్ష్యం. ఈ పథకం రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తెచ్చే 'గేమ్ ఛేంజర్'గా చెబుతున్నారు.

# బిజెపితో బిఆర్ఎస్ పొత్తులకు తెర

వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కంచుకోట ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ బలహీన పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని అన్నారు. కమ్యూనిస్టులను తోక పార్టీగా అభివర్ణించిన బీఆర్ఎస్.. ఇప్పుడు సీపీఐకు మద్దతు ఇస్తానంటోందని వ్యాఖ్యలు చేశారు. తోక పార్టీలకే.. బీఆర్ఎస్ తోక పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. సీపీఐ అడగకుండానే.. కొత్తగూడెంలో సీపీఐకు కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇవ్వటం దిగజారుడే అని చెప్పుకొచ్చారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు ఎన్ని మాటలు అన్నారో కేటీఆర్‌కు గుర్తు లేదా అని కవిత ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని ఆరోపణలను కేటీఆర్ ఒప్పుకున్నట్లేనా అని కవిత నిలదీశారు. కార్మికుల కోసం సీపీఐకు మద్దతు అంటోన్న కేటీఆర్ నయ వంచన చేసుకుంటున్నారని అన్నారు. అవసరం వచ్చినప్పుడు.. బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తొస్తారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని మున్సిపల్ ఫలితాలు చెప్తున్నాయన్నారు. మున్సిపాలిటీలను తీర్చిదిద్దానని చెప్పుకుంటోన్న కేటీఆర్.. ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. ఈ స్థానాలు రావడమే ఎక్కువ అన్నట్లు కేటీఆర్ మాట్లాడటం సిగ్గు చేటని విమర్శించారు. 'నేనే రాజు నేనే మంత్రి.. సీఎం పదవి ఆరు నెలలు బోనస్' అంటోన్న రేవంత్.. రైతుల బోనస్ గురించి మాట్లాడాలని కవిత డిమాండ్ చేశారు. జాగృతిపై కామెంట్స్ చేస్తోన్న వారికి చెప్తున్న.. ఇది జస్ట్ ట్రైలర్.. పిక్చర్ బాకీ హై' అని అన్నారు కవిత. కరీంనగర్ కార్పొరేషన్ కోసం బీజేపీ అష్టకష్టాలు పడుతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో తప్ప బీజేపీ ఎక్కడా లేదన్నారు. సింగరేణి ఎన్నికల్లో కూడా ఏఐఎఫ్‌బీతో కలిసి జాగృతి పోటీ చేస్తుందని ప్రకటించారు. 40కి పైగా స్థానాల్లో జాగృతి, ఏఐఎఫ్‌బీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు కవిత. వడ్డేపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రలోభాలకు గురిచేస్తోందని ఆరోపించారు. ఎవరికి మద్దతివ్వాలో స్థానిక జాగృతి నేతలు డిసైడ్ చేసుకుంటారని తెలిపారు. చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వ సొమ్ముతో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహించారని కవిత ఆరోపించారు. గతంలో 90 శాతం గెలిచిన బీఆర్ఎస్.. 17 సీట్లకు పడిపోవటం దారుణమన్నారు. ఉత్తర తెలంగాణలో బీజేపీకి మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ ముందే డిసైడ్ అయిందని కవిత వ్యాఖ్యలు చేశారు.

# పార్టీ నేతలతో లోకేశ్ విందు సమావేశం

- విజయవాడ, గుంటూరు నేతలతో భేటీ
- ఆత్మీయంగా పలకరింపులు..

**అమరావతి,ఫిబ్రవరి14(ఆర్ఎన్ఎ):** రాజకీయ వ్యూహాలు, అసెంబ్లీ బడ్జెట చర్చల బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ.. మంత్రి నారా లోకేష్ ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శనివారం మధ్యాహ్నం ఉండవల్లిలోని.. ఆయన నివాసంలో గుంటూరు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం వనభోజనాల తరహాలో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగింది. రాజకీయ చర్చలకు తావులేకుండా, కేవలం కుటుంబ విషయాలు, పిల్లల చదువులు, వారికి గల క్రీడాభిలాషపై మాట్లాడుకున్నారు. సమావేశానికి వచ్చిన చిన్నపిల్లలతో లోకేష్ సరదాగా కబుర్లు చెబుతూ గడిపారు. చదువు, కెరీర్ ఒక్కటే జీవితం కాదు..పిల్లలు క్రీడలను కూడా కెరీర్‌గా ఎంచుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి' అని లోకేష్ ఈ సందర్భంగా సూచించారు. తన నియోజకవర్గమైన




మంగళగిరిలోని చేనేత కార్మికులకు అండగా నిలిచేందుకు లోకేష్ ప్రతి అవకాశాన్నీ వాడుకుంటున్నారు. ఈ సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా మంగళగిరి చేనేత చీరలను కానుకగా అందజేసి తన నియోజకవర్గ బ్రాండింగ్‌ను చాటుకున్నారు. కేవలం విందుకే పరిమితం కాకుండా.. బాధ్యతాయుతమైన నాయకుడిగా లోకేష్ మరో అడుగు వేశారు. గతంలో ఆయా నియోజకవర్గాల నాయకులు తనకు ఇచ్చిన వినతులపై తాజా పరిస్థితి ఏంటి? పనులు ఏ దశలో ఉన్నాయి? అనే అంశాలతో కూడిన స్టేటస్ రిపోర్టులను స్వయంగా ఆయా నాయకులకు అందజేశారు. ఈ విందులో గుంటూరు ఎంపీ / కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ (తెనాలి-జనసేన), ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ),ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు),బూర్ల రామాంజనేయులు (ప్రత్తిపాడు), గల్లా మాధవి (గుంటూరు వెస్ట్),నసీర్ అహ్మద్ (గుంటూరు ఈస్ట్),ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని),తంగిరాల సౌమ్య (నందిగామ),శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట),వసంత వెంకట కృష్ణప్రసాద్ (మైలవరం),కొలికపూడి శ్రీనివాసరావు (తిరువూరు) బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్),గద్దె రామమోహన రావు (విజయవాడ ఈస్ట్) ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వీరిలో ఉన్నారు.

## రైతుల సంఘాల పేరుతో రాహుల్ భేటీ కృత్రిమం

- రంగస్థలం నిర్వహించారంటూ కేంద్రమంత్రి విమర్శలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14: లోక్‌సభ ఆవరణలో రైతు సంఘాల నేతలతో శుక్రవారం కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ సమావేశమైన సంగతి తెలిసిందే. పార్లమెంట్ భవన సముదాయంలో జరిగిన ఈ భేటీలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం, రైతులు, రైతు కూలీల జీవనోపాధిని కాపాడడంపై చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో రైతులతో రాహుల్ భేటీ.. నకిలీ సమావేశం అంటూ బీజేపీ నేతలు విమర్శించారు. రాహుల్ నిర్వహించిన మీటింగ్ కృత్రిమమైనది, అలానే ఆధారం లేనిదంటూ బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శనివారం 'ఎక్స్' వేదికగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వీడియోను రిలీజ్ చేశారు. 'రాహుల్ గాంధీ మరోసారి రంగస్థలం నిర్వహించాడు. ఆయన నిర్వహించిన సమావేశం అత్యంత కృత్రిమమైనదిగా ఉంది. అలాగే దీని ద్వారా నకిలీ కథనాన్ని బయటపెట్టారు. ఈ సమావేశంలో కొందరు కాంగ్రెస్ నేతలు రైతులుగా నటించారు. వారితో రాహుల్ గాంధీ నకిలీ సంభాషణ నిర్వహించారు. రైతుల ప్రయోజనాలను ప్రధాని మోదీ పూర్తిగా రక్షించినా కూడా.. అమాయకపు రైతులను తప్పు దోవ పట్టించేందుకు రాహుల్ గాంధీ, ఆయన స్నేహితులు ఇలాంటి నకిలీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. వీరి నిజ స్వరూపాన్ని బయటపెడతాను' అని గోయల్ పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందంపై రాహుల్



గాంధీ చేసిన వ్యాఖ్యలు అబద్దాలని, నిజమైన రైతులను ఆందోళనకు గురి చేస్తుందని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శుక్రవారం రాహుల్‌తో జరిగిన సమావేశంలో అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని రైతు సంఘాల నేతలు వ్యతిరేకించారు. మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, పండ్లు, పప్పు ధాన్యాల రైతుల బతుకుదెరువు.. ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఈ ఒప్పందంతో దేశంలోకి వ్యవసాయ దిగుమతులకు తలుపులు తెరుచుకుంటాయని.. ఇతర పంటలు కూడా భారత్‌లోకి ప్రవేశిస్తాయని రాహుల్ వారికి చెప్పారని కాంగ్రెస్ ఓ ప్రకటనలో వెల్లడించింది.

# సంపాదకీయం

## తొలిదశ నపార్లమెంట్ పమావేశాలు ముగింపు

పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యధావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యథాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా..ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలమీ లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్వితచరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రబుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపోతుంది.నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తాయి. పాలకపక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలోనే ప్రధాని సమాదానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళ్లు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు..పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరయస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేమీ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని, వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళ్లు తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో సమానంగా చూడడం దురదృష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది. అప్పుడే పార్లమెంట్‌కు విలువ ఉంటుంది. ఇందుకు తాము అనుగుణంగా ఉన్నామా లేమా అన్నది ఇరుపక్షాలు బేరీజు వేసుకోవాల్సి సమయం కూడా.

# అవినీతి రహిత పురపాలక సంఘంగా తీర్చిదిద్దండి

## సూర్యాపేట పట్టణాభివృద్ధికి అవిరళ కృషి చేస్తా.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..



సూర్యాపేట ఫిబ్రవరి 14:(విజన్ ఆంధ్ర)సూర్యాపేట పురపాలక సంఘాన్నిఅవినీతి రహిత పురపాలక సంఘంగా తీర్చి దిద్దాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవుపలికారు.గతంలో సూర్యాపేట పురపాలక సంఘంలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలు పునరావృతం కాకుండా నూతన పాలక మండలి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఉద్భోధించారు.నూతనంగా ఎన్నికయిన సూర్యాపేట పురపాలక సంఘం ప్రతినిధులు శనివారం సాయంత్రం హైదరాబాద్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.48 వార్డులకు గాను 31 స్థానాలలో విజయం సాధించిన కౌన్సిలర్లను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి మీద ఉన్న సూర్యాపేట పట్టణం ఇప్పటివరకు ఊహించిన మేరకు అభివృద్ధి సాధించ లేక పోయిందన్నారు.పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద చూపిన ఆదరణ అనన్య సామాన్యమైనదని,ప్రజలు మనమీద అపారమైన నమ్మకంతో గురుతర బాధ్యత మోపారని వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు పని చేయాలని ఆయన ఉపదేశించారు.జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగా సూర్యాపేట పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.ఎప్పటికప్పుడు పట్టణాభివృద్ధిపై సమీక్షించుకుని ప్రత్యేక ప్రణాళికలు రూపొందించేందుకు కార్యాచరణ పథకాన్ని రూపొందించుకుందమన్నారు.అందుకు సరిపడా నిధులు తెచ్చి సూర్యాపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఏ.ఐ.సి.సి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి,సూర్యాపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి,పిసిసి కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు, పోతు భాస్కర్ లతో పాటు నూతనంగా ఎన్నికయిన కౌన్సిలర్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం మహాశివరాత్రి జాతర సందర్భంగా

### నిఘా నీడలో మహాజాతర.. 175 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ





వేములవాడ టౌన్ ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర)మహాశివరాత్రి జాతర సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ప్రాంగణంతో పాటు పట్టణ కేంద్రంలోని కీలక ప్రాంతాల్లో మొత్తం 175 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి జాతర ప్రాంగణం, ట్రాఫిక్ రద్దీ, క్యూలైన్లు, పార్కింగ్ ప్రదేశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తిన వెంటనే కమాండ్ కంట్రోల్ నుండి వైర్లెస్ సెట్ ద్వారా సంబంధిత సిబ్బందికి సమాచారాన్ని చేరవేస్తున్నారు.భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారి దర్శనం చేసుకునేలా, అలాగే అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు.

## శ్రీశైలంలో వైభవంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

### పుష్పపల్లకిపై దర్శనమిచ్చిన మల్లికార్జునుడు

శ్రీశైలం,ఫిబ్రవరి14: శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వైభవంగా జరుగుతున్నాయి. భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి అమ్మవారు పుష్పపల్లకిలో భక్తులకు దర్శనమిచ్చారు. పుష్పపల్లకిలో శ్రీస్వామి అమ్మవారికి అర్చకులు వేదపండితులు ఆలయ ఛైర్మన్, సభ్యులు,ఈవో శ్రీనివాసరావు ప్రత్యేకపూజలు నిర్వహించి హారతులిచ్చారు. విద్యుత్ దీపకాంతుల నడుమ శ్రీశైలం పురవీధులలో శ్రీస్వామి అమ్మవార్ల గ్రామోత్సవానికి తరలుతుండగా... ఉత్సవం ముందు కోలాటాలు డమరక నాధాలతో పలు రకాల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయం ఎదుట పలు రకాల పుష్పాలతో దేదీప్యమానంగా సర్వాంగ సుందరంగా తయారుచేసిన పుష్పపల్లకిలో శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవంలో భక్తులను కనువిందు చేశారు గంగాధర మండపం దగ్గర పుష్పపల్లకిలో ఉన్న శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక హారతులిచ్చి అనంతరం అంకాలమ్మ గుడి,నంది మండపం బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు శ్రీస్వామి అమ్మవార్ల గ్రామోత్సవం కన్నులపండువగా సాగింది. గ్రామోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు పుష్పపల్లకిపై ఉన్న శ్రీస్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు శ్రీశైల క్షేత్రమంత శివనామస్మరణతో మారుమ్రోగింది....

# సిరిపురంలో మహా శివరాత్రి మహోత్సవం ఘనంగా నిర్వహణ



మర్పల్లి ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ మంగళ శక్తి పీఠము వెంకటగిరి ఆశ్రమంలో మహా శివరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆశ్రమాధిపతి అష్ట తీర్థ స్వామి తెలిపారు. శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.శనివారం ఉదయం 6-30 గంటలకు స్వామి వారికి రుద్రాభిషేకం, 9-30 గంటలకు సుదర్శన హోమం, మధ్యాహ్నం 1-00 గంటలకు పూర్ణాహుతి నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశీర్వాదాలు పొందారు.

ఆదివారం ఉదయం 5-30 గంటలకు రుద్రాభిషేకం ప్రారంభమై, 8-30 గంటలకు రుద్రాభిషేకం మరియు రుద్రహోమం, 11-00 గంటలకు రుద్రాభిషేకం, రుద్రహోమ పూర్ణాహుతి నిర్వహించనున్నారు. సాయంత్రం 5-00 గంటలకు రుద్రాభిషేకం, ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు పండ్ల ప్రసాద వితరణ ఉంటుంది. రాత్రి 12-00 గంటలకు లింగోద్భవ రుద్రాభిషేకం ప్రత్యేకంగా నిర్వహించనున్నారు.సోమవారం ఉదయం 7-30 గంటలకు రుద్రాభిషేకం అనంతరం ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్వామీజీ తెలిపారు.ఈ మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివుని కటాక్షాన్ని పొందాలని అష్ట తీర్థ స్వామి ఆకాంక్షించారు.

## నేటి శివరాత్రి ఉత్సవాలకు విద్యుత్తు కాంతులతో ముస్తాబైన ఆలయాలు

సంగెం ఫిబ్రవరి 14 విజన్ ఆంధ్ర మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాలలో శివాలయాలు ముస్తాబయ్యాయి. నేటి మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు ఆలయాల్లో శివరాత్రి వేడుకలకు ఆలయాలన్ని పలు గ్రామాల సర్పంచులు, అధికారులు సర్వంగా సుందరంగా విద్యుత్తు కాంతులతో ముస్తాబయ్యాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తే అవకాశం ఉండడంతో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. శివరాత్రి రోజున ఉపవాస దీక్షలతో వచ్చే భక్తుల కోసం ఆలయాల వద్ద త్రాగునీరు, చలవ పందిళ్లు, లైటింగ్ క్యూలు ఏర్పాటు చేస్తున్నారు. కార్పొరేట్ల తో పాటు ఆలయాల చుట్టూ విద్యుత్తు దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా భారీగా భక్తులు తరలివస్తారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపిస్తారు. వేల సంఖ్యలో శివ పార్వతుల కళ్యాణాన్ని తిలకిస్తారు. పలు ఆలయాల ఆవరణలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్న కాఫీ, టీ, చిన్న పిల్లల బొమ్మలు, చిత్రపటాలు, మిఠాయిలు, తదితరాలు విక్రయించే స్టాళ్ల ఏర్పాటు, భక్తుల వాహనాల పార్కింగ్ కు పంచాయితీ సిబ్బందితో ఆలయం వెలుపల ఉన్న స్థలాలను యంత్రాలతో చదును చేస్తున్నారు. శివరాత్రికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనాతో ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రత్యేక పార్కింగ్, పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

## జగిత్యాలలో విచిత్ర పరిస్థితి

### జీవన్ రెడ్డి, సంజయ్‌ల పోటాపోటీ క్యాంపులు

హైదరాబాద్,ఫిబ్రవరి14 మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి కోసం రెండు పార్టీలు ప్రయత్నాలు చేయటం చూస్తుంటాం. కానీ, జగిత్యాలలో మాత్రం విచిత్ర పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీకే చెందిన జీవన్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన తమ అభ్యర్థులతో వేర్వేరుగా క్యాంపులు ఏర్పాటు చేశారు. శుక్రవారమే కాంగ్రెస్ బీ ఫాం మీద గెలుపొందిన నేతలు, స్వతంత్రులు, ఎంఐఎం కౌన్సిలర్లతో కలిపి 23 మందితో ఎమ్మెల్యే సంజయ్ క్యాంపునకు బయలు దేరగా.. శనివారం తన వర్గంలోని 14 మంది కౌన్సిలర్లతో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. రెండు వర్గాలు క్యాంపు రాజకీయాలు మొదలు పెట్టడంతో జగిత్యాల మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. ఈ పదవి కోసం నలుగురు పోటీ పడుతుండగా.. జీవన్‌రెడ్డి వర్గానికి వరిస్తుందా లేక సంజయ్ వర్గానికా అనేది పెద్ద ప్రశ్నగా మారింది. అయితే, ఛైర్‌పర్సన్ పదవి ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

## పాతబస్తీలో రాత్రివేళ పోలీసుల సోదాలు

హైదరాబాద్,ఫిబ్రవరి14: భాగ్యనగరంలో శాంతిభద్రతలను కాపాడటమే లక్ష్యంగా చార్మినార్ జోన్ పోలీసులు శనివారం రాత్రి భారీ 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు. డీసీపీ కిరణ్ ఖరే స్వయంగా పర్యవేక్షించిన ఈ సోదాల్లో రౌడీ షీటర్ల ఇళ్లను జల్లెడ పట్టారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో సుమారు 300 మందికి పైగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, ఏసీపీ పర్యవేక్షణలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. చార్మినార్ జోన్ వ్యాప్తంగా ఉన్న దాదాపు 90 మందికి పైగా రౌడీ షీటర్ల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు.

# మున్సిపల్ ఎన్నికల్లో దౌర్జన్యాలు

## కాంగ్రెస్ అక్రమాలతో గెలుపు

## మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్



సిద్దిపేట,ఫిబ్రవరి14: మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ పలు దౌర్జన్యాలకు పాల్పడిందని, డబ్బులు, మద్యం ఏరులై పారించిందని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అబద్దాల పునాదులు మీద పుట్టి అన్ని దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని అధికారం నడిపిస్తుందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో గుడ్డిలో మెల్లలాగా కాంగ్రెస్ గెలిచిందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా పోరాటం చేసి గెలుపొందారని కొనియాడారు. రాజకీయ వ్యవస్థలో ప్రభుత్వాలు ఎపుడు కూడా శాశ్వతం కాదు. ప్రజలు శాశ్వతం. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కి సరైన గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎక్కడ ఒక్క ప్రాజెక్ట్ నిర్మించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఫ్రీ టికెట్ పెట్టి పురుషులకు డబుల్ రెట్లు పెంచారని ఆరోపించారు.కేసీఆర్ పాలనలో ఎన్నో అద్భుతాలు చూశారని, రాష్ట్రం సాధించడం ఒక్క అద్భుతమైన ఘట్టమని, తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని అనేక ప్రాజెక్ట్ లు నిర్మించారని తెలిపారు. గతంలో నీరు, విద్యుత్ లేక రైతులు ఇబ్బంది పడ్డారని, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడితే కేసీఆర్ పంట సహాయం చేశారని గుర్తు చేశారు.తాను టీడీపీ లో ఉన్నపుడు 5గంటలకు మించి విద్యుత్ రాకపోయేదని వివరించారు. రియల్ ఎస్టేట్ రంగం కాంగ్రెస్ ప్రభుత్వంలో కుదేలయింది ని, కేసీఆర్ హయాంలో భూముల ధరలు ఆకాశాన్ని అంటితే కాంగ్రెస్ హయాంలో భూముల ధరలు పడిపోయాయని అన్నారు. సిద్దిపేటను హరీష్ రావు బాగా అభివృద్ధి చేశారని ప్రశంసించారు.

## పార్టీ మారిన పలువురికి తప్పని ఓటమి ఓటుతో ప్రజలు దూరం పెట్టిన వైనం

హైదరాబాద్,ఫిబ్రవరి14 పదవుల కోసం ఇష్టారీతిన పార్టీలు మారిన నేతలకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు గట్టిగా బుద్ధిచెప్పారు. పలు జిల్లాల్లో పార్టీ మారిన వారిని ప్రజలు తిరస్కరించారు. బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి, అసవరాలు తీరగానే అవతలి పార్టీలకు వెళ్లిన పలువురికి ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు షాకిచ్చారు. నల్లగొండ జిల్లా చౌటుప్పల్‌కు చెందిన వేంరెడ్డి రాజు గతంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ నుంచి బీఆర్ఎస్ తరఫున కౌన్సిలర్‌గా గెలిచారు. దాంతో అతడికి బీఆర్ఎస్ పార్టీ ఛైర్మన్ పదవి కట్టబెట్టింది. పార్టీలో మున్సిపల్ ఛైర్మన్ పదవి అనుభవించిన అతను ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఆయన తన భార్య వేంరెడ్డి సంధ్యను కౌన్సిలర్‌గా బరిలో దించారు. 16వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన ఆమెను ఏకంగా 374 ఓట్ల తేడాతో ఓడించి రాజుకు దిమ్మతిరిగేలా చేశారు. మెదక్ జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా గెలిచిన గాడిపల్లి భాస్కర్‌ను ఛైర్మన్ పదవి కూడా వరించింది. 2014 నుంచి 2020 వరకు ఏకంగా ఆరేళ్లు మున్సిపల్ ఛైర్మన్ పదవి అనుభవించాడు. అవసరం తీరిన తర్వాత బీఆర్ఎస్‌ను వదిలేసి బీజేపీలో చేరాడు. ఈ ఎన్నికల్లో ఆయన భార్య గాడిపల్లి కళ్యాణిని బీజేపీ అభ్యర్థిగా బరిలో దించాడు. కానీ ఓటర్లు కళ్లు బైర్లు కమ్మేలా షాకిచ్చారు. ఏకంగా 529 ఓట్ల తేడాతో ఓడించారు. బీఆర్ఎస్ అభ్యర్థి గోలి మమత ఆమెపై ఘన విజయం సాధించారు.

## పట్టుదలే పాఠం... టి.బి వ్యాధిపై విశిష్ట పరిశోధనతో పిహెచ్‌డీ సాధించిన తిరుపతి



మేడిపల్లి, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర): కష్టపడి చదివితే అసాధ్యం అనేది ఏదీ లేదని దామెరా తిరుపతి నిరూపించారు. జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం కేసిరెడ్డిపల్లికి చెందిన ఆయన అణు నిర్మాణ నమూనా విధానాలను వినియోగించి కొత్త ప్రధాన ఔషధ అణువులను రూపకల్పన చేసి క్షయవ్యాధి (టి.బి)పై విశిష్ట పరిశోధన చేశారు. ఈ పరిశోధనను ఉస్మానియా యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి. వాసవి ఆధ్వర్యంలో పూర్తి చేసి పిహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తెలుగు మీడియంలో చదివాం కాబట్టి ఇంగ్లీష్ మాట్లాడలేమో, చదువులో రాణించలేమో అనే భావనను విడిచిపెట్టాలి. పట్టుదలతో, స్వయం కృషితో ముందుకు సాగితే ఏదైనా సాధ్యమేనని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, దేశంలో ప్రముఖమైన ఉస్మానియా యూనివర్సిటీలో అత్యున్నత పిహెచ్‌డీ పట్టా పొందాలనే ధృఢ సంకల్పంతో ముందుకు సాగానన్నారు. తెలుగు మీడియం చదువు, ఆర్థిక ఇబ్బందులు, పల్లెటూరు నేపథ్యం వంటి అవరోధాలు తన లక్ష్యం ముందు నిలవలేకపోయాయని గర్వంగా పేర్కొన్నారు. తనకు పిహెచ్‌డీ పట్టా సాధించడంలో సహకరించిన అధ్యాపకులు, తల్లిదండ్రులు, స్నేహితులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ నేత గిరిప్రసాద్ సతీమణి కమలాదేవి మృతి

### సంతాపం ప్రకటించిన ఎమ్మెల్యే కూనంనేని

హైదరాబాద్,ఫిబ్రవరి14: సీపీఐ అగ్ర నాయకులు, కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ సతీమణి నల్లమల కమలాదేవి (87) ఇకలేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లో కన్నుమూశారు. కమలాదేవి భౌతిక కాయాన్ని బంధువులు, పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు సందర్శనార్థం జూబ్లీహిల్స్‌లోని ఆమె పెద్ద కుమార్తె నివాసంలో ఉంచనున్నారు. సాయంత్రం 4 గంటల వరకు అక్కడే ఉంచి తరవాత సాయంత్రం 5-00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు

## ప్రదోష కాలమే పరమశివుడికి ప్రీతికరం

### ఆ సమయంలోనే పూజలు చేస్తే మంచిది

వేములవాడ,ఫిబ్రవరి14:తిథులలో త్రయోదశి, చతుర్దశి చాలా ప్రత్యేకమైనవి. శివరాత్రికి సంబంధించినంత వరకు 'ప్రదోష' కాలం చాలా ముఖ్యం. అంటే రాత్రి కాలం అని అర్థం. రాత్రి వేళ ప్రదోషంతో ప్రారంభమవుతుంది. అంటే... సాయంత్రం ఆరు నుంచి ఏడు గంటల మధ్య సమయం అన్నమాట. ఈ సమయంలో పరమేశ్వరుడిని పూజించినా, శివ పంచాక్షరీ ధ్యానం చేసినా మానసిక ప్రశాంతత లభిస్తుంది. విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇక, త్రయోదశికి మన్మథుడు, చతుర్దశికి కలి పురుషుడు అధిపతులు. వీరిరువురినీ నియంత్రించే శక్తి ఒక్క పరమేశ్వరుడికే ఉంది. అలాగే బుధ, గురువారాలు బుద్ధికీ, మాటకీ సంకేతం గనక... రోజూ కాకపోయినా ఈ రోజుల్లో, ఆ తిథుల్లో ప్రదోషకాలంలో శివారాధన చేయాలని చెబుతారు. 'ఓం నమః శివాయ' అని స్మరిస్తే చాలు కరిగిపోతాడు పరమశివుడు. భక్తితో ఓ సుమం సమర్పించినా సంతుష్టుడవుతారు. ఇక స్వామికెంతో ప్రీతి కరమైన ప్రదోష కాలంలో పూజిస్తే విశేష ఫలితాలు ఉంటాయి. ప్రదోషమంటే పాప నిర్మూలన. తెలిసీ తెలీక చేసే పాపకర్మల వల్ల ప్రతిబంధకాలను కొని తెచ్చుకున్నట్లవుతుంది. దాంతో పురోభివృద్ధికి ఉన్న అవకాశాలు పరిమితమౌతాయి. ఆ పాపకర్మలు నిర్జీవం కావాలంటే, దానికి తగ్గ పుణ్యకర్మలు చేయాలి. పరమశివుడు ప్రమథ గణాలతో కొలువయ్యుండే ప్రదోషకాలంలో శివుని స్మరిస్తే మన పాప కర్మల ఫలాన్ని తాను స్వీకరించి కష్టాలను తొలగిస్తాడనేది భక్తుల నమ్మకం. అందుకే ఉపవాసంత తరావత ప్రదోష కాలంలో అభిషేకాలు చేయాలి.

## సత్తా చాటిన కవిత డిగ్రీ కళాశాల విద్యార్థులు









ఖమ్మం ఆర్ సి ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర)స్థానిక కవిత డిగ్రీ కాలేజి నుండి నేడు ప్రకటించిన కాకతీయ విశ్వవిద్యాలయ మొదటి సెమిస్టర్, మూడవ సెమిస్టర్ మరియు ఐదవ సెమిస్టర్ ఫలితాలలో కవిత కాలేజి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మా విద్యార్థులు సాధించిన ఫలితాలు...బిఎస్సీ విభాగం నుండి వి దీక్షిత (ఎస్జిపిఎ 9.64), ఎ సాయి శ్రీ (9.64), ఎం అంకిత (9.48), వి అంజలి (9.44), కె నిహారిక (8.44), ఆర్ శైలజ (9.44), బి నందిని (9.44). బి.కాం విభాగం నుండి సిహెచ్ అస్మిత (9.24), జి ఇందు (9.04), పి కిరణ్మయి (9.04), బి భావన (8.88) మరియు బిఎ విభాగం నుండి జి మనీషా (8.80), ఎస్కె సమీరా (8.68), ఎ భావని (8.60), బి నవదీపిక (8.60), జి రమ్య (8.60), వి లక్ష్మిశ్రీజ (8.50). వీరితో పాటుగా సుమారు 800 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో బిఓబి గ్రేడ్ లు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కవిత డిగ్రీ కాలేజ్ కార్యదర్శి ఒ కరస్పాండెంట్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. రాధాకృష్ణమూర్తి, పి.జి కాలేజి ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్ పి. రోజారాణి మరియు అధ్యాపకులు అభినందించారు.

## మన ఓరుగల్లు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉత్సవాన్ని నిర్వహిస్తాం

**ప్రపంచంలో అత్యంత వైభవమైంది మన ఓరుగల్లు సంస్కృతి**

**ఓరుగల్లు శివతత్వాన్ని, ఆధ్యాత్మికతను, కళలను, సంస్కృతిని చాటి చెప్పడానికే ఈ ఉత్సవం**

**ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా శివరాత్రి -2026**




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర )ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం నిర్వహించే హయగ్రీవాచారి గ్రౌండ్స్ సభా ప్రాంగణాన్ని ఇండస్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ప్రముఖ యోగ సాధకులు జిల్లా ప్రభు చైతన్య , హిందువాహిని ఉమ్మడి జిల్లా నేతలు శ్రీ రామ్ ఉదయ్, కార్పొరేటర్ రవి నాయక్, హిందువాహిని రాష్ట్ర సంపర్క ప్రముఖ్ సూర్య ప్రకాష్ రెడ్డి, సాయి, ఇండస్ ఫౌండేషన్ సభ్యులు సభా ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగిందిఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూప్రతీ సంవత్సరం లాగే ఈసారి కూడా ఓరుగల్లు ఆధ్యాత్మికత, శివతత్వం, కళలు, సంస్కృతి ఉట్టిపడేలా శివరాత్రి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది..సాయంత్రం 5 గంటలకు శివపార్వతుల కళ్యాణం తో కార్యక్రమం ప్రారంభం అవుతుంది. పేరిణి శివతాండవం, లింగోద్భవ సమయంలో సప్తహారతీ, కూచిపూడి, భరత నాట్యం, వంటి సాంప్రదాయ నృత్యాలు, దేశభక్తి ప్రదర్శనలు ఉంటాయి.ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఇస్కాన్ స్వామీజీ రాథామనోహర్ దాస్ గారి ప్రవచనం, పద్మశ్రీ కిన్నెర మిగిలయ్య గారి కిన్నెర కళారూప ప్రదర్శన, ఆర్పీ పట్నాయక్, నల్గొండ గద్దర్, కాసర్ల శ్యామ్ గార్ల, స్వరాభిషేకం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.వివిధ రంగాల్లో విశేషమైన సేవలందిస్తున్న ప్రముఖులకు కాకతీయ పురస్కారాలు కూడా ప్రధానం చేయడం జరుగుతుంది. కాబట్టి, ఇది మన ఓరుగల్లు ఉత్సవం కాబట్టి ప్రతీ ఇంటి నుండి ఈ ఉత్సవానికి రావాలని పిలుపునిచ్చారు.యోగా సాధకులు, జిల్లా ప్రభు చైతన్య మాట్లాడుతూ..ప్రస్తుత కాలంలో జెన్ జీ యువత వ్యసనాల వైపు మళ్లుతున్న తరుణంలో ఆధ్యాత్మికత వైపు, సంస్కృతికి, కళల వైపు ఇండస్ ఫౌండేషన్, ఏనుగుల రాకేష్ రెడ్డి మళ్లిస్తున్న తీరు ఎంతో గొప్పదని అన్నారు.వీహెచ్పీ నేత శ్రీ రామ్ ఉదయ్ మాట్లాడుతూ..గత ఆరేళ్లుగా దిగ్విజయంగా నడుస్తున్న ఈ మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం కేవలం ఒక ఇండస్ ఫౌండేషన్ కార్యక్రమం లాగా కాకుండా ఒక కాకతీయుల ఉత్సవంగా, ఓరుగల్లు ప్రజల పండగగా, మినీ కుంభమేళా గా జరుగుతుంది.మన ప్రాంత విశిష్ఠతను ఈ మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం జాతీయ స్థాయిలో ఇనుమడింపచేస్తుందని అన్నారు..ఈ నెల 15 హన్మకొండ, హయగ్రీవాచారి గ్రౌండ్స్ లో ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ ను కత్తిల అభిషేక్, ఇండస్ ఫౌండేషన్ కార్యదర్శి పురుషోత్తం యాదవ్, కార్యక్రమం కోఆర్డినేటర్ లు సుకాంత్, దీపక్, అఖిల్ రెడ్డి, వంశీ, చిర్ర సుమన్, శానబోయిన రాజ్ కుమార్, దేవయ్య, కొమురయ్య, రాజేందర్, కొడారి రవి, లక్ష్మణ్, భాస్కర్, నరేష్, తిలక్ రెడ్డి, రమేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు

**హనుమకొండ జిల్లా వైద్య అధికారి డాక్టర్. అప్పయ్య**




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర)రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం( ఆర్ బి ఎస్ కే ) లో భాగంగా పుట్టిన పిల్లలనుండి 18 సంవత్సరముల వయసు పిల్లల వరకు పుట్టుకతో వచ్చిన లోపాలను గుర్తించడంతోపాటు, ఎదుగుదల లోపాలను, పోషకాహార లోపాలను ,రక్తహీనతను గుర్తించడం, అలాగే కౌమారదశ బాల బాలికలకు అవగాహన కలిగించడంలో ఆర్ బి ఎస్ కే బృందాలు సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించాలని , విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎంహెచ్వో డాక్టర్ ఎ అప్పయ్య పేర్కొన్నారు. ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం లో (5 )ఆర్ బి ఎస్ కే బృందాల వైద్యాధికారులు మరియు సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. 2025 జనవరి నుండి టీంల వారీగా ఎన్నిపుట్టుకతో వచ్చిన లోపాలను గుర్తించారు ఎన్ని అంగన్వాడీ సెంటర్లను సందర్శించారు ,ఎన్ని పాఠశాలలు ,కళాశాలలు సందర్శించారు అలాగే ఎంతమందికి అక్కడే చికిత్స అందించి మరింత మెరుగైన సేవలు కోసం డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ( డి ఈ ఐ సి ) కు రెఫర్ చేయడం జరిగింది తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించారు. పీహెచ్సీకి ,డైక్ సెంటర్ కి రిఫర్ చేసే విద్యార్థుల వివరాలను వేరువేరుగా రిజిస్టర్లో నమోదు చేయాలని అలాగే పాఠశాలకు గానీ అంగన్వాడీ సెంటర్ కు గాని పరీక్షలు నిమిత్తం వెళ్లేప్పుడు ఒకరోజు ముందుగానే వారికి తెలియజేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో గుర్తించిన తీవ్ర పోషణ లోపం, మధ్యమ స్థాయి లోప పోషణ ఉన్న పిల్లలకు అసెస్మెంట్ నిర్వహించి ఫాలో చేయాలన్నారు. వినికిడి లోపం ఉన్న (21) విద్యార్థులకు వినికిడి యంత్రాలను అందించేందుకు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం ఆర్ బి ఎస్ కే టీం నిర్వహించిన వైద్య పరీక్షల వివరాలు ,రిఫర్ చేసిన వారు వివరాలు అలాగే ఫాలోఫ్ సేవల గురించి సంబంధిత వైద్యాధికారితో సమన్వయం చేసుకోవాలన్నారు. కౌమారదశ బాలబాలికలకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కూడా కలిగించాలన్నారు. ఈ సంవత్సరం పిల్లలను ( 2163 ) మంది పిల్లలను డైక్ సెంటర్ కు రెఫర్ చేయడం జరిగిందన్నారు.. ఈ సమావేశంలో ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్ దుర్గాప్రసాద్ ,డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ రవీందర్లడాక్టర్ కవిత , డాక్టర్ ప్రతాప్ రెడ్డిడాక్టర్ ప్రణతి ,డాక్టర్ మధు.., డాక్టర్ క్రాంతి కుమారి ఫార్మసిస్టులు ,ఏఎన్ఎంలు పాల్గొన్నారు

## సోమన్న సన్నిధిలో శివపార్వతుల కల్యాణం చూతుము రండి


**శరవేగంగా పనులు పూర్తి చేస్తున్న శివయ్య భక్తులు**

**ప్రభుత్వం గుర్తించే వరకు శివపార్వతుల కళ్యాణం జరిపిస్తాం**

**స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న మూడు తండా లా యువత**





జూలూరుపాడు ఫిబ్రవరి 15 విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండలం బేతాళ పాడు పంచాయతీ లో మూడు తండా లకు అతి సమీపం లో ఉన్న సోమన్న ఆలయ సన్నిధి (సోమన్న గుట్ట) లో మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరిపించుటకు మూడు తండాల యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కళ్యాణం జరిపించుటకు పనులు శరవేగంగా పూర్తి చేశారు. అక్కడక్కడ కొన్ని అనివార్య కారణాలవల్ల కొందరు కళ్యాణ పనులకు దూరంగా ఉండవలసి వచ్చిన, శివపార్వతుల కళ్యాణం జరిపిస్తాం అని బేతాళ పాడు గ్రామ పంచాయతీ పీక్ల తండా పంతులు తండా టాఖ్య తండ మూడు తండాల యువత వారం రోజులు శ్రమించి శివ పార్వతి ల కళ్యాణం పనులు పూర్తి చేశారు. కళ్యాణ మహోత్సవం వీక్షించేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు భక్తులకు అసంఘటిత సమస్యలు లేవనెత్తకుండా సకల సౌకర్యాలతో కళ్యాణ మండపం ఏర్పాటు చేసినట్లు వివరించారు. మహాశివరాత్రి రోజున రాత్రి 12 గంటల 30 నిమిషాలకు స్వామివారి కళ్యాణం వేడుకలు జరుగుతాయి తెల్లవారి ఉదయం నుండి స్వామివారి దర్శనం అనంతరం స్వామి వారి నైవేద్య తీర్థ ప్రసాదాల తో స్వామివారి ఆశీస్సులు కు అందుకొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని స్వచ్ఛందంగా ఆలయ కళ్యాణ పనులు చేస్తున్న శివ భక్తులు వివరిస్తున్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కొత్తగూడెం సుజాతనగర్ జూలూరుపాడు మండల ప్రజలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొని జయప్రదం


చేయగలరు. సోమన్న ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని , ప్రభుత్వం నుండి గుర్తింపు వచ్చిన రాకపోయినా ప్రభుత్వ అధికారులు చొరవ చూపి కనీస సౌకర్యాలు అయినటువంటి బోరు బావి ద్వారా మంచినీటి సదుపాయం తో పాటు కరెంటు సదుపాయం మంజూరు చేయాలని గ్రామ ప్రజలు కోరారు. గ్రామ పంచాయతీ ప్రజలకు పెద్ద మనసుపెట్టి ప్రతి ఒక్క మనిషి ఆర్థికంగా అభివృద్ధి పొంది ప్రతి ఒక్క శివ భక్తులు ఆలోచించి అభివృద్ధి వైపు అడుగులు వేయాలని శివపార్వతుల కళ్యాణ నిర్వహణ కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.

## సిద్ధార్థలో కిండర్‌గార్టెన్ పట్టభద్రుల సంబరాలు



బోడుప్పల్, ఫిబ్రవరి 14(విజన్ ఆంధ్ర): సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో 2026 ఫిబ్రవరి 14న కిండర్‌గార్టెన్ గ్రాడ్యుయేషన్ డేను అత్యంత ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. చిన్నారులు తమ ప్రతిభను ఆకట్టుకునే విధంగా ప్రదర్శించిన నృత్యాలు, గీతాలు, ప్రసంగాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. విద్యా సంవత్సరాంత అభివృద్ధిని ప్రతిబింబించేలా ఎంతో హృద్యంగా సాగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా గీతా భాస్కర్, చైర్మన్ జగదీశ్వర్ రావు, డాక్టర్ సుమన్ కుమార్, ప్రిన్సిపల్ వినయశ్రీ, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక దూబే హాజరయ్యారు. వారు చిన్నారుల విజయాలను అభినందించి, ఉపాధ్యాయుల అంకితభావాన్ని మరియు తల్లిదండ్రుల నిరంతర సహకారాన్ని ప్రశంసించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు పట్టభద్రుల సర్టిఫికెట్లు అందజేయగా, హర్షధ్వానాల మధ్య ఆ క్షణాలు మరింత స్మరణీయంగా నిలిచాయి. విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల కోసం నిర్వహించిన వినోదాత్మక ఆటలు వారికి తమ బాల్యాన్ని గుర్తు చేస్తూ అలరించాయి.

## శనేశ్వర స్వామికి పాక్షిక త్రయోదశి తిలతైల అభిషేక పూజలు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 14 శ్రీ విశ్వవసు సంవత్సరం మాఘమాసం కృష్ణపక్షం ద్వాదశి పాక్షిక శని త్రయోదశి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహ దోష నివారణకు స్వామి వారికి తిలతైలా అభిషేకలు భక్తితో వైభవంగా జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి పాక్షిక శని త్రయోదశి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయనఅన్నారు. ప్రతి ఒక్కరు జన్మ రిత్యా, గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి,శ్రీకాంత్ రెడ్డి,ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## మార్స్ పెట్ న్యూట్రిషన్ విభాగం ఎండీగా మనీష్ స్యాగ్




హైదరాబాద్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) : మార్స్ ఇన్ కార్పొరేటెడ్ సంస్థ తన భారత్ పెట్ న్యూట్రిషన్ విభాగానికి నూతన మేనేజింగ్ డైరెక్టర్ గా మనీష్ స్యాగ్ ను నియమించినట్టు మార్స్ పెట్ న్యూట్రిషన్ ప్రాంతీయ అధ్యక్షుడు ఫ్రాన్సిస్కో ఫెర్నాండెజ్ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విశ్వసనీయమైన పెట్ ఫుడ్ బ్రాండ్లుగా గుర్తింపు పొందిన పెడిగ్రీ, విస్కస్, షీబా సహా పలు బ్రాండ్ల కార్యకలాపాలకు మనీష్ నాయకత్వం వహించనున్నట్లు చెప్పారు. మనీష్ ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్(ఎఫ్ఎంసీజీ) రంగంలో రెండు దశాబ్దాల అనుభవం కలిగిన మనీష్ స్యాగ్ హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్, జీఎస్ కే కన్స్యూమర్ హెల్త్ కేర్ సంస్థల్లో సీనియర్ సేల్స్ నాయకత్వ బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. పాత ఎండీ సలిల్ మూర్తికి గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ గా పదోన్నతిపై లండన్ కు బదిలీ ఐనట్లు చెప్పారు.

## అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ విరాళం



బోడుప్పల్,ఫిబ్రవరి 14(విజన్ ఆంధ్ర) : జిహెచ్ఎంసి బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ద్వారకా నగర్ ఫేస్--2 కాలనీలో నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ రూ.50 వెయ్యిల విరాళాన్ని కాలనీ అధ్యక్షుడు రాజు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ చారి లకు అందించారు. ఈ సందర్భంగా కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కోసం ద్వారకా నగర్ ఫేస్--2 కాలనీవాసులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందని, ఆంజనేయ స్వామి ఆశీస్సులు బోడుప్పల్ ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులు కొత్త కిషోర్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రంగా బ్రహ్మన్న గౌడ్, సీనియర్ నాయకులు కుర్రి శివశంకర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున దేవాల యం వార్షికోత్సవంలో పాల్గొన్న పిఎసి చైర్మెన్





శేరిలింగంపల్లి.ఫిబ్రవరి 14: (విజన్ ఆంధ్ర)మాదాపూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ కాలనీ లో గల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున అభయాంజనేయ స్వామి దేవాలయం 12 వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కృష్ణ, నర్సింగరావు, మరియు కాలనీ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచును సన్మానించిన జర్నలిస్టు కొంతం ప్రశాంత్



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో గెలిచిన (వనపర్తి జిల్లా) శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ మద్దిలేటి యాదవును శనివారం వారి స్వగృహంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు శ్రీరంగాపూర్ గ్రామ ప్రజలకు ఆయన అభినందనలు తెలియజేశారు. మీ పైన నమ్మకం పెట్టి గెలిపించిన ప్రజలకు నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయనకు సూచించారు. అత్యంత పేదరికంలో పుట్టిన మద్దిలేటి యాదవ్ తన సొంత పనిలాగే ఇతరుల పనిని అధికారం లేకున్నా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ సేవ చేస్తున్నందుకే ఈ గెలుపు సాధ్యమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో భారీ మెజార్టీతో గెలిపించినటువంటి శ్రీరంగాపూర్ ప్రజలకు ఎంతో రుణపడి ఉండాల్సిన బాధ్యత మద్దిలేటి యాదవ్ పై ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. శ్రీరంగాపూర్ గ్రామ ప్రజలు చాలా చైతన్యవంతులు బడుగు బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర శ్రీరంగాపూర్ గ్రామంనకు ఉందని. మీ గ్రామ పేరు.రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు ఉంది అనేది అందరికీ తెలుసు. (జగమెరిగిన సత్యం)..గ్రామ ప్రజలకు.ఇటువంటి వ్యక్తి దొరకడం ఎంతో అదృష్టం అని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర యాదవ్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


# ఖమ జిలా పజలకు కతజతలు తెలిపిన మతి తుమల



ఖమ ఫిబవరి 14 (విజన్ ఆధ)సీఎ రేవత్ రెడి కి అభినదనలు తెలియజేసిన మతి తుమలజిలాలో అని మునిపాలిటీలు కాగెస్ పారీ కైవస చేసుకున సదరగా రాష వవసాయ శాఖామతి తుమల నాగేశరరావు జిలా పజలకు తన కతజతలు తెలియజేశారు. గెలుపే లక్షగా ఎనికలలో శమిచిన పారీ కారకరలకు, నాయకులకు తుమల తన అభినదనలు తెలిపారు. పజా పాలనకు పజలు తమ సపూర మదతును పకటిచారని, పభుతపై నమక, విశాస ఉచి పజలు కాగెసు బహరథ పటారని మతి తుమలు తెలిపారు. తెలగాణ రాష ముఖమతి రేవత్ రెడి నాయకతలో రాషలో మెజారిటీ మునిపాలిటీలు కాగెస్ పారీ విజయ సాధిచడ పట ముఖమతి రేవత్ రెడికి మతి తుమల అభినదనలు తెలియజేశారు.

# కౌటిగ్ లో అనాయ జరిగిది

## నేను చచిపోతునా



భదాది కొతగూడె జిలా పతినిధి ఫిబవరి 14 (విజన్ ఆధ)కారొరేషన్ 24 డివిజన్ బిఆర్ఎస్ అభరిమాదాసు పద ఆతహతాయత సెలీ వీడియోకొతగూడెలో కలకలఅధికార పారీ కాగెసు ఎనికల అధికారులు దానోహ అయారు. శుకవార జరిగిన కొతగూడె కారొరేషన్ ఎనికల కౌటిగ్ పకియలో తనకు తీరని అనాయ జరిగిదని జిలా కలెకరు ఎనికల అధికారులకు ఫిరాదు చేసినపటికీ ఫలిత లేకుడా పోయిదని మనోవేదన చెదుతూ నేను చనిపోతునానని కొతగూడె కారొరేషన్ 54వ డివిజన్ టిఆర్ఎస్ అభరి మాదాస్ పద శనివార పెటిన సెలీ వీడియో భదాది కొతగూడె జిలా వాపగా కలకల రేపిది. సెలీ వీడియోలో ఆమె వివరణ ఇసూ కరుముల సథ అనే మహిళతో పాటు తాను కూడా కౌటిగ్ పకియలో పాలొనానని తెలిపారు. అనుబోస్ కాలేజీలో జరిగిన కౌటిగ్ పకియలు కాను తనకు 414 ఓటు వచాయని అయితే ఎనికల అధికారులు 100 ఓట చొపున ఒకో కటకటి తమ పతరి అయిన కాగెస్ పారీకి సబధిచిన వకుల ఓటను 50 చొపున కటలు కటారని తెలిపారు. ఎనికల అధికారులు తనకు వచిన ఓటలో 100 కటను సమీప పతరి అయిన కాగెస్ పారీకి సబధిచిన వకుల ఓట కటలో కలిపి వేశారని తెలిపారు. జరిగిన తథగాని ఎనికల అధికారులు నిలదీసి తిరిగి కౌటిగ్ మొదలుపెటడి అని పలుమారు డిమాడ్ చేసినపటికీ తన అభరనను ఎనికల అధికారులు వినిపిచుకోలేదని తనకు జరిగిన అనాయాని ఎనికల అధికారైన జిలా కలెకర్ దషికి తీసుకెళినపటికీ తగు నాయ చేయలేదని ఆరోపిచారు. జరిగిన అనాయాని నిలదీసినపటికీ అకడే సమీపానున కాగెస్ అభరి కి చెదిన శకర్ నాయక్ అనే వకి తనపై వాగిధానానికి దానికి దిగుతూ తనను సతక పెటాలని బలవత చేశారని లేకపోతే చపేసామని బెదిరిచారని వాపోయిది. ఎనికల అనేవి పజాసామ పదతిలో జరగాలని ఏ పారీకి చెదిన పారదరకత ఎనికల అధికారులు వవహరిచాలిది పోయి అధికార పారీకి తొతులుగా మారి తనకు తీరని అనాయ చేశారని గగోలు పెటిది. జరిగిన అనాయానికి తాను తటుకోలేకుడా తాను చనిపోతునానటూ ఆతహతాయతానికి పాలడుతునానని బి ఆర్ఎస్ అభరి విడుదల చేసిన సెలీ వీడియో కలకల ఏ మేరకు ఆమెకు ఎలా నాయ జరుగుతుదనేది ఎనికల అధికారులు తేలాలి ఉది. తన ఓటమికి కారణ కారణమైన సబధిత కౌటిగ్ ఎనికల అధికారులపై తక్షణమే చర తీసుకోవాలని డిమాడ్ చేసుది.

# రాష్ట్ర క్రీడావేదికపై జోగులాంబ

**జోన్ ప్రతిష్ఠ నిలబెట్టాలి**
**జోన్ -7 జోనల్ స్పోర్ట్స్ నోడల్ అధికారి వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**
**క్రీడల్లో ప్రతిభ -పోలీస్ క్రమశిక్షణకు ప్రతిబింబం**
**రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌కు జోన్-7 సిద్ధం**
**జోన్ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ల అందజేత**
**గెలుపు లక్ష్యం కఠిన సాధన మార్గం**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌లో జోగులాంబ జోన్ -7 క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి, జోన్ ప్రతిష్ఠను రాష్ట్ర వేదికపై గర్వంగా నిలబెట్టాలని జోన్- 7 జోనల్ నోడల్ అధికారి, వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు.శనివారం జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్,, చౌహాన్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా జోనల్ స్పోర్ట్స్ నోడల్ అధికారి వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆధ్వర్యంలో జనవరి నెలలో వనపర్తి జిల్లాలో జోగులాంబ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ సెలక్షన్స్ లో నిర్వహించి 122 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. ఫిబ్రవరి 17వ తేదీ నుంచి తెలంగాణ హైదరాబాద్‌లో ప్రారంభమయ్యే నేపథ్యంలో జోగులాంబ జోన్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌కు ఎంపికైన 122 మంది గాను పోలీస్ క్రీడాకారులలో వనపర్తి జిల్లాలో ఎంపికైనా 5 మంది పోలీస్ క్రీడాకారులకు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్ షూట్, షూస్ ను అందజేశారు. అదేవిధంగా మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల్, నారాయణపేట్, నాగర్ కర్నూల్, జిల్లాలో ఎస్పీల చేతుల మీదుగా క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్ షూట్, స్పోర్ట్స్ షూస్, ను అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ నోడల్ అధికారి వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి మాట్లాడుతూ క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాదని, అవి పోలీస్ వ్యవస్థలోని క్రమశిక్షణ, సహనశక్తి, ఆత్మవిశ్వాసం, నాయకత్వ గుణాలకు జీవంతమైన ప్రతీకలు, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే ప్రతి క్షణం వ్యక్తిగత విజయానికే కాకుండా, జోన్ గౌరవానికి సంబంధించినదని స్పష్టం చేశారు. గెలుపు లక్ష్యం కావాలని, కఠిన సాధన మార్గం కావాలని, విజయం అనేది ఒక్కరోజులో సాధ్యమయ్యేది కాదని, నిరంతర సాధన, క్రమశిక్షణ, మానసిక దృఢత్వం విజయానికి మూలస్తంభాలని అన్నారు.మైదానంలో చూపే ప్రతి ప్రదర్శన పోలీస్ శాఖ ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని, క్రీడాస్ఫూర్తితో, పూర్తి నిబద్ధతతో పోటీల్లో పాల్గొనాలని సూచించారు.జోగులాంబ జోన్ -7 క్రీడాకారులు తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయి వేదికపై మెరుగైన ఫలితాలు సాధించి, జోన్‌కు గౌరవం తీసుకురావాలని ఆకాంక్షిస్తూ పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు వినోద్, మగ్దూం భారి, పోలీస్ క్రీడాకారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలి

## అవుట్‌సోర్సింగ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఉద్యోగుల జిల్లా సమావేశంలో డిమాండ్



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి: తెలంగాణ అవుట్‌సోర్సింగ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఉద్యోగుల జిల్లా సమావేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జిల్లా అధ్యక్షులు వాకిటి రమేష్ ఆధ్వర్యంలో శనివారం వనపర్తి పట్టణంలోని మెడికల్ కాలేజీలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. సుభాష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న ఏజెన్సీ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నేరుగా ప్రభుత్వమే వేతనాలు చెల్లించే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యవర్తుల ద్వారా వేతనాలు చెల్లించడం వల్ల ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పి.ఆర్.సి లో అమలులో ఉన్న స్లాబ్ విధానాన్ని రద్దు చేసి, క్యాడర్ ప్రాతిపదికన బేసిక్ వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రతి సంవత్సరం కనీసం 10 శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పారామెడికల్ పోస్టులను వెంటనే భర్తీ చేసి, స్పష్టమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నర్సింగ్ కాలేజీ అధ్యక్షులు విక్రమ్, మెడికల్ కాలేజీ అధ్యక్షులు గోపాల్, మాతా శిశు సంక్షేమ శాఖ అధ్యక్షురాలు సురేఖ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గుడె వాధి గరిణికి కేర్ హాసిటల్ సురక్షిత పసవ



హైదరాబాద్, ఫిబవరి 14 (విజన్ ఆధ) : తీవమైన రుమాటిక్ గుడె వాధితో బాధపడుతున 47 ఏళ ఐవీఎఫ్ గరిణికి కేర్ హాసిటల్ వైదులు విజయవతగా సిజేరియన్ శసచికిత నిరహిచి తలి, శిశువులను సురక్షితగా కాపాడారు. వైద పరగా అతత కిషగా పరిగణిచబడే ఈ కేసు బహుళ వైద విభాగాల సమనయతో సఫలమైది. ఈ సదరగా హైటెక్ సిటీ కేర్ హాసిటల్ పసూతి, గైనకాలజీ, లాపరోసోపిక్ సరన్ సీనియర్ కనలెట్ డా.అభినయ అలూరి మాటాడుతూ తీవమైన రుమాటిక్ గుడె వాధి ఉన మహిళలో గరధారణ అతత కిష అనారు. కారియాలజీ, ఎలకోఫిజియాలజీ కినికల్ డైరెకర్ డా.ఆశుతోష్ కుమార్ మాటాడుతూ ఈ కేసులో రోగి అతత సక్షోభ సితిలో వచినపటికీ, సమయానుకూల జోక, బద కషితో సురక్షిత పసవ సాధమైదని తెలిపారు. డా.రాహుల్ అగరాల్, డా.కె.శైలజ, డా.శైలజ, డా.పియాక రెడి నాగరడోనల సమనయతో పనిచేసి తలి శిశువులకు ఉతమ వైద ఫలితాలు అదిచారు.

# మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా గాజుల ముఖేష్ గౌడ్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14,(విజన్ ఆంధ్ర)మొన్న వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో మంచిర్యాల కార్పొరేషన్ లో విజయం సాధించిన 57 వ డివిజన్ కార్పొరేటర్ గాజుల ముఖేష్ గౌడ్ ను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా ఎన్నికున్నట్టు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ శనివారం ప్రకటించారు. అదే విధంగా 58వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికైన బోట్ల అనిత, 4 వ డివిజన్ కార్పొరేటర్ తోటపల్లి రాజేశ్వరి, 6 వ డివిజన్ కార్పొరేటర్ వనపర్తి కేత - రాకేష్, లక్షెట్టిపేట మున్సిపాలిటీ 1 వ వార్డు కౌన్సిలర్ బుద్దే సిద్దార్థ, చెన్నూర్ మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ గర్రెపల్లి శాంత రాణి, మరియు 18 వ వార్డు కౌన్సిలర్ ఏతం శివకృష్ణ నుబీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజా సమస్యలపై కౌన్సిల్ లో గళం విప్పి ప్రజల సమస్యల పరిష్కారం మరియు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని రఘునాథ్ నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను కోరారు.ఈ కార్యక్రమం లో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తీర్థాల జాతరకు వచ్చే భక్తులకు పోలీస్ వారి సూచనలు



ఖమ్మం బ్యూరో , ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర)మహా శివరాత్రి సందర్భంగా తీర్థాల జాతర (శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం) కు విచ్చేసే భక్తులు క్రింది ట్రాఫిక్ / పార్కింగ్ ఏర్పాట్లను తప్పనిసరిగా పాటించగలరని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ విజ్ఞప్తి చేయడమైనది

1.ఖమ్మం పట్టణం వైపు నుండి వచ్చే వాహనాలు దానవాయిగూడెం -- రామన్నపేట -- కామంచికల్ మీదుగా వచ్చి కామంచికల్ మున్నేరు వాగు బ్రిడ్జి సమీపంలో రోడ్డు ఇరువైపుల ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో
ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు పార్కింగ్ చేసుకోవాలి.
2.ట్రాక్టర్లు, లారీలు కామంచికల్ -- పాటివారి గూడెం -- జాన్బాద్ తండా మార్గం ద్వారా వెళ్లి కామంచికల్ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో పార్కింగ్ చేయాలి.
3.ఖమ్మం నుండి వచ్చే వాహనాలు కామంచికల్ గ్రామ ప్రవేశం వద్ద స్కూల్ దారి నుండి వెంచర్ ప్రక్క మార్గం ద్వారా తీర్థాలకు వెళ్లాలి.
4.డోర్నకల్, పాపటిపల్లి వైపు నుండి వచ్చే వాహనాలు కామంచికల్ గ్రామానికి ముందు చెరువు వద్ద కుడి వైపు ఉన్న జామాయిల్ తోట దారి ద్వారా కామంచికల్ వైపు వచ్చి నది ఎడమ వైపు ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు నిలపాలి.
5.మద్దివారిగూడెం, మంగళగూడెం వైపు నుండి వచ్చే వాహనాలు తీర్థాల గ్రామ ప్రవేశం వద్ద ఇరువైపుల ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు నిలపాలి.
6.కురవి, ములకలపల్లి వైపు నుండి వచ్చే ఆటోలు, ట్రాక్టర్లు యం.వి.పాలెం -- గుండాల తండా మార్గం ద్వారా వచ్చి తీర్థాల గ్రామ ప్రవేశం వద్ద కుడి వైపు ఉన్న క్వారీ దారి ద్వారా గుడి ఎదురుగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలకు చేరుకోవాలి.
7.ఖమ్మం రూరల్ వైపు నుండి వచ్చే ద్విచక్ర వాహనాలు మరియు కార్లు పల్లెగూడెం -- గోళ్ళపాడు మార్గం ద్వారా వచ్చి మామిడి తోటకు ముందు ఎడమ వైపు తిరిగి ఆకేరు బ్రిడ్జి దాటి గుడి ఎదురుగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు నిలపాలి.
8.ములకలపల్లి క్రాస్ రోడ్ నుండి వచ్చే ట్రాక్టర్లు, ఆటోలు, ట్రాలీలు, లారీలు, డీసీఎంలు పల్లెగూడెం జంక్షన్ నుండి ఎ.వి.పాలెం జంక్షన్ వరకు గూడూరుపాడు గ్రామం మీదుగా వెళ్లి వారికి కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కింగ్ చేయాలి. 9.ములకలపల్లి జంక్షన్ (మహబూబాబాద్ క్రాస్ రోడ్) నుండి పల్లెగూడెం జంక్షన్ -- పోలపల్లి -- గొల్లపాడు మార్గం ద్వారా కేవలం కార్లు మరియు ద్విచక్ర వాహనాలు మాత్రమే అనుమతించబడతాయి. ఈ వాహనాలు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలోనే పార్కింగ్ చేయాలి. 10.భక్తులు పై సూచనలను పాటించి పోలీస్ శాఖకు సహకరించి జాతరను సజావుగా నిర్వహించేందుకు సహకరించగలరు.

# రైతు భరోసా : ఈ నెల 17 లేదా 18వ తేదీ నుంచి..రైతుల ఖాతాల్లో భరోసా సొమ్ములు

హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర)బిఫిబ్రవరి 17 లేదా 18 నుంచి రైతు భరోసా సాయం జమకు సిద్ధం. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలపై రైతుల ఖాతాల్లో నిధులు. కొత్త దరఖాస్తులపై ఇంకా స్పష్టత లేదు.

రైతాంగం ఆశగా ఎదురు చూస్తున్న రైతు భరోసా సాయం సొమ్ములు ఫిబ్రవరి 17వ తేదీ లేదా 18వ తేదీ నుంచి వారి బ్యాంకు ఖాతాల్లో వేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదిరాష్ట్ర ఆర్థిక శాఖ రైతు భరోసా పథకానికి అవసరమైన నిధులను ఇప్పటికే సమకూర్చుకున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి ఆదేశాలు రాగానే బ్యాంకు ఖాతాల్లో సాయం సొమ్ములు జమ చేయున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం, ప్రజల నుంచి సానుకూలత ఉండడంతో మార్చి నెలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ఉంది. ఈ నెలాఖరు కు పరిషత్ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.బిగత వానాకాలంలో (2025-26 ఖరీఫ్ సీజన్) 69,39,548 మంది లబ్ధిదారుల ఖాతాలలో రైతు భరోసా సాయం వేశారు. ఒక ఎకరా కు రూ.6 వేల చొప్పున మొత్తం రూ.8,744.13 కోట్లు బదిలీ చేశారు. తొలి రోజు ఒక ఎకరా నుంచి ప్రారంభించి మొత్తం తొమ్మిది రోజుల పాటు ఈ మొత్తాన్ని వారి వారి ఖాతాల్లో జమ చేశారు. వీరందరికీ ఈసారి కూడా బదిలీ చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేశారు.

బోగస్ లబ్ధిదారులను ఏరివేసేందుకు హైదరాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శాటిలైట్ సర్వే నిర్వహించారు.ఎక్కడ సాగు భూమి ఉంది, బోగస్ లబ్ధిదారులు ఎవరు అనే వివరాలతో ఇటీవలే వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రభుత్వానికి నివేదిక పంపించింది. ఈ సర్వేతో ఏమాత్రం సంబంధం లేకుండా వానాకాలంలో రైతు భరోసా అమలు చేసిన వారందరికీ, ఈసారి కూడా అమలు చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. వానాకాలంలో 1.46 కోట్ల ఎకరాల భూములకు రైతు భరోసా చెల్లించారు. యాసంగిలో కూడా 1.46 కోట్ల ఎకరాలకు వర్తింప చేయనున్నారు. అయితే ఇందుకు అవసరం అయ్యే నిధులు సమకూర్చుకునేందుకు ఈ నెల 10వ తేదీన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి రాష్ట్ర ప్రభుత్వం రూ.9వేల కోట్ల రుణం తీసుకున్నది. మున్సిపల్ ఎన్నికల కోడ్ ఈ నెల 16వ తేదీతో ముగియనున్నందున 17 లేదా 18వ తేదీ నుంచి రైతుల ఫోన్ నెంబర్లకు టింగ్ టింగ్ మంటూ మెస్సేజీలు రానున్నాయి. జనవరి నెల సంక్రాంతి పండుగ ముందే ఈ మొత్తాన్ని జమ చేయాల్సి ఉండగా నిధుల లభ్యత లేకపోవడంతో ఈ నెలకు వాయిదా పడింది.బివానాకాలం తరువాత పలు జిల్లాల్లో వ్యవసాయ భూముల క్రయవిక్రయాలు జరిగాయి. కొత్తగా భూములు కొనుగోలు చేసిన వారికి నమోదు కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. పలువురు రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రభుత్వం అనుమతిస్తే తప్ప కొత్తవారి దరఖాస్తులు స్వీకరించే పరిస్థితి లేదని అధికారులు చెప్పి పంపిస్తున్నారు. ఎప్పటి నుంచి కొత్త దరఖాస్తులు స్వీకరిస్తారనేది రైతులు చర్చించుకుంటున్నారు. వానాకాలం నుంచి ఇప్పటి వరకు ఏ తేదీని కటాఫ్ గా తీసుకుని నమోదు చేస్తారనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

# అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ కాంగ్రెస్ నాయకులు

**-- పోలీసుల బెదిరింపులతో ఐదు శాతం సీట్లను కోల్పోయాం**
**-- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 విజన్ ఆంధ్ర మున్సిపాలిటీ ,కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్పడ్డారని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ఆపించారు. శనివారం మంత్రి ఫామ్ హౌస్ లోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ ని ఎదురుకోవడానికి అన్నీ పార్టీ లు ఏకమై ప్రయత్నం చేసాయి.అధికార పార్టీ భయభ్రాంతులకు గురిచేసింది.. కొందరు పోలీస్ అధికారులను వినియోగించుకొని బయపెట్టించిన అధిక సీట్లు మేము గెలుచుకున్నాం.మేము అధికారంలో ఉన్న సమయంలో ఉమ్మడి జిల్లాలో 5 శాతం కాంగ్రెస్ కి సీట్లు లేవు.. కానీ మేము 30 నుంచి 40 శాతం సీట్లు గెలుచుకున్నాం.. ఓడిపోయిన కూడా 50 ఓట్లలోపు 5 సీట్లు కోల్పోయాం... మద్యం.. డబ్బు.. అధికారం వినియోగించుకున్న 16 సీట్లు మేము గెలిచాము. పట్టణంలో ఉన్న పెండింగ్ పనులు ట్యాంక్ బండ్.. వెయ్యి పడకల అస్పత్రి.. గురుకులాల భవన నిర్మాణం పనులు.. హజ్ హౌస్.. క్రిస్టియన్ భవన్ పనులు ఇలా పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తాం వార్డులో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం.ఎన్నికల సంఘము పిర్యాదులు చేసిన పట్టించుకోలేదు.. డబ్బుల సంచులు నియోజకవర్గలకు పోతున్న జూశీశ్రీఅషెవ అధికారులు పట్టించుకోలేదు.నీళ్లను శుద్ధి చేయకుండా ప్రజలకు ఇస్తున్నారు.. మా కౌన్సిలర్ లు వెళ్లి శుద్ధి చేసే ప్రాంతాలను పరిశీలిస్తారు. ప్రభుత్వం పై వ్యతిరేకత ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది.బీసీ రిజర్వేషన్ సమస్య పరిష్కరించి జడ్పీటీసీ.. ఎంపీపీ ఎన్నికలు నిర్వహించాలి,జాబ్ క్యాలెండరు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసారు.. ఉద్యోగులకు 5 డిఏలు ఇవ్వాల్సి ఉన్న ఇవ్వడం లేదు.. విశ్రాంత ఉద్యోగస్తులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వడం లేదు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ సింబల్ తో విజయం సాధించిన మహబూబ్నగర్ కార్పొరేటర్ లను శాలువాలతో సన్మానించారు. మహబూబ్నగర్ సమస్యలపై కార్పొరేటర్లు కౌన్సిల్లో ప్రజా తరుపున పార్టీ వాని వినిపిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్పోరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పాకలలో బీచ్ ఫెస్టివల్ ప్రారంభం

ఒంగోలు,ఫిబ్రవరి14: సింగరాయకొండ మండలం పాకలలో బీచ్ ఫెస్టివల్ ప్రారంభమైంది. ఈ నెల 14, 15వ తేదీల్లో ఆ బీచ్ ఫెస్టివల్ జరగనుంది. ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ, కలెక్టర్ రాజాబాబుతో కలిసి ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈ బీచ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. దీనిలో భాగంగా హేలీ రైడ్, స్పీడ్ బోట్ రైడ్, డ్వాక్రా బజార్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ రకాల క్రీడాపోటీలు, జానపద కళా ప్రదర్శనలతో బీచ్ ఫెస్టివల్ ఉత్సాహంగా సాగుతోంది. సందర్శకులకు ఆహ్లాదంతోపాటు వివిధ రకాల సాహస క్రీడలు, ఎగ్జిబిషన్, లేజర్ షోలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేశారు. సందర్శకుల సౌకర్యార్థం అన్ని డిపోల నుంచి బస్సులు ఏర్పాటు చేశారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందిన బీసీలను అభినందించిన బీసీ సమాజ్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 విజన్ ఆంధ్ర ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా కార్పొరేషన్ , మునిసిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన బీసీలకు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారుఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలా మంది బీసీలు కార్పొరేటర్ లుగా,వార్డు మెంబర్లుగా గెలుపొందడం బీసీ కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల పాత్ర ఎంతో ఉందని జనరల్ స్థానాలలో మెజారిటీ బీసీ లు గెలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.కార్పొరేషన్ మరియు మునిసిపాలిటీ ఎన్నికల్లో బీసీలు తమ ప్రతాపాన్ని చూపెట్టి అత్యధిక స్థానాలు గెలవడం చూస్తే భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ముందుకు వెళ్లి తమ బలాన్ని చూపెట్టి అధికార దిశగా ముందుకు వెళ్తామని శ్రీనివాస్ సాగర్ తెలిపారు.

# ములుగు మున్సిపల్ చైర్మన్ రేస్ లో నలుగురు మహిళ ఆశావాహుల పోటీ



ములుగు ఫిబ్రవరి 14 ;విజన్ ఆంధ్ర ప్రతినిధి ములుగు మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక ఈ నెల 16న జరగనున్న నేపథ్యంలో చైర్మన్ పదవిని ఆశిస్తున్న నలుగురు బిసి మహిళలు పోటీలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. నాల్గవ వార్డు నుండి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గుంటూజు పావని నిరంజన చారి, మూడవ వార్డు నుండి గెలుపొందిన యాసం వసంత రవికుమార్, ఆరవ వార్డు నుండి గెలుపొందిన చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి, 8వ వార్డు నుండి గెలుపొందిన నల్లెల్ల స్వాతి భరత్ కుమార్ నూతనంగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీ చైర్మన్ పదవి కోసం రాష్ట్ర మంత్రి స్థానిక శాసన సభ్యురాలు అయిన ధనసరి అనసూయ సీతక్క వద్ద నలుగురు మహిళా కౌన్సిలర్లు తనకు చైర్మన్ పట్టాన్ని కట్టబెట్టాలని తమదైన రీతిలో విన్నపం చేసుకున్నట్లు సమాచారం. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి 12 మంది కౌన్సిలర్లు గెలు పొందగా, టిఆర్ఎస్ కు ఐదు స్థానాలు, స్వతంత్ర అభ్యర్థులుగా ఇద్దరు ,భాజపా నుండి ఒకరు గెలిచారు. మున్సిపల్ చైర్మన్ పదవి బిసి మహిళకు రిజర్వు కావడంతో బీసీ వర్గానికి చెందిన గుంటోజు పావని, చింత నిప్పుల చంద్రకళ, యాసం వసంత, నల్లెల్ల స్వాతి తమ తమ అభ్యర్థనను మంత్రి సీతక్క వద్ద ఉంచారు. శుక్రవారం రాత్రి కాంగ్రెస్ నుండి గెలుపొందిన 12 మంది కౌన్సిలర్లను రాజధాని కి తీసుకువెళ్లి క్యాంపులో ఉంచినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నలుగురి మహిళా కౌన్సిలర్లలో ములుగు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ స్వర్గీయ నల్లెల్ల కుమారస్వామి తనయుడు భరత్ కుమార్ తన సతీమణి స్వాతిని ఎన్నికల రంగంలోకి దింపి గెలుపొందగా మంత్రి సీతక్క కు 2018 అసెంబ్లీ ఎన్నికలలో కీలక పాత్ర పోషించిన నల్లెల్ల కుమారస్వామి 2021లో కాలం చెల్లారు. ములుగు నియోజకవర్గంలో సీనియర్ వృద్ధ కాంగ్రెస్ నేతలలో ఒకరైన ఫ్రీడమ్ ఫైటర్ గుంటోజు నరసయ్య తనయుడు శంకర్ కుమారుని సతీమణి గుంటోజు పావని కాంగ్రెస్ పార్టీలో వృద్ధ కాంగ్రెస్ నాయకుడు గుంటోజు నరసయ్య ( దివంగతుడు) రాజకీయ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పావని కి మున్సిపల్ కుర్చీని కేటాయించాలని వారి కుటుంబ సభ్యులు మంత్రి సీతక్క వద్ద విన్నవించుకున్నట్లు సమాచారం. మంత్రి సీతక్క 2004లో తెలుగుదేశం పార్టీ తరఫున రాజకీయ అరంగేట్రం చేసి పోటీ చేసినప్పటి నుండి నేటివరకు ఆమె వెన్నంటి ఉన్న సీనియర్ నాయకులు యాసం వసంత రవికుమార్ యాదవ సామాజిక వర్గం నుండి తన సతీమణి కి మున్సిపల్ చైర్మన్ పదవిని కట్టబెట్టాలని విన్నవించుకున్నట్లు సమాచారం. సీతక్కకు విధేయుడుగా అత్యంత విశ్వాసం గల నాయకుడిగా 2004 నుండి అసెంబ్లీ ఎన్నికల కాలంలో అంతరంగిక కార్యదర్శిగా ఉన్నాడు కాగా ఇప్పుడు బీసీ మహిళలకు అవకాశం రావడంతో తన సతీమణి చింతనిప్పుల చంద్రకళకు చైర్మన్ పదవిని కట్టబెట్టాలంటూ బిక్షపతి మంత్రిని వేడుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ఈ నలుగురి మహిళా కౌన్సిలర్లలో చైర్మన్ పదవి ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తుందోననే ఉత్కంఠ నెలకొన్నది. సోమవారం రోజున జరిగే మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఎవరిని వరిస్తుందోనని ములుగు జిల్లా నాయకులు పార్టీ అభిమానులు ఎదురుచూస్తున్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి ఆలయ కమిటీ



ములుగు ఫిబ్రవరి 14;విజన్ ఆంధ్ర ప్రతినిధిశనివారం ములుగు పట్టణ కేంద్రంలోని నగేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు బలరాం మహాశివరాత్రి సందర్భంగా స్థానిక నగరేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలోఆయన మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అభిషేకములు జరుపబడునని, సాయంత్రం 7:00 గంటలకు శివపార్వతుల కల్యాణం ఉంటుందని, రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు తెల్లవారులు తాండూర్ రేణుక హనుమకొండ వారి శిష్య బృందం కూచిపూడి నృత్య కళా ప్రదర్శన ,పొన్నం రాణా ప్రతాప్ (బండారుపల్లి) వారిచే బిగ్ బాక్సింగ్ , బంజర రమేష్ కాల బృందం వారిచే మిమిక్రీ ఆర్టిస్ట్ అనుకరణ ఉంటుందని , దామెర ప్రదీప్ సాగర్ వారి వినసొంపైన పాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# స్పీకర్ ను దూశిస్తే ప్రజలు హర్షించరు

### కేసులు పెట్టే చరిత్ర బిఆర్ఎస్ పార్టీది

### మాజీ ఎమ్మెల్యే జీవితాంతం ప్రతిపక్షంలోనే కొనసాగాలి

### బిఆర్ఎస్ సరిగ్గా పోరాడితే కౌన్సిలర్ సీట్లు పెరిగేవి

### మీడియా సమావేశంలో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర ) : శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి అన్నారు. స్పీకర్ పై అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలు హర్షించరని వారు మండిపడ్డారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ జీవితాంతం ప్రత్యక్షంలోనే కొనసాగాలని వారు ఆకాంక్షించారు. గెలిచిన పదిమంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు మా చలవవల్లనే గెలిచారని మీడియా ముఖంగా వారు గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే సహకారం లేకుండానే స్వయం శక్తితో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు గెలిచారని వారు స్పష్టం చేశారు. ఒక దళితుడవై ఉండి దళితుడు స్పీకర్ ఉండడం నీవు హర్షించాల్సింది పోయి విమర్శించడం తగదు అని వారు హితవు పలికారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 24 మంది కౌన్సిలర్ అభ్యర్థులు గెలిచారని వారు చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 26 నెలలు దాటిన తర్వాత జరిగిన ఎన్నికల్లో కొంత వ్యతిరేకత ఉంటుందని వారు వెల్లడించారు. చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ లను ఎవరిని నియమించాలో మా పార్టీ అంతర్గత విషయమని వారు స్పష్టం చేశారు. రాబోవు రోజుల్లో వికారాబాద్ పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు నిధులు కూడా మంజూరయ్యాయని వారు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత ప్రజాపాలన ప్రభుత్వానిదేనని వారు స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల మహిపాల్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ నేనావత్ కిషన్ నాయక్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్లు చిగుళ్లపల్లి రమేష్ కుమార్ వీరే కార్ సురేష్ మాజీ కౌన్సిలర్ జై దు పల్లి మురళి కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్యానాయక్ నరోత్తం రెడ్డి శ్రీనివాస్ గౌడ్ కిష్టారెడ్డి ముత్తహర్ల షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14,(విజన్ ఆంధ్ర)క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు అలవాడతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో కొనసాగుతున్న సి. ఎం. కప్ 2025 పోటీలకు జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి అధికారులు, క్రీడాకారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సి ఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని, క్రీడలతో ప్రశాంతత అలవాటు అవుతుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలతో టీం వర్క్ ప్రాధాన్యత తెలుస్తుందని, కలిసి పని చేయడంతో ఏదైనా సాధించవచ్చు తెలిపారు. క్రీడలలో గెలుపు, ఓటములు సామాన్యమని, క్రీడా స్ఫూర్తితో ఆటలలో పాల్గొనాలని తెలిపారు. ఒకసారి ప్రయత్నించి రాలేదు అని నిరుత్సాహపడకుండా సాధించే వరకు ఫలితం ఆశించకుండా ప్రయత్నిస్తూనే ఉండాలని తెలిపారు. సి.ఎం. పోటీలలో భాగంగా గ్రామీణ, మండల, నియోజకవర్గస్థాయి స్థాయి పోటీలను పూర్తి చేసుకుని జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు



జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు హాజరయ్యారని, అథ్లెటిక్స్, బాస్కెట్బాల్, జిమ్నాస్టిక్స్, రూలర్ స్కేటింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, సైక్లింగ్ ఇతర క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో సిబ్బంది సహకారం తక్కువగా ఉన్నప్పటికీ జిల్లాలో క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఒలంపిక్స్ లో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా సాధించవచ్చు అని, క్రీడాకారులు ఏకాగ్రతతో శిక్షణ పొంది క్రీడలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ క్రీడ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో జిల్లాకు, జోగులాంబ జోన్‌కు మంచి పేరు తీసుకురావాలి


### జిల్లా ఎస్పీ డి. జానకి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 విజన్ ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌లో పాల్గొనే జిల్లా క్రీడాకారులు మహబూబ్‌నగర్ జిల్లాకు జోగులాంబ జోన్‌కు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ డి.జానకి ఆకాంక్షించారు. ఫిబ్రవరి 17 నుండి హైదరాబాద్‌లో ప్రారంభమయ్యే రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్‌కు ఎంపికైన క్రీడాకారులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాకుండా పోలీస్ శాఖలోని క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సహనశక్తి మరియు నాయకత్వ లక్షణాలను ప్రతిబింబించే వేదిక అని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు జిల్లా ఎస్పీ గారు స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్ సూట్లు మరియు స్పోర్ట్స్ షూస్ అందజేశారు. క్రీడాకారులు సరైన సాధనతో, పూర్తి నిబద్ధతతో పోటీల్లో పాల్గొని మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి వేదికపై పాల్గొనే ప్రతి క్రీడాకారుడు తన వ్యక్తిగత ప్రతిభతో పాటు జిల్లా మరియు జోన్ ప్రతిష్ఠను ప్రతిబింబిస్తాడని స్పష్టం చేశారు. గెలుపు లక్ష్యంగా కఠిన సాధన చేయాలని, నిరంతర శిక్షణ, క్రమశిక్షణ, మానసిక దృఢత్వం విజయానికి మూలాధారాలని పేర్కొన్నారు. మైదానంలో చూపే ప్రతీ ప్రదర్శన పోలీస్ శాఖ ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొంటూ, క్రీడాస్ఫూర్తితో, సంపూర్ణ నిబద్ధతతో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాకు మరియు జోన్‌కు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ గారు పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ~ా= అదనపు ఎస్పీ సురేష్ కుమార్, =× లు అడ్మిన్ కృష్ణయ్య, నగేశ్, =ా× సత్యం మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా శివాలయాల్లో భక్తులకు సౌకర్యార్థం త్యేక భద్రతా ఏర్పాట్లు

## జిల్లా ఎస్పీ డి జానకి




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 విజన్ ఆంధ్ర మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రధాన శివాలయాల్లో భక్తుల సౌకర్యార్థం భద్రత ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ డి జానకి తెలిపారు. భక్తులు అధికంగా తరలి వచ్చే అవకాశం ఉన్న ఆలయాలలో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర భద్రతా, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ డి.జానకి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రముఖ శివాలయాలైన కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయం, మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి క్షేత్రం పరిసర శివాలయం, మహబూబ్‌నగర్ టౌన్‌లోని వీరన్నపేట పెద్ద శివాలయం, పిల్లలమర్రి సమీపంలోని శివాలయం తదితర ప్రాంతాలలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయబడిందిఅదేవిధంగా జిల్లాలోని ఇతర ముఖ్య మండల కేంద్రాలలో కూడా భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, పార్కింగ్ ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ, అత్యవసర సేవలు మరియు ప్రజల భద్రత కోసం తగిన పోలీసు సిబ్బందిని నియమించడం జరిగిందిఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూమహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు ప్రశాంతంగా, భద్రతగా దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని, పిల్లలు మరియు వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లా ప్రజలకు మరియు విధుల్లో పాల్గొంటున్న పోలీస్ సిబ్బందికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పర్వదినం శాంతి, సౌభ్రాతృత్వం మరియు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించాలని ఆకాంక్షించారు.

## వజ్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆటో సౌకర్యం ఏర్పాటు




పాలేరు ఆర్సీ, ఫిబ్రవరి14 (విజన్ ఆంధ్ర) మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని ఆదివారం కూసుమంచి బస్టాండ్ సెంటర్ నుంచి శివాలయం వరకు ఉచితంగా ఆరు ఆటోల సౌకర్యం తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో కల్పిస్తున్నట్లు హాస్పిటల్ అధినేత ఇంటూరి నాగరాజుచౌదరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం కూసుమంచి బస్టాండ్ సెంటర్ నుంచి శివాలయం వరకు ఆదివారం రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఆటో సౌకర్యం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అంతేకాకుండా భక్తులకు పులిహోర ప్రసాదం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని భక్తులు అధిక సంఖ్యలో ఉపయోగించుకొని దైవ దర్శనం చేసుకోవాలని కోరారు. తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా భక్తులకు పులిహోర ప్రసాదం, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా భక్తుల సౌకర్యార్థం పులిహోర ప్యాకెట్లు, మంచినీటి సౌకర్యం, ఆటో సౌకర్యాన్ని ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకొని పరమశివుని కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# నేటి యువతకు ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరం

**మహా శివరాత్రి రోజు భజన క్లబ్బింగ్ ఆధ్యాత్మిక కార్యక్రమం**

**బి ఆర్ ఎస్ నేత నాగరాజు,**

**ఎస్ నాయకుడు నాగరాజు, పద్మశాలి సమాజం జిల్లా అధ్యక్షుడు కాముని రాజేశం**



సిద్దిపేట, జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14:మహాశివరాత్రిని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా కేంద్రం లోని మార్కెండెయ ఆలయంలో భజన క్లబ్బింగ్ ఆధ్యాత్మిక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు సిద్దిపేట పట్టణ 39 వ వార్డు బి ఆర్ ఎస్ నాయకుడు నాగరాజు, పద్మశాలి సమాజం జిల్లా అధ్యక్షుడు కాముని రాజేశం తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. నేటి యువతకు ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరం అన్నారు. చెడు దారిలో వెళ్లకుండా మంచి దారిలో వెళ్ళడానికి ఇలాంటి కార్యక్రమలు దోహద పడుతయాని తెలిపారు. శివరాత్రి రోజున సిద్దిపేట మార్కండేయదేవాలయంలో నిర్వహిస్తున్న భజన క్లబ్ కార్యక్రమంలో సిద్దిపేట ప్రాంత భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజం సభ్యులు పలువురు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి సిరిగాది బాల్ రాజు, సహాయ కార్యదర్శి గుండు రవితేజ (లడ్డు), కోశాధికారి సూరం ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పెద్ది శ్రీనివాస్, దీకొండ మహేష్, కొండబత్తిని రాజు కోటి, యువజ సంఘం అధ్యక్షుడు బైరి మురళి, ఉపాధ్యక్షుడు బింగి సాయికుమార్, ఇరుకుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ట్రక్కును ఢీకొన్న కారు నలుగురు కోబ్రా కమెండోల దుర్మరణం

రాయపూర్,ఫిబ్రవరి14): ఛత్తీస్‌గఢ్ లోని ధమ్‌తారి జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. శనివారం ఉదయం జిల్లాలోని ఖర్రి బైపాస్‌పై ఆగి ఉన్న ట్రక్కును.. కోబ్రా కమాండోలు ప్రయాణిస్తున్న కారు ఢీ కొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో కమాండో ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దేశ రక్షణకోసం పోరాడే కమాండోలు నలుగురు ఒకేసారి మృతి చెందడంతో రాష్ట్ర వ్యాప్తంగా విషాదఛాయలు అలుముకున్నాయి. సెలవు మంజూరు చేసిన తర్వాత కమాండోలు జగదల్‌పూర్ నుంచి రాయ్‌పూర్‌కు వెళ్తుండగా ఆగి ఉన్న ట్రక్కును వెనుక వైపు బలంగా ఢీ కొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ కమాండోలు నలుగురు స్పాట్‌లోనే మృతి చెందారు.

## పుల్వామా ఉగ్రదాడిలో వీర మరణం పొందిన సైనికులకు కొవ్వొత్తులతో నివాళులు

### తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డు లో ఉన్న అమర వీరుల స్తూపం వద్ద శనివారం సాయంత్రం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పుల్వామా ఉగ్రవాద దాడిలో వీర మరణం పొందిన అమర సైనికులకు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత దేశ రక్షణే ధ్యేయంగా, జాతి భద్రతే జవాన్ల లక్ష్యంగా, తలొంచని ధీరత్వంతో శత్రు దేశం మన భారత దేశ భూభాగాన్ని ఆక్రమించుకోకుండా కాపాడే క్రమంలో పుల్వామా ఉగ్రదాడిలో వీర మరణం పొందిన అమర సైనికుల మరణం వెలగట్టలేనిదన్నారు. భారత దేశాన్ని శత్రు దేశాల నుండి కంటికి రెప్పలా అహర్నిశలు శత్రు దేశాల పై గట్టి నిఘా పెట్టి, మన దేశ భూభాగాలను ఆక్రమణకు గురి కాకుండా కాపాడే ప్రయత్నం లో భాగంగా ఎంతో మంది మన దేశ సైనికులు వీర మరణం పొందారని, ఎప్పటికి భారత దేశ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు ఐక్య వేదిక, మరియు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, బిసి సంఘాల నాయకుడు గజ్జెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, నాయకులు ఏ రాజేశం, రామస్వామి,రాజిరెడ్డి , జి లక్ష్మణ్, పోషన్న , సత్యనారాయణ,బి మల్లయ్య , నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కేద,రాష పభుతాల అనైతిక రాజకీయాలపై పజలు పోరాడాలి


## ఎసిపిఐ(యు) జాతీయ పధాన కారదరి కామేడ్ మదికాయల అశోక్ ఓకార్ పిలుపు

శేరిలింగంపల్లి. ఫిబ్రవరి 14: (విజన్ ఆంధ)ఎసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభులు, తెలంగాణ రాష కారదరి అమరజీవి కామేడ్ తాడ కుమార్ 4వ వరధి సదరగా "రాజకీయాలు పజల- కరవ" అనే అశపై రాష వాపగా జరుగుతున కారకమలో భాగగా ఈరోజు మియాపూర్ లో నిరహిచిన కారకమాలలో ముదుగా మియాపూర్ కాస్ రోడు వద తాడ కుమార్ భారీ సూప వద నివాళులరిచి రాలీగా వచి ముజఫర్ అహద్ నగర్ గల ఆఫీస్ వద సభ జరిగిది. కారకమానికి ముఖ అతిథిగా విచేసిన ఎసిపిఐ(యు) జాతీయ పధాన కారదరి మదికాయల అశోక్ ఓకార్ తాడ కుమార్ చితపటానికి విగహానికి పూలమాల వేసి అనతర జరిగిన సభలో ఆయన మాటాడుతూ... పసుత దేశాని, రాషాని పాలిసున పాలక పారీల అనైతిక రాజకీయాల పై పజలు పోరాడాలని,పశిచాలని పజలకు పిలుపునిచారు. ముదోసారి అధికారలో ఉన బిజెపి పారీ తమ తపుడు విధానాలను కపిపుచకోవడానికి సామాజవాది టప్ ఆక్రలకు తలోగి మన దేశాని పాలిసునారని ఆరోపిచారు. తన మనువాద పాలనలో సీలను,గిరిజనులను, దళితులను అలాగే మైనారి మతాలను అనిచివేసే దురారపు పాలన కొనసాగిసుదని అలాగే బిజెపి యొక అనైతిక రాజకీయాలకు సతత ససలైన ఎలక్షన్ కమిషన్, సిబిఐ ఈడి చివరికి నాయవవస కూడా వారి పాలనకు తలోగి ఉడే విధగా బిజెపి వవహరిసుదని అనారు. అతరాతీయ పమాణాలతో భారతదేశ పజల ఆరిక నితిగతులు రాజకీయ వవస విచినమవుతున బిజెపి యొక అనైతిక రాజకీయ విధానాలకు వతిరేకగా పజలు పోరాడాలని అలాటి నైతిక రాజకీయాలకు వతిరేకగా అమరజీవి కామేడ్ తాడ కుమార్ పాలక దోపిడి వర పారీలతో పోరాటాలు నిరహిచారని అలాగే కూడు గూడు విద వైద పజలకు అదాలని చివరి



వరకు తాడ కుమార్ పజా చైతన పోరాటాలు నిరహిచారని గురు చేశారు. కామేడ్ తాడ కుమార్ ఆశయాలకు అనుకూలగా ఈ దేశలో రాషలో కమూనిసుల ఐకత సామాజిక నాయ చైతనాని పజలో తీసుకెళుతునామని ఆ దిశగా కామేడ్ తాడ కుమార్ ఆశయాలకు అనుగుణగా పజలు కలిసి వచి పాలకవరాల పజా వతిరేక విధానపై పోరాడాలని పిలుపునిచారు. తాడ కుమార్ సూరితో రాజకీయ విలువలకై పజల కరవ పెరగాలి ఎసిపిఐ(యు) పొలిట్ బూరో సభులు వలేపు ఉపేదర్ రెడితాడ కుమార్ పోరాట సూరితో రాజకీయ విలువలకై పజల కరవ పెరగాలని ఎసిపిఐ(యు) పొలిట్ బూరో సభులు వల ఉపేదర్ రెడి ఎనికల సమయలో ఆయా దోపిడి వర అవకాశవాద రాజకీయ పారీ లు పజలకు అనేక వాగానాలు చెపి సచమైన రాజకీయ విలువలను కలుషిత చేసునారని దానివలన పజలు అనేక ఆరిక రాజకీయ సామాజిక అశాలను ఇపటికే ఎదురొటునారని చివరికి ఈ తరలో రాజకీయాలు అటేనే విలువ లేని పరిసితికి దిగజారారని అనారు. ఓ పక వారు ఎనికలో ఇసున వాగానాలకు గెలిచినక పజలకు చేసున సేవ అభివది కారకమాలలో పొతలేని విధగా ఉనారని ఆరోపిచారు. కేదలో రాషలో పాలిచే పాలక దోపిడి వరగా పారీలు కారొరేట్ పెటుబడిదారులకు దేశాని రాషాని పజల ఆరిక రాజకీయ విలువలను అటగటారని అనారు. అమరజీవి కామేడ్ తాడ కుమార్ గారు జరిపిన భూ పోరాట ఆరిక సామాజిక పోరాటాల వలన ఎతోమదికి నిలువ నీడ దకిదని పభుత భూములు రక్షిచబడాయని వాటికి చటబదత చేయబడాలని అనేక పోరాటాలు కొనసాగుతునాయని గురు చేశారు. కామేడ్ తాడ కుమార్ చేపటిన అలుపెరగని పోరాటాలకు రాజకీయ విలువలను కొచమైన కాపాడబడాయని ఆ కరవ ఇపుడు పజల మీద ఉదని విలువలు లేని రాజకీయాల శుది చేయవలసిన తక్షణ కరవ పజల మీద ఉదని ఆ పజా చైతనామే కామేడ్ తాడ కుమార్ కి నివాళులరిచడమే నని అనారు. ఎసిపిఐ (యు) గేటర్ హైదరాబాద్ కమిటీ సహాయ కారదరి తుడు అనిల్ కుమార్ అధక్షతన జరిగిన యసిపి ఐ (యు )కారదరివర సభులు వన సుధాకర్, కుభ సుకన, వి తుకార నాయక్, గేటర్ హైదరాబాద్ కారదరి మైద శెటి రమేష్, తాడ కళావతి, పుష, కర దానయ, ఇసావత్ దశరథ్ నాయక్, పలె మురళి యల్ రాజు,సభులు య యాదగిరి,కనా శీనివాస్, మధుసూదన్, లక్షణ్ రగా సామి,శామ్ సుదర్ విమల,శేరిలిగపలి వామపక్ష నాయకులు, సిపిఎ, కె కిష, సిపిఐ చదు యాదవ్,మియాపూర్ డివిజన్ కమిటీ సభులు శివాని, జి లలిత ఎ డి సులానా బేగ, దొడిరేణుక గూడ లావణ బి అరుణ, డి నరిహా,వి అనిత, నాగభూషణ య రాణి శీనివాస్ భూసాని రవి .య వై కుమార్ .. తదితరులు పాలొని పసగిచి ఘనగా నివాళులరిచారు.

# సప్త నదుల సంగ్రామమే సోమశిల పుణ్యక్షేత్రం



కొల్లాపూర్ ఫిబ్రవరి 14 : (విజన్ ఆంధ్ర) ఆదివారం మహాశివరాత్రి పర్వదినం కావడంతో చాలా విశేషం అని ఆలయ చైర్మన్ బి ,గోవింద్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సోమశిల లో వెలసిన శ్రీ లలితా సోమేశ్వర స్వామి ,, అమ్మవారిల ఆలయానికి ఎంతో ప్రతిష్టత ఉందని , సోమశిల లో సప్త నదులు అన్ని ఒకే చోట కలవడం ఎంతో విశిష్టతని సప్త నదుల సంగ్రామమైన పవిత్ర సోమశిల కృష్ణానదిలో భక్తులు స్నానం చేసి ఆ స్వామి వారిని అలాగే అమ్మవారిని దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులను పొందాలని, అలాగే ఆదివారం శివరాత్రి పండుగ రోజు రాత్రి జాగారం చేస్తారని. అలా చేయడంతో సమస్త పాపాలు నశించి వ్యాపార సుఖములు అనుభవిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ గోవింద్ రెడ్డి అన్నారు. అదేవిధంగా అర్ధనారీశ్వరుడైన మహాదేవునికి అత్యంత ప్రతి పవిత్రమైనది ఇలాంటి మహా పర్వదినాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు మన కర్తవ్యం దంపతులతో ఆలయానికి వచ్చి స్వామివారి ఆశీస్సులను పొందాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు. శివరాత్రి రోజు దంపతులచే రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన అలంకారాలు లలిత దేవికి జరుగునని ఆయన తెలిపారు. మహాశివరాత్రి కార్యక్రమాలు నేడు ఆదివారం 15వ తేదీ నుండి 19వ తేదీ గురువారం వరకు జరిగే కార్యక్రమాల వివరాలు 15వ తేదీ రోజు భక్తులకు దైవదర్శనములతో పాటు రాత్రి 9 గంటలకు జూపల్లి కృష్ణారావు చే తెలంగాణ సాంస్కృతిక శాఖ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని,15 శివరాత్రి పండుగ రోజు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ,16వ తేదీ రోజు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఉ ంటుందని, 17, 18 పూజా కార్యక్రమాలు ఉంటాయని, 19 తేదీ రోజు మహా మంగళ హారతి ఉంటుందని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని, భక్తుల రాకపోకల కోసం కొల్లాపూర్ ఆర్టీసీ నాగర్ కర్నూల్ ఆర్టీసీ డిపోల నుండి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ చైర్మన్ గోవింద్ రెడ్డి కమిటీ సభ్యులు తెలిపారు. కృష్ణనదిలో స్నానాలు చేసేటప్పుడు భక్తులు పలు జాగ్రత్తలు పాటించాలిమహాశివరాత్రి పండుగ సందర్భంగా సోమశిల ఆలయానికి విచ్చేస్తున్న భక్తులు సప్త నదుల సంగ్రామమైన కృష్ణానదిలో స్నానాలు చేసేటప్పుడు జాగ్రత్తలను పాటించాలని చిన్న పిల్లలపై తల్లిదండ్రులు నిగా పెట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సూచనలు చేశారు. ఆలయానికి దర్శనానికి వచ్చే భక్తులు క్యూ లైన్ పాటించాలని మీ మీ సామాన్లకు మీరే బాధ్యత వహించాలని తెలిపారు.

# ఏదులాపురం చైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలి




ఖమ్మం, ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర)ఏదులాపురం చైర్మన్ పదవి ఎస్సీలకు రిజర్వు చేయబడిందని, ఏదులాపురం మున్సిపల్ ఎన్నికలలో ఎస్సీ మాదిగలు నాలుగు సీట్లు గెలుచుకున్నారని, ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు సభ్యులు గెలుపొందారని అధిక స్థానాలు దక్కించుకున్న మాదిగలకు చైర్మన్ పదవి కేటాయించాలని ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి, ఖమ్మం రూరల్ మండల ఇన్చార్జి కనకం జనార్ధన్ మాదిగ కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏదులాపురం మున్సిపాలిటీలోనూ, పాలేరు నియోజకవర్గంలోనూ జిల్లా లోను అటు రాష్ట్రంలోనూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటు బ్యాంకింగ్ జనాభా అత్యధికంగా ఉందని, రిజర్వేషన్ల ప్రాతిపదికన తమ సామాజిక వర్గానికి ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉందని, కానీ జరుగుతున్న పరిణామాలు అందుకు భిన్నంగా ఆందోళనకరంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఎక్కువ స్థానాలు మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు గెలుపొందారని అటువంటి వారికి కాదని మరొకరికి కట్ట పెట్టాలనే ప్రయత్నాలు మంచిది కాదని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మాదిగ సామాజిక వర్గం అక్కున చేర్చుకొని అండదండగా నిల్చారని, ఏ ఎన్నిక వచ్చిన, పార్టీకి ఎంత కష్టం వచ్చినా దశాబ్దాల తరబడి వెన్నంటే నిలిచారని అటువంటివారిని కాదని మరొక సామాజిక వర్గానికి ఇవ్వాలనే ప్రయత్నాలు మంచి పరిణామం కాదని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని న్యాయబద్ధంగా మాదిగలకు దక్కే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల లోను, ఓటు బ్యాంకింగ్ లోను, జనాభా లోను మున్సిపల్ ఎన్నికల్లో అధిక స్థానాలు మాదిగ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులే విజయం సాధించారని అటువంటి వారికే చైర్మన్ పదవి కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్సీ ఉపకులం దక్కల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నే రామారావు మాట్లాడుతూ.. ఏదులాపురం మున్సిపాలిటీ అదేవిధంగా పాలేరు నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు రిజర్వేషన్ల ప్రాతిపదికన మాదిగలకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దయతో ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# ఏం పాపం చేశావు నందీశ్వరా..!!

పాలేరు ఆర్సీ,14 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర) పురాణ గాథలలో నందీశ్వరుని గురించి చాలా గొప్పగా అభివర్ణించారు. మన పూర్వీకులు. రావణుడు తన పుష్పక విమానంలో ప్రయాణిస్తూ కైలాస పర్వతం మీదుగా వెళ్లడానికి ప్రయత్నిస్తే.. శివుడు, పార్వతీదేవి ఏకాంతంలో ఉన్నందున ఎవ్వరినీ అటువైపు వెళ్లనివ్వకుండా నంది కాపలా ఉంటాడు. రావణుడి విమానాన్ని నంది అడ్డుకోగా, రావణుడు కోపంతో నందిని చూసి 'కోతి ముఖం కలిగినవాడా' అని ఎగతాళి చేస్తూ అవమానించి పరాభవం పాలు చేస్తాడు. తన రూపం గురించి ఎగతాళి చేసిన రావణుడిపై ఆగ్రహించిన నంది, 'ఒక కోతి వల్లే నీ లంక, నీ వంశం నాశనం అవుతాయి' అని రావణుడిని శపిస్తాడు. ఆ శాపమే తర్వాతి కాలంలో హనుమంతుని రూపంలో లంకా దహనానికి, రావణ సంహారానికి దారితీసింది. ఈ పరాభవం తర్వాత రావణుడు గర్వంతో కైలాస పర్వతాన్ని ఎత్తడానికి ప్రయత్నిస్తాడు. అప్పుడు శివుడు తన కాలి బొటనవేలితో పర్వతాన్ని నొక్కగా, రావణుడు పర్వతం కింద నలిగిపోయి శివ తాండవ స్తోత్రం చేస్తూ శివుని అనుగ్రహం పొందుతాడు. ఇది నందీశ్వరుని అవమాన పరిస్తే రావణునికి కలిగిన నష్టం. శివుని వాహనమైన నందిని తక్కువ అంచనా వేయడం వల్లే రావణుడు తన సర్వస్వాన్ని కోల్పోవలసి వచ్చింది. కూసుమంచి మండలకేంద్రంలోని కాకతీయుల కాలంనాటి ప్రాచీన శివాలయానికి(గణపేశ్వరాలయం) వెళ్లే మార్గంలో మాజీ సర్పంచ్ రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన 56 నంది విగ్రహాలకు దేవాదాయశాఖ నుంచికానీ, పంచాయతీ నుంచి కానీ, ఆలయ కమిటీ నుంచి కానీ కనీసం రంగు (పేయింట్) వేయకపోవడంతో వెలసిపోయి, దుమ్మూధూళి కొట్టుకుని వెక్కిరిస్తున్నతీరు మండలవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దక్షిణ భారతదేశంలోనే అత్యంత పెద్దదైన శివలింగం ఉన్న ఆలయానికి వెళ్లే మార్గంలో ఉన్న నంది విగ్రహాలకు పండుగ సందర్భంగానైనా రంగులు అద్దకపోవడంపై అధికారుల తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతీయడమే.. శివాలయానికి వచ్చే భక్తులు మార్గంలోని స్వాగత తోరణం నుంచి ఉన్న నంది విగ్రహాలకు పూలదండలు, పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు కొట్టుకుంటూ ఆలయానికి



చేరుకుంటారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, న్యాయమూర్తులు ఇతర ప్రముఖులు సందర్శించుకునే శివాలయం మార్గంలోని నంది విగ్రహాలు రంగువెలసి బోసిబోయి ఉండటం సంబంధిత అధికారులకు కనిపించలేదా...? అని ప్రశ్నిస్తున్నారు. అలాంటి ఆదరణ ఉ న్న నంది విగ్రహాలను పట్టించుకోకుండా అశ్రద్ధ చేయడంపై బీజేపీ నాయకులు, శివభక్తులు పెదవి విరుస్తున్నారు.దేవాదాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలిశివాలయానికి వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన శివుని వాహనమైన నంది విగ్రహాలపట్ల అశ్రద్ధ వహించిన అధికారులపై జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని భక్తుల మనోభావాలకు విలువ ఇవ్వాలని భక్తులు కోరుతున్నారు. ఆలయకమిటీ సభ్యులు ఆలయానికి సంబంధించిన ఆదాయ వనరులైన కొబ్బరికాయల కొట్లు, బొమ్మల విక్రయశాలలు, తదితర షాపుల ఏర్పాటుపై ఉన్న ఆసక్తి మార్గంలోని నంది విగ్రహాలపై చూపకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

# బిజెపి పార్టీలో చేరికల జోరు నాయకులతో సంప్రదింపులు

**బీజేపీతో సంప్రదింపులు చేస్తున్ మరో ఆరుగురు కార్పొరేటర్లు.**

**మేయర్ ఎన్నిక నాటికి బీజేపీ బలం అనూహ్యంగా పెరిగే అవకాశం.**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో చేరిన 17, 39వ డివిజన్ కార్పొరేటర్లు.**

**కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన బండి సంజయ్.**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి 14 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందిన ఇద్దరు కార్పొరేటర్లు కొద్దిసేపటి క్రితం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. 17వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత చంద్రశేఖర్, 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేశ్ ఈరోజు హైదరాబాద్ కు విచ్చేసి బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వారిద్దరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. నిన్న(శుక్రవారం) రాత్రి ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే 1 ఇండిపెండెంట్, మరో ఏఐఎఫ్ బీ కార్పొరేటర్ కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి విచ్చేసి బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ఇద్దరి చేరికతో బీజేపీ బలం 34కు చేరింది. ఎక్స్ అఫిషియో హోదాలో స్థానిక ఎంపీ బండి సంజయ్ కు కూడా ఒక ఓటు ఉంటున్నందున మొత్తం బీజేపీ బలం




35కు చేరింది.వీరు గాకుండా మరో ఆరుగురు కార్పొరేటర్లు బీజేపీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీకి మేయర్ పదవి దక్కడం ఖాయమైంది. దీనిని దృష్టిలో ఉంచుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ కు చెందిన కార్పొరేటర్లు, ఇండిపెండెంట్ కార్పొరేటర్లు బీజేపీలో చేరే అంశంపై తర్జన భర్జన పడుతున్నారు. కరీంనగర్ లో అభివృద్ధి పనుల కోసం కేంద్రం నుండి అధిక నిధులు వస్తుండటం, బీజేపీలో చేరితేనే తమ తమ డివిజన్ లో ఎక్కువ అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మరింత దగ్గర కావొచ్చనే భావనతో బీజేపీ ముఖ్య నేతలతో మంతనాలు జరుపుతున్నారు. కాంగ్రెస్ గత రెండేళ్ల పాలనలో కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం... రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడం...వంటి అంశాలను దృష్టిలో ఉంచుకున్న ఆయా కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరితే పెద్దగా ఒరిగేదేమీ ఉండదనే అభిప్రాయానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీలో చేరే కార్పొరేటర్ల సంఖ్య అనూహ్యంగా పెరిగే అవకాశాలు ఉన్నట్టు కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడించారు.

# అర్ధాంతరంగా ఆగిన పాఠశాలల భవన నిర్మాణాలు


## పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నడిగూడెం ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర ):నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో భవన నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోవడంతో అవి శిథిలావస్థలో దర్శనమిస్తున్నాయి. దాదాపు 14 సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ (ఆర్ఎంఎస్ఏ) పథకం కింద నియోజకవర్గంలోని పలు పాఠశాలలకు నిధులు మంజూరు చేసింది.కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తయ్యినా,మరికొన్ని చోట్ల నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి.మోతే మండలం మామిళ్లగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,మునగాల మండలం ముకుందాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, నడిగూడెం మండలం రామాపురం, వాయిలసింగారం గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో భవన నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయినట్లు తెలుస్తోంది.ప్రతి పాఠశాలకు ఆర్ఎంఎస్ఏ పథకం కింద సుమారు రూ.36 లక్షలు చొప్పున నిధులు మంజూరైనట్లు సమాచారం.ఈ భవనాలకు గ్రౌండ్ ఫ్లోర్,ఫస్ట్ ఫ్లోర్ స్లాబులు వేసి పనులు నిలిపివేశారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా పనులు పూర్తికాక 14 సంవత్సరాలుగా అదే పరిస్థితి కొనసాగుతోంది. కొన్నిచోట్ల భవనాలు శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ



పాఠశాల భవనాల పరిస్థితుల్లో మార్పు రాకపోవడం బాధాకరం.ఈ భవనాలు పూర్తి అయితే విద్యార్థులకు తరగతి గదుల కొరత తీరి, విద్యా వాతావరణం మెరుగుపడుతుందని ఉపాధ్యాయులుఅభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధితఅధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి ఈ సమస్యను కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లి,భవనాల పూర్తి కోసం అవసరమైన నిధులు మంజూరు చేయించాలనే అభిప్రాయం గ్రామస్థులలో వ్యక్తమవుతోంది.

# పుర పోరులో పొంగులేటి మ్యాజిక్



ఖమ్మం, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న) ఒక అజేయ శక్తిగా నిలిచారు. ముఖ్యమంత్రి రేవంతన్న అప్పగించిన బాధ్యతను సవాలుగా తీసుకున్న ఆయన, తన వ్యూహ చతురతతో ఫలితాలను తలకిందులు చేశారు. కేవలం అంకెలే కాదు.. ఆ అంకెల వెనుక ఉన్న ఆయన కష్టం, ప్రచారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం 10 రోజుల్లోనే అసాధ్యమనుకున్న సమీకరణాలను సుసాధ్యం చేసి చూపారు. ఉ మ్మడి ఖమ్మం జిల్లా : శీనన్న అడ్డాలో తిరుగులేని హవా!తన సొంత గడ్డపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గాలివాటం కాదు.. సునామీ సృష్టించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఆయన అడుగుపెట్టిన ప్రతిచోటా కాంగ్రెస్ జెండా రెపరెపలాడిందిఏదులాపురం : 32 వార్డుల్లో ఏకంగా 24 చోట్ల జయకేతనం ఎగురవేసి సత్తా చాటారు.కొత్తగూడెం కార్పొరేషన్ : సింగరేణి హృదయంలో 22 స్థానాలను కైవసం చేసుకున్నారు.కల్లూరు & సత్తుపల్లి: కల్లూరులో 12, సత్తుపల్లిలో 17 వార్డులను హస్తం ఖాతాలో వేశారు.ఇల్లందు&అశ్వారావుపేట : ఇక్కడ కూడా ఇల్లందులో 19, అశ్వారావుపేటలో 17 స్థానాల్లో గెలిచి తన పట్టును నిరూపించుకున్నారు.ఓరుగల్లు కోటపై హస్తం జైత్రయాత్ర!రేవంతన్న ఆశీస్సులతో ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యతలను స్వీకరించిన శీనన్న, అక్కడ కూడా ప్రత్యర్థుల కోటలను బద్ధలు కొట్టారు.భూపాలపల్లి : అత్యంత కీలకమైన ఈ మున్సిపాలిటీలో 16 వార్డులను గెలుచుకుని పట్టు సాధించారు.పరకాల & స్టేషన్ ఘన్‌పూర్ : పరకాలలో 13, స్టేషన్ ఘన్‌పూర్‌లో 13 స్థానాలను గెలిపించి జిల్లాలో కాంగ్రెస్ ప్రాభవాన్ని చాటారు.గణాంకాలే సాక్ష్యం : 249 వార్డుల ప్రచారం.. 174 స్థానాల్లో విజయంమొత్తంగా మంత్రి పొంగులేటి ప్రచారం నిర్వహించిన 249 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 174 స్థానాలను గెలుచుకుంది. అంటే సుమారు 70 శాతం గెలుపు రేటుతో ఆయన 'మోస్ట్ సక్సెస్‌ఫుల్' లీడర్‌గా నిలిచారు. పగలు రేయి ఏకంచేసి ఆయన సాగించిన సుడిగాలి పర్యటనలు, రేవంతన్న సంక్షేమ పథకాలపై ప్రజలకు కల్పించిన భరోసా ఓట్ల వర్షంగా కురిసింది. మాట ఇస్తే తప్పని నైజంతో, అభివృద్ధిపై ఉన్న నిబద్ధతతో శీనన్న ప్రజాప్రభుత్వంలో తన మార్క్ రాజకీయాలను మరోసారి చాటిచెప్పారు.


# మోహన్ వసంత్ కామత్ విగ్రహం ఆవిష్కరణ



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) : మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా దేశంలోని ప్రముఖ బస్, కోచ్ డిజైన్, ఇంజినీరింగ్, తయారీ సంస్థలలో ఒకటైన ఎంజీ గ్రూప్ తన సమగ్ర తయారీ సముదాయంలో 30 ఏళ్ల కార్యకలాపాల పూర్తి చేసుకున్న సందర్భంగా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ కీ.శే.మోహన్ వసంత్ కామత్ స్మారకార్థంగా మార్బుల్ విగ్రహాన్ని జహీరాబాద్ యూనిట్ లో ఆవిష్కరించినట్లు ఎంజీ గ్రూప్ చైర్మన్, సీఎండీ అనిల్ మోహన్ కామత్ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతదేశ ఆధునిక బస్ బాడీ తయారీ పరిశ్రమలో ఆయన చేసిన విశేష కృషికి ఇది గౌరవ సూచకంగా నిలిచిందని అన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎంజీ గ్రూప్ సహ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ సుధా మోహన్ కామత్, డైరెక్టర్ దేవికా అనిల్ కామత్ పాల్గొన్నట్లు చెప్పారు.

# మహాశివ రాత్రి ఆధ్యాత్మిక జాగృత రాత్రి

## ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం



సిద్దిపేట అర్బన్. జిల్లా ప్రతినిధి ప్రతినిధి ఫిబ్రవరి 14;తెలంగాణ అస్తిత్వం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీ లో శనివారం 'శివోహం' క్యాన్వాస్ చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించి, అందరికి మహాశిరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు . పండుగలు సంస్కృతిని కళావంతం చేస్తాయని మహాశివరాత్రి నాడు ఓం నమః శివాయ పంచాక్షరి జప నాదంతో అనుకున్నవి నెరవేరాలని కోరుకుంటూ, అభద్రతా భావాలను అధిగమిస్తూ, ఆధ్యాత్మిక భక్తి భావనలో పునీతులై భక్తులు ప్రతి జీవిలో శివశక్తి, సర్వేశ్వర విశ్వేశ్వర ఈశ్వర తత్వాన్ని దర్శించుకొని సోదర భావం, సహజీవనం, ఐకమత్యంతో మెదులుతారు. తద్వారా సమాజం వాసుధైక కుటుంభంగా ప్రపంచ నలుమూలలు యుద్ధాలు కరువు కాటకాలు నిరుద్యోగ సమస్యలు సమసిపోయి సకలజనులు సోదరభావం ఎదుటివారి భావాలు గౌరవిస్తూ సుఖసంతోషాలతో శాంతిభద్రతలతో కష్ట సుఖాల్లో ఐక్యంగా ఉండాలని, తెలంగాణలో భక్తి పారవశ్యం ఆధ్యాత్మిక ఆర్థిక వనరుల సంక్షేమాలు అందరికి అందుతున్న తీరు భారతదేశానికి ఆదర్శం కావాలని దేశభక్తులు సేవాతత్పరులు, శాంతికాముకులు, సజ్జనులు భిన్నత్వంలో ఏకత్వం ఐక్యతను కోరుకుంటున్నారని మానవతా చిత్రకారులు రుస్తుం తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరుప్య చిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబినారుస్తుం, తదితరులు పాల్గొని మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెట్టు రామలింగేశ్వరుడుని దర్శించుకుని ఉత్సవ పనులను పర్యవేక్షించిన అధికారిని కవిత



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర )మహాశివరాత్రి ఉత్సవాలు 2026 సందర్భంగా శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవస్థాన్ని సందర్శించి, స్వామి వారిని దర్శించి మహాశివరాత్రి ఉత్సవాల ప్రత్యేక అధికారి కవితకి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ రఘుచందర్ కి మరియు అర్చకులు సిబ్బందికి తగు సూచనలు జారీచేస్తూ శ్రీ స్వామి వారి దర్శనార్థమై విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా కమీషనర్, దేవాదాయ శాఖ, హైదరాబాద్ ఆదేశాల మేరకు భక్తులకు త్రాగునీటి వసతి, పండ్లు వితరణ, మజ్జిగ వితరణ చేయాలని ఆదేశించిన సునీత, ఉప కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, వరంగల్ జోన్. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ చైర్మెన్ రఘు చందర్, ఆలయ అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భయపడకుండా చదివి ఉత్తమ మార్కులు సాధించండి

## -- పాఠశాల భవనాన్ని త్వరగా నాణ్యతగా పూర్తి చేయండి

## -- అదనపుల్ రెవిన్యూ కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 విజన్ ఆంధ్ర అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్మహబూబ్ నగర్ మండలం రామిరెడ్డిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగింది అక్కడ పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు వచ్చిన ఎమ్మెల్యేలు జరుగుచున్న పరీక్షలకు ఏ విధంగా సిద్ధమవాలో వారికి తరగతి గదిలో కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది భయపడకుండా చదవడం అన్ని సబ్జెక్టులో పట్టు సాధించడం సందేహాలు ఉంటే ఉపాధ్యాయునులతో ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుని పరీక్షల్లో భయపడకుండా వ్రాయాలని విద్యార్థినిలకు సూచించడం జరిగింది. మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందిజడ్చర్ల మండలం లో ఉదండాపూర్ వల్లూరు భూ నిర్వాసితుల కోసం ఒకే చోట నిర్మిస్తున్న ++2 అంతస్తుల భవనాలు ప్రాథమిక పాఠశాల, ఉన్నత ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల భవనాలను పరిశీలించడం జరిగింది నిర్మాణానికి సంబంధించిన ఏజెన్సీ వారిని నిర్మాణాన్ని నాణ్యతగా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందిఇందుకోసం 7 కోట్ల 55 లక్షల తో నిర్మిస్తున్న భవనాన్ని నిర్మాణ ని పర్యవేక్షణ చేయాలని సంబంధిత ఈ డబ్ల్యు ఐ డి సి అధికారులకు ఆదేశించడం జరిగింది

# ఘనంగా మెరీడియన్ స్కూల్ ప్రారంభోత్సవం



హనుమకొండ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర ): విద్యార్థులకు నాణ్యమైన,ఉన్నత విద్యను అందించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. విద్యారంగంలో కొత్త నిర్వచనాన్ని అందించేందుకు హనుమకొండ పరిసర ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యాను అందించడం కోసం మెరీడియన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆరెపల్లి లో శనివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో విద్యార్థులకు నాణ్యమైన,ఉన్నత విద్యను అందించాలనేటువంటి దృఢ సంకల్పంతో మెరీడియన్ పాఠశాలలను ఏర్పాటు చేసిన యాజమాన్యానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంటర్నేషనల్ స్థాయి లో విద్యను హనుమకొండ పరిసర వాసులకు అందించాలనే అటువంటి వారి ఆలోచన విధానాన్ని ఈ సందర్భంగా అభినందించారు. రాష్ట్ర రాజధానిలో అనేక బ్రాంచులు కలిగిన మెరీడియన్ సంస్థ హనుమకొండ లో విద్యార్థులకు మంచి విద్యను అందించి ఉన్నత, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని, అందుకు యాజమాన్యం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి,హన్మకొండలోని ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు,రాజేష్,శ్రీకాంత్ రెడ్డి,జెన్నారెడ్డి,చంద్రశేఖర్,సతీష్, ప్రొఫెసర్ వడ్డే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమిష్టి కృషి పలితం వైరా మున్సిపాలిటీ గెలుపు

## జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్









జూలూరుపాడు ఫిబ్రవరి 15 ( విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమిష్టిగా కలిసి పోరాడిన ఫలితమే వైరా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కారణం,వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ ఆదేశాలను అనుసరిస్తూ జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ కమిటీకి వైరా మున్సిపాలిటీ బాధ్యత కట్టబెట్టిన మూడు వార్డుల కాంగ్రెస్ పార్టీ గెలుపుకై నాతోపాటు కాంగ్రెస్ పార్టీకి ఎన్నింటి ఉన్న ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభిమానులకు నా మాటకు విలువిస్తూ కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉన్న ప్రతి ఒక్కరికి పేరు పేరు కృతజ్ఞతాభినందనలు తెలిపిన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ పరోక్షంగా ప్రత్యక్షంగా కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉన్న జూలూరుపాడు మండల ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, జిల్లా ఓ బి సి అధ్యక్షులు అల్లడి నరసింహారావు, జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లచ్చు నాయక్, మండల ఓబీసీ అధ్యక్షులు ఆర్కే నాయుడు, జూలూరుపాడు మండల మహిళా అధ్యక్షురాలు గుగులోతు ప్రియాంక నాయక్, కాంగ్రెస్ నాయకులు గూగుల్ లోతు రాంబాబు నాయక్, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# గల్ఫ్ కార్మికులకు టిజి డబ్ల్యు డబ్ల్యు సి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

## టిజి డబ్ల్యు డబ్ల్యు సి రాష్ట్ర జనరల్ సెక్రటరీ పాలజీ శ్రీనివాస్




జన్నారం, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర) : గల్ఫ్ కార్మికులకు టిజి డబ్ల్యు డబ్ల్యు సి ఎల్లప్పుడూ అండగా వుంటుందని ఆ సంస్థ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పాలజీ శ్రీనివాస్ అన్నారు. మస్కట్ లో గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పై శుక్రవారం రోజున టిజి డబ్ల్యు డబ్ల్యు సి మస్కట్ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో ముఖ్య సమా వేశం నిర్వహించారు. కార్మికుల వీసా సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో సహాయం, మరణించిన కార్మికుల పార్థివ దేహాలను స్వదేశానికి పంపించే ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులు, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు అందించే ఇన్సూరెన్స్ డ బ్బుల కాలయాపన వంటి అంశాలపై చర్చించామ ని అదేవిధంగా భారతీయ ఎంబసీ, ఒమాన్ పోలీస్ శాఖ, సంబంధిత అధికారులతో సమన్వయం చే స్తూ కార్మికులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మస్కట్ కో ఆర్డినేటర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి టిజి డబ్ల్యు డబ్ల్యు సి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పాలాజీ శ్రీనివాస్ హాజరై కోఆర్డినే టర్లకు ఒమాన్ లేబర్ లా వివిధ సమస్యల అవగా హన కల్పించి ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసు కవస్తే ఆ సమస్యను పరిష్కరించడానికి కృషి చే స్తారని ఆయన హామీ ఇచ్చారు. టిజి డబ్ల్యు డబ్ల్యు సి ఇచ్చిన బాధ్యతను మరింత నిబద్ధతతో నిర్వహిస్తూ, గల్ఫ్ కార్మికులకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని ఆయన తెలిపారు. అనంత రం ఆయన పెళ్లి రోజు సందర్భంగా కోఆర్డినేటర్లు కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజి డబ్ల్యు డబ్ల్యు సి ఓమన్ శాఖ అధ్యక్షులు జగడాల సత్తన్న, మస్కట్ శాఖ కోఆర్డినేటర్లు గోగు దేవరాజు, నగునూరు రాజు, పొన్నం శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టిన ఓటర్లు

## క్యాంపు శిబిరాలలో విజయం సాధించిన అభ్యర్థులు మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్ వైస్ చైర్మన్ పదవుల ఎంపిక పై ఉత్కంఠత

## మేయర్ గా ప్రసన్న ఆనంద్ కుమార్ గౌడ్....?

## డిప్యూటీ మేయర్ గా మారేపల్లి సురేందర్ రెడ్డి




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14 విజన్ ఆంధ్ర మున్సిపాలిటీ ,కార్పొరేషన్ ఎన్నికల్లో మహబూబ్నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు పట్టం కట్టారు. మహబూబ్నగర్ కార్పొరేషన్ మేయర్ గా ప్రసన్న ఆనంద్ కుమార్ గౌడ్, డిప్యూటీ మేయర్ గా మారేపల్లి సురేందర్ రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కార్పొరేటర్లుగా డివిజన్లో విజయం సాధించిన అభ్యర్థులను ఆనంద్ కుమార్ గౌడ్ క్యాంపుకు తరలించినట్లు పట్టణంలో చర్చ జరుగుతుంది. హోరాహోరీగా ప్రచారం సాగిన తీరు అభ్యర్థులు ప్రజలను ఆకర్షించి , ఓటర్లను మెప్పించి గెలుపు సాధించిన అభ్యర్థులు మేయర్, డిప్యూటీ మేయర్ ,చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల ఎంపికకు కాంగ్రెస్ పార్టీ తో పాటు టిఆర్ఎస్, బిజెపి ,స్వతంత్ర కార్పొరేటర్ అభ్యర్థులు క్యాంప్ శిబిరాలకు బయలుదేరారు. ముఖ్యంగా మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నగర పాలకమండలి మేయర్ పీఠం ఆ పార్టీలోని నాయకులకు సవాల్గా మారింది. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులందరూ క్యాంపు శిబిరాల్లో ఉన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు అంతా మరో శిబిరంలో ఉన్నారు. బిజెపి కార్పొరేటర్లు కూడా ఆ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఉన్నట్లు సమాచారం. స్వతంత్రులను అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీ కూడా ఆధీనంలో ఉంచుకుని మేయర్ డిప్యూటీ మేయర్ ఎంపికలో ప్రధాన భూమిక పోషించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ ఎన్నికల్లో మహబూబ్నగర్ నగరపాలక సంస్థలోని 60 డివిజన్లకు గాను 29 కార్పొరేషన్ డివిజన్లను గెలిచి మేయర్ పదవి డిప్యూటీ మేయర్ పదవులను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. టిఆర్ఎస్ పార్టీ 16 స్థానాలను గెలుచుకొని ప్రతిపక్షంలో గట్టి పోటీని ఇచ్చింది. బిజెపి 8 కార్పొరేటర్లు గెలిచారు,ఎంఐఎం 3 కార్పొరేటులను గెలిచింది . అదేవిధంగా స్వతంత్రులు ఐదు మంది కార్పొరేటర్లు గా గెలిచారు. మేయర్ డిప్యూటీ మేయర్ పదవుల ఎంపిక ఈనెల 16వ తేదీన అధికారులు చేపట్టనున్నారు. విజయం సాధించిన కార్పొరేటర్లు క్యాంపు శిబిరాల నుంచి నేరుగా మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో పాల్గొంటారు. అప్పటివరకు క్యాంప్ శిబిరాల్లోనే ఉంటారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో మేయర్ పదవి కోసం పోటీ నెలకొంది. ప్రస్తుతం ప్రసన్నఆనంద్ కుమార్, రమాదేవిల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇరువూరు రాజకీయంగా పాలమూరులో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. ఇరు కుటుంబాలు కూడా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్ గా గతంలో కొనసాగారు. అదేవిధంగా బీసీ కోటాలో మరో మైనారిటీ నాయకుని భార్య కూడా మేయర్ పదవి కోసం పోటీలో ఉన్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ మేయర్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి సురేందర్ రెడ్డి పేరు వినిపిస్తోంది. సురేందర్ రెడ్డి చాలాకాలంగా పార్టీలో ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ తరపున ప్రతి ఎన్నికల్లోను ఆయన విశేష సేవలు అందించారు, అందిస్తున్నారు. ఇప్పటికీ ఎటువంటి పదవిలేకుండా ప్రజాసేవలోని కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు అంతా మారేపల్లి సురేందర్ రెడ్డి కి డిప్యూటీ మేయర్ పదవి కట్టబెట్టేందుకు బలపరిచే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ




హైదరాబాద్ ఫిబ్రవరి 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సహకారంతో బహుజన రాజ్య అధికారం కోసం హైదరాబాద్ బీసీవై పార్టీ కార్యాలయంలో శనివారంనాడు బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ నేత్రుత్వంలో విజయవాడలో ఈనెల 22న నిర్వహించే సింహ గర్జనకు సంబందించిన పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా బిసి సింహ గర్జన విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన బేరి రామచందర్ యాదవ్ బీసీవై పార్టీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ ఓరుగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఇరు రాష్ట్రాల నుండి ప్రజలు పాల్గొని సహకరించాలని బోడె రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బీసీ లందరూ ఎస్సీ ఎస్టీ మైనార్టీ బహుజన రాజ్యం కోరుకునే పెద్దలందరూ కార్యకర్తలు నాయకులు అభిమానులు అందరూ ముఖ్యంగా యువత మహిళలు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని విజయవాడలో జరిగే సింహ గర్జనలో అందరూ పాల్గొనాలని అభ్యర్థించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి బీసీ నాయకులు కార్యకర్తలు అలాగే తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

# నిజామాబాద్ మేయర్ పీఠంపై ఉత్కంఠకు తెరదించిన ఎంపీ ధర్మపురి అరవింద్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర):నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్ పీఠంపై నెలకొన్న ఉత్కంఠకు ముగింపు పలుకుతూ, ఐఇ్ఘుతీఝఱబతీఱ౫ాతీఙఱఅఐ స్పందించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ, ప్రతిపక్షంలో నుంచే ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతామని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అధికార ×అఎఝఱఅ చీఖఱశీఝశ్రీ జశీఅస్త్రతీవంం పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రజలు బీజేపీకి బ్రహ్మరథం పట్టారని అన్నారు. ఇందూరు ప్రజలకు, బీజేపీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి బ్రహ్మాండమైన విజయం లభించిందన్నారు. జిల్లాలో 40 శాతం పైగా మైనారిటీలు ఉన్నప్పటికీ బీజేపీకి 28 సీట్లు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్ను ఇంటి నుంచి తీసుకురావడానికి ఏసీపీ, ఎస్సైలు వెళ్తారా అని ప్రశ్నించారు. తనపై కేసు పెట్టడం కంటే తానే పోలీసులపై కేసు పెట్టాలనిపిస్తోందని, పోలీసులు లా అండ్ ఆర్డర్ను భంగం చేస్తున్నారని విమర్శించారు. 'ఓటుకు నోటు' కేసు ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రశ్నించిన ఆయన, ఆ కేసును వేగవంతం చేసేలా కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రే ఆ కేసులో ముద్దాయిగా ఉన్నారని ఆరోపించారు. కార్పొరేటర్లను ఎత్తుకుపోవడం చేస్తే బీఆర్ఎస్కు పట్టిన గతే కాంగ్రెస్కు పడుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో బీజేపీ బలంగా ఎదుగుతోందని, కాంగ్రెస్ ▪ ఎంఐఎం ఒకటేనని తాము ముందే చెప్పామని పేర్కొన్నారు. మున్సిపల్ కాలపరిమితి ముగిసేలోగా ఇందూరు పేరుమార్పు ఖాయమని తెలిపారు. ఆర్మూర్ ఫలితాలపై విశ్లేషణ కొనసాగుతోందన్నారు. పదవుల కోసం కాంగ్రెస్ ఆత్మాభిమానం చంపుకుంటోందని ఆక్షేపించారు. చాఎఝతీబఎఎఅఅ ాఝుఅంఅ తిట్టినా వారితో కలవడానికి సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కోవర్టులు, పార్టీ ద్రోహులను క్షమించబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ఒక 'బ్రోకర్ పార్టీ'గా మారిందని విమర్శించారు. సాంకేతికంగా ఓడినప్పటికీ బీజేపీ బలం పెరిగిందని ఎంపీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే Dan Pal Suryanarayana Gupta, పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి తదితర నాయకులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి

## విషయం తెలుసుకుని విచారణ చేపట్టిన జిల్లా డిఎస్పి కోడేరు పోలీసుల కస్టడీలో నిందితుడు



కొల్లాపూర్ ఫిబ్రవరి 14 : (విజన్ ఆంధ్ర) మద్యం మత్తులో అభం శుభం తెలియని ఒక మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు ఒక కామాంధుడు ఈ ఘటన కోడేరు మండలంలోని ఓ గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. కోడేరు ఎస్సై తెలిపిన పూర్తి వివరాల ప్రకారం, నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం లోనీ ఒక గ్రామంలో అభం శుభం తెలియని మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన గొర్ల కాపరి తప్ప తాగి మద్యం మత్తులో లైంగిక దాడికి ఒడిగట్టాడు. మైనర్ బాలికపై లైంగిక దాడికి ఎత్తించాడని విషయం బహిర్గతంగా వెలుగులోకి రావడంతో,విషయం తెలుసుకున్న కోడేరు మండల పోలీసులు నిందితున్ని శనివారం పోలీస్ స్టేషన్ కస్టడీలో ఉంచారు. సమాచారాన్ని నాగర్కర్నూల్ డిఎస్పి కి చేరవేశారు.నేరుగా రంగంలోకి దిగిన నాగర్కర్నూల్ జిల్లా డి.ఎస్.పి పూర్తి విచారణ చేశారు. త్వరలోనే అతన్ని రిమాండ్ తరలిస్తున్నట్టు తెలిపారు.

## జిల్లా స్థాయి కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులతో మరియు సిఐలు, డీఎస్పీ స్థాయి అధికారులచే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ప్రతి ఒక్క కేసులో నిందితులు కోర్టుకు హాజరు అయ్యేవిధంగా సమన్లను జారీ చేయాలని సూచించారు. కోర్టులో నందు సమన్సు పెండింగ్ లేకుండా పర్యవేక్షించాలని అధికారులకు తెలియజేశారు. ముఖ్యంగా జిల్లాలో ఉన్న రౌడీషీటర్స్ మరియు సస్పెక్ట్ షీటర్స్ లపై నమోదైన కేసుల స్థితిగతులు కేసుల పరిస్థితిపై పూర్తి స్థాయిలో సమీక్షించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిందితులు తప్పించుకోవడానికి లేకుండా చూడాలన్నారు. కోర్టుకు హాజరు కాని వారిపై ఎన్ బి డబ్ల్యు లను తీసుకొని తగు చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి వారం సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ అధికారి చే సమావేశం ఏర్పాటు చేసి వారం రోజులలో జరిగిన కేసుల దర్యాప్తు పురోగతిపై పూర్తి క్షుణ్ణంగా పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో వారిగా జరుగుతున్న ప్రతి ఒక్క కేసుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోర్టు డ్యూటీ అధికారులకు నగదు రివార్డులను, ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా కోర్టుల నందు నేరస్తులకు శిక్షలు పడుతూ ఉన్న సందర్భంలో సమాజం సన్మార్గం వైపు ప్రయాణించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, కోర్టుల నందు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని సూచించారు. సమాజంలో నేరాల శాతంతో పాటు శిక్షల శాతం పెరుగుతూ ఉన్నప్పుడు నేరస్తులు నేరాలను చేయడానికి జంకుతారని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారం సక్రమంగా విధులు నిర్వహించినప్పుడు, నేరస్తులకు శిక్షలు పడి నేరాలు తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఛార్జ్ షీట్ దాఖలు చేసే సమయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా సమర్పించాలి. లోక్ అదాలత్ నందు రాజీ పడే కేసులను కోర్టు ద్వారా పరిష్కరించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, జిల్లా సీఐలు, ఎస్ఐలు, కోర్టు డ్యూటీ అధికారులు, లైసెన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే

## వీధి దీపాలు, నీటి సరఫరా, డ్రైనేజ్ సమస్యలపై అధికారులకు ఆదేశాలు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాల్లో నెలకొన్న సమస్యలపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్పందించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో లబ్ధిదారులు తమ కాలనీలలో నెలకొన్న వీధి దీపాల లోపం, తాగునీటి సరఫరా అంతరాయం, భూగర్భ డ్రైనేజ్ సమస్యలు తదితర మౌలిక వసతుల కొరతలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో వెంటనే సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాయకత్వంలో అమలు చేసిన డబుల్ బెడ్‌రూమ్ గృహ పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమైందని గుర్తు చేశారు. ఆ ఇండ్లలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం తన బాధ్యతగా భావిస్తున్నానని, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘవేంద్రరావు, పెద్దిరెడ్డి సుజాత, ఆగం రాజు, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు చంద్రగిరి జ్యోతి సతీష్, సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి, మేకల మధుసూదన్, దుసకంటి వెంకటేష్, ప్రదీప్, అజయ్ చౌదరి, బిక్షపతి, కాదరయ్య, బొబ్బ శ్రీనివాస్, జశ్వంత్, విద్యాసాగర్, మహిళా నాయకులు లలిత, రెండు బెడ్‌రూమ్ హౌసింగ్ సొసైటీ నిజాంపేట్ అధ్యక్షుడు తల్లారి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ నాయక్, బాచుపల్లి హౌసింగ్ సొసైటీ చైర్పర్సన్ మొహమ్మద్ ఫర్జానా సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయలలో పోలీస్ బందోబస్తును పరిశీలించిన ఎస్పీ ఎస్. మహేందర్



మెదక్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర న్యూస్): శనివారం అదనపు ఎస్పీ శ్రీ. ఎస్. మహేందర్ గారు ఏడుపాయలలో నిర్వహిస్తున్న జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా ట్రాఫిక్ నియంత్రణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, క్యూలైన్ల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. జాతర ప్రాంగణం, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, దర్శన మార్గాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని, కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అదేవిధంగా విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, సహనం మరియు బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. భద్రతలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. పరిశీలన అనంతరం అదనపు ఎస్పీ శ్రీ. ఎస్. మహేందర్ గారు ఏడుపాయల అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

# బీజేపీ అభ్యర్థులను గెలిపించిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు

మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర ) : మెట్ పల్లి మున్సిపల్ ఎన్నికల్లో నమ్మకంతో అధిక స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని, పట్టణ సమగ్రాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు తెలిపారు. గత రెండు రోజుల క్రితం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అభ్యర్థులు మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్న సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అభ్యర్థుల గెలుపుతో మెట్ పల్లికి పూర్వ వైభవం వచ్చిందన్నారు. మెట్ పల్లి పట్టణంలో తమ అంచనా ప్రకారం 26 వార్డులకు 14 వార్డులు గెలుస్తాం అనుకున్నామని, కానీ పది స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. బీజేపీ గతంలో మెట్ పల్లికి కంచుకోటగా ఉందని, ఇక్కడి నుండి సీనియర్ నాయకులు చెన్నమనేని విద్యాసాగర్ 4 సార్లు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ వాదం ఉన్నప్పుడు రెండు దఫాలు కోరుట్ల నియోజకవర్గ వర్గ ప్రజలు బీఆర్ఎస్ కు మొగ్గు చూపారని, ఇప్పుడు మళ్లీ బీజేపీకి ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో మెట్ పల్లిని స్మార్ట్ సిటీగా మార్చుకోవడానికి



అవసరమైన ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. తెలంగాణలో మార్పు మెట్ పల్లి నుంచే మొదలయిందని, త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ హవా ఉంటుందన్నారు. కాగా మెట్ పల్లిలో తమతో కలిసి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి సహకరించే మైనారిటీలకు వైస్ చైర్మన్ ఇస్తామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఇతర ఏ పార్టీ కూడా మైనారిటీలకు వైస్ చైర్మన్ పదవి ఇస్తామని చెప్పలేదన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన మైనారిటీ కౌన్సిలర్లు టచ్ లో ఉన్నారని తెలిపారు. ధర్మపురి అరవింద్ నేతృత్వంలో తమకు సహకరించే మైనార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు వైస్ చైర్మన్ ఇస్తామని మాకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మెట్ పల్లి ఎన్నికల ఇంచార్జీ అమ్దాపూర్ రాజేష్, పోలీస్ శ్రీనివాస్, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శివమాలధారణ స్వాములకు వస్త్రాలు పంపిణీ: ప్రశాంత్ రెడ్డి శివ గురు శివస్వామీ



మెదక్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14(విజన్ ఆంధ్ర న్యూస్): పాపన్నపేట మండల పరిధిలోని మల్లంపేటలో శివ మాల ధారణ ధరించిన 23 మంది శివ స్వాములకు శనివారం రోజు మల్లంపేట హరి హర క్షేత్రంలో ప్రశాంత్ రెడ్డి శివ గురు స్వామీ,చందన దంపతులు వస్త్ర (పంచ కండువా) పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాడపతి ప్రభులింగం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రశాంత్ రెడ్డి దంపతులను ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సిరి సంపదలు కలిగి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి అనుగ్రహం ఎల్ల వేళల వారిపై ఉండాలని శివస్వాములందరి తరపున ఆ పరమేశ్వరుణ్ణి వేడుకునీ ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో శివ స్వాములు చెన్నగౌడ్ స్వామి, నర్సింలు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు ఈనెల 16న ప్రమాణ స్వీకారం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర):రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్స్ లతో ప్రమాణ స్వీకరణ ఈ నెల 16 న చేయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం రోజు కలెక్టరేట్ లోని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గారి చాంబర్లో మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్స్, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లో బాగంగా ఎన్నికైన వార్డ్ కౌన్సిలర్లు కలిసి చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికకై ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 16 న ప్రమాణస్వీకారం చేయనున్న వార్డు కౌన్సిలర్ల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని , వార్డు కౌన్సిల్స్ మొత్తం ప్రమాణ స్వీకారం చేయాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల ప్రకారం సమయ పాలన పాటించి ఉదయం 11 గంటలకు అందరూ సభ్యులు ఎన్నికైన వార్డు కౌన్సిలర్స్ ప్రమాణ స్వీకారం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రొసీజర్ ప్రకారం నిర్వహించాలని సూచన చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ.. మంచి వాతావరణంలో మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించి ప్రమాణ స్వీకారం చేయాలని పేర్కొన్నారు. ఎన్నిక కై ఆథరైజ్ గా ఒక్కొక్క మున్సిపాలిటీకి ఒక్కొక అధికారిని నియమించడం జరిగిందని, భువనగిరి మున్సిపాలిటీ ఆథరైజ్డ్ ఆఫీసర్ గా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , యాదగిరిగుట్ట మున్సిపాలిటీకి గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , పోచంపల్లి మున్సిపాలిటీ కి సంబంధించి జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఆలేరు మున్సిపాలిటీకి సంబంధించి ఆర్డిఓ కృష్ణారెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీకి ఆర్డిఓ శేఖర్ రెడ్డి, మోత్కూర్ మున్సిపాలిటీకి సంబంధించి అడిషనల్ డిఆర్డిఓ సురేష్ ను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక యువతకు ఉపాధి దిశగా మరో అడుగు

## జగద్గిరిగుట్టలో శ్రీ సాయి ఎంటర్ప్రైజెస్ బిస్కెట్ డిస్ట్రిబ్యూషన్ గోడౌన్ ప్రారంభం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో వ్యాపార కార్యకలాపాలు విస్తరిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మరో ముందడుగు పడింది. 126 జగద్గిరిగుట్ట డివిజన్‌లోని సంజయ్ పూరి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన “శ్రీ సాయి ఎంటర్ప్రైజెస్” బిస్కెట్ డిస్ట్రిబ్యూషన్ గోడౌన్‌ను బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానికంగా వ్యాపార సంస్థలు స్థాపించబడటం ప్రాంత అభివృద్ధికి దోహదపడటమే కాకుండా, యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తున్న నేపథ్యంలో ఇలాంటి సంస్థలు మరింతగా ముందుకు రావాలని ఆకాంక్షించారు. సంస్థ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె. జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, పాపి రెడ్డి, బాబు గౌడ్, ప్రవీణ్ గుప్తా, అజమ్, బ్రహ్మానంద చారి, నాగరాజు, అంజయ్య, పరశురాం, మహేష్ గౌడ్, మహేందర్ గౌడ్, అరుణ్ రెడ్డి, అప్పల శ్రీను, రాము, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. గోడౌన్ యాజమాన్య ప్రతినిధులు రుద్ర, దత్త, సూర్య, విక్కి రెడ్డి, నరసింహులు అతిథులను ఆత్మీయంగా స్వాగతించారు.

# ఏడుపాయల జాతరకు భారీ పోలీసు బందోబస్తు...

## ఏడుపాయల జాతరలో సీసీటీవీ నిఘా, కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## క్యూలైన్లు, పార్కింగ్ నిబంధనలు పాటించాలి.

## రాత్రంతా ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పోలీసుల నిఘా

## భక్తులు పోలీసుల సూచనలు పాటించాలి

## మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్



మెదక్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14(విజన్ ఆంధ్ర న్యూస్); మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు జరుగనున్న ఏడుపాయల వనదుర్గ మాత జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. జాతర ప్రాంగణం మొత్తం సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉంచడంతో పాటు, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకుని వెళ్లేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అనుమానాస్పద వస్తువులను తాకవద్దని, పోలీసుల సూచించిన ప్రాంతాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. క్యూ లైన్లు తప్పనిసరిగా పాటించాలని, బారికేడ్లు దాటి ముందుకు రావద్దని, చిన్న పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, గొడవలు లేదా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ షీ టీమ్స్, మహిళా పోలీసు సిబ్బంది, మఫ్టీ పోలీసులను మోహరించినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పార్టీలు, క్యూఆర్టీ టీమ్స్ ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని చెప్పారు. ఈ బందోబస్తులో ఒక అదనపు ఎస్పీ, 4 డీఎస్పీలు, 19 సీఐలు, 66 ఎస్ఐలు, 150 ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు, 220 కానిస్టేబుళ్లు, 120 మహిళా పోలీసులు, 266 హోంగార్డులు సహా సుమారు 900 మంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించి మహాశివరాత్రి జాతరను శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సీఐ లు, ఎసై లు సిబ్బంది ఉన్నారు

# శ్రీ దుర్గా చిదంబర నటనేశ్వర స్వామి

## ఆశీస్సులు అందుకోవడానికి తరలి రండి



హైదరాబాద్ ఫిబ్రవరి 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) గత 120 సంవత్సరాలకు పైగా ఎంతో ఘన చరిత్ర కలిగి, భక్తుల కోరికలను తీరుస్తున్న మహిమాన్విత శ్రీ దుర్గా చిదంబర నటనేశ్వర స్వామి వారి ఆలయం, పేట్బషీరాబాద్(అంగడిపేట) లో మహా శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం 15-02-2026 ఉదయం 5 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు విశేష అభిషేకం పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు గిరిజా శంకర్ దీక్షిత్, ముఖ్య పూజారులు అనిరుద్ దీక్షిత్, ఆయుష్ దీక్షిత్, ఆకెళ్ళ కాశీ విశ్వేశ్వర వెంకట శాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తిశ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి విచ్చేసి శ్రీ దుర్గా చిదంబర నటనేశ్వర స్వామిని దర్శించుకుని, స్వామి వారి విశేష అభిషేకాలను, పూజలను తిలకించి స్వామి వారి ఆశీర్వచనం అందుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి తరించగలరని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా అంగడిపేటనటనేశ్వర భజన మండలి శివాలయం వారిచే భజన కార్యక్రమం ఆలయంలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. అలాగే బుధవారం 18-02-2026 న సాయంత్రం 6.00 గంటల నుండి శ్రీ దుర్గా చిదంబర నటనేశ్వర స్వామి వారి రథయాత్ర, అన్న ప్రసాదం కార్యక్రమం ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ మహాశివరాత్రి మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని తమ కోరికలను తీర్చుకొని, స్వామి వారి దివ్యాశీస్సులు అందుకోవలసిందని తెలిపారు.

# లబ్ధిదారుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే

## వీధి దీపాలు, నీటి సరఫరా, డ్రైనేజ్ సమస్యలపై అధికారులకు ఆదేశాలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయాల్లో నెలకొన్న సమస్యలపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్పందించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో లబ్ధిదారులు తమ కాలనీలలో నెలకొన్న వీధి దీపాల లోపం, తాగునీటి సరఫరా అంతరాయం, భూగర్భ డ్రైనేజ్ సమస్యలు తదితర మౌలిక వసతుల కొరతలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో వెంటనే సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాయకత్వంలో అమలు చేసిన డబుల్ బెడ్‌రూమ్ గృహ పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమైందని గుర్తు చేశారు. ఆ ఇండ్లలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం తన బాధ్యతగా భావిస్తున్నానని, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘవేంద్రరావు, పెద్దిరెడ్డి సుజాత, ఆగం రాజు, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు చంద్రగిరి జ్యోతి సతీష్, సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి, మేకల మధుసూదన్, దుసకంటి వెంకటేష్, ప్రదీప్, అజయ్ చౌదరి, బిక్షపతి, కాదరయ్య, బొబ్బ శ్రీనివాస్, జశ్వంత్, విద్యాసాగర్, మహిళా నాయకులు లలిత, రెండు బెడ్‌రూమ్ హౌసింగ్ సొసైటీ నిజాంపేట్ అధ్యక్షుడు తల్లారి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ నాయక్, బాచుపల్లి హౌసింగ్ సొసైటీ చైర్పర్సన్ మొహమ్మద్ ఫర్జానా సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఫార్ములా-ఈ కార్ రేసులో కీలక పరిణామం

### ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు అనుమతి

హైదరాబాద్,ఫిబ్రవరి14: ఫార్ములా-ఈ కార్ రేసు కేసు కీలక మలుపు తిరిగింది. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా అనుమతి లభించింది. ప్రాసిక్యూషన్ విషయంపై రాష్ట్రానికి కేంద్రం సమాచారం ఇచ్చింది. ఫార్ములా-ఈ రేసింగ్ ఒప్పందాల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ గతంలోనే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ని విచారించడానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా అరవింద్ కుమార్ విషయంలో కేంద్రం అనుమతి ఇవ్వడంతో.. ఇప్పుడు ఏసీబీ ఆయనపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు పూర్తి స్వేచ్ఛ పొందింది.

## రాష్ట్ర ఎన్నికల సంఘం నియమాలకనుగుణంగా మున్సిపల్ చైర్ పర్సన్ / వైస్ చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహణ:జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14(విజన్ ఆంధ్ర న్యూస్): మెదక్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ / వైస్ చైర్‌పర్సన్ పరోక్ష ఎన్నికలను ఈ నెల 16.02.2026న సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. శనివారం మెదక్ మున్సిపాలిటీలో 16వ తేదీన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పరోక్ష ఎన్నికల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారుతెలంగాణ మున్సిపాలిటీస్ యాక్ట్, 2019, 16.01.2020 నాటి ఎన్నికల నిర్వహణ నియమాల ప్రకారం చట్టబద్ధ విధానాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశం చెల్లుబాటు కావాలంటే మొత్తం అర్హత గల సభ్యులలో కనీసం 50 శాతం మంది హాజరు తప్పనిసరిగా ఉండాలన్నారుప్రత్యక్షంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఉదయం 11.00 గంటలకు...ప్రమాణ స్వీకారం నిర్వహించాలనిమధ్యాహ్నం 12.30 గంటలకు చైర్‌పర్సన్ / అనంతరం వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక నిర్వహించాలన్నారు



గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థుల అధికార ప్రతినిధిత్వానికి సంబంధించి...

ఎన్నికకు ముందు రోజు ఉదయం 11.00 గంటలలోగా సమర్పించాలని..
ఎన్నిక రోజు ఉదయం 10.00 గంటలలోగా సమర్పించాలన్నారు
భద్రతా ఏర్పాట్లుపోలీసు అధికారులకు కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు
సమావేశ ప్రాంగణం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని...
బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు
అనధికారిక వ్యక్తుల ప్రవేశం నిరోధించాలని..
అవసరమైతే ఎన్నికైన సభ్యులకు భద్రత కల్పించాలన్నారు
పారదర్శకంగా... స్వేచ్ఛాయుతంగా.. నిష్పాక్షికంగా. చట్టబద్ధంగా.. ఎన్నిక నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా...హెలెన్ కెల్లర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ 41 ఏళ్ల విజయోత్సవం




ఎల్కాజిగిరి, ఫిబ్రవరి 14, (విజన్ ఆంధ్ర): హెలెన్ కెల్లర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ తమ 41 ఏళ్ల విద్యా సేవా ప్రయాణాన్ని శనివారం ఘనంగా జరుపుకుంది. ఈ ప్రత్యేక వేడుకలో విద్యా సంస్థల ఫౌండర్ చైర్మన్ ప్రొఫెసర్ పటాన్ ఉమర్ఖాన్‌జన్మదినం కూడా జరుపు కోవడం విశేషం. ఇందులో భాగంగా బదిర విద్యార్థులకు, బీఎస్సీ ఆడియో లాజిఎంఎస్సీ బీఎడ్ స్పెషల్ ఎడ్యుకేషన్ విద్యార్థినీ విద్యార్థులకు వివిధ రకాలైన ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ ఎల్ పీ (ఆడియాలజీ అండ్ స్పీచ్-లాంగ్వేజ్ పాథాలజీ) విద్యార్థులు, హియరింగ్ ఇంపెయిర్డ్ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే విధంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రేరణాత్మక ప్రసంగాలు, ప్రత్యేక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా చైర్మన్, ప్రొఫెసర్ పటాన్ ఉమర్ఖాన్ మాట్లాడుతూ, సమానత్వం, దయ, నాణ్యమైన విద్య ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరూ ఎదగగలరని, హెలెన్ కెల్లర్ సంస్థలు ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తాయ న్నారు. మొదట ఒక చిన్న స్కూలు నుండి ప్రారంభమైన హెలెన్ కెల్లర్ ఇనిస్టిట్యూట్ అంచలంచలుగా పురోభి వృద్ధి సాధించుకుంటూ ఈరోజు టీచర్ ట్రైనింగ్ కోర్స్ ఆర్డియాలజీ సంబంధించిన ప్రొఫెషనల్ కోర్సు లనం అందిస్తుందన్నారు. ఇందులో చదివిన 40 మంది బధిర విద్యార్థులు మన రెండు తెలుగు రాష్ట్రాల్లో గెజిటెడ్ ఉద్యోగాలను సాధించారు. వివిధ ప్రభుత్వ శాఖలలో బీకాం డిగ్రీ పూర్తి చేసుకున్న బధిర విద్యార్థులు ప్రభుత్వ రంగ సంస్థల్లో దాదాపుగా 740 మంది ఉద్యోగాలను పొందారని తెలిపారు. భవిష్యత్తులో కూడా హెలెన్ కెల్లర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, విద్యార్థుల కోసం డిం యూనివర్సిటీ లక్ష్యంగా ప్రణాళికలను రూపొందించి అహర్నిశలు పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వికలాంగుల హక్కుల కోసం పోరాడుతున్న జాతీయ స్థాయి వికలాంగుల హక్కుల సంస్థ కొల్లి నాగేశ్వరరావు, రమేష్, టైగర్ నాగేశ్వరరావు, వివిధ ఎన్జీవోస్ ప్రతినిధులను ఫౌండర్ చైర్మన్ ప్రొఫెసర్ పటాన్ ఉమర్ఖాన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెలెన్ కెల్లర్ లో గత పది, పదిహేను సంవత్సరాలు పైబడి సేవలను అందిస్తున్న అధ్యాపకులు, సిబ్బందిని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనిల్ శ్రీరాం, పార్ట్నర్ ఐబీఎం ఇండియా సంస్థ ప్రతినిధి, డిజె శ్రీనివాస్ రీజినల్ మేనేజర్ ఎల్ఐసి సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ వారు ఈ సంస్థలో సేవలు అందిస్తున్న అధ్యాపకులను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా చైర్మన్ భాగస్వామి ప్రమీల విచ్చేసి ఈ 40 సంవత్సరాలుగా చేసినసేవలను కొనియాడారు.

## డ్రగ్స్ వల్ల ఆర్థిక, ఆరోగ్య నష్టం మాత్రమే కాదు సమాజానికి ముప్పు సీపీ పి. సాయి చైతన్య




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14:కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్‌లోని బోధన్ పట్టణ కేంద్రంలో చీఅఓుఖిఏుఖిఏు రావఎబతీఅ జశీబఅఎఆశ్రీ ఆధ్వర్యంలో యువతకు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రమాకాంత్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా ా. ఖఱ జష్ఠుఖ్ఖుఅఖు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభాం చూపుతుందని అన్నారు. సరదాగా లేదా స్నేహితుల ప్రలోభాలకు లోనై ప్రారంభమయ్యే ఈ అలవాటు క్రమంగా వ్యసనంగా మారి విద్య, కెరీర్, భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక, ఆర్థిక సమస్యలను వివరించారు. మత్తు పదార్థాల ప్రభావంతో యువత తప్పుదారులు పట్టి నేరాలకు పాల్పడే అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. డ్రగ్స్ సరఫరా చేయడం, వినియోగించడం లేదా వాటికి సహకరించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. "డ్రగ్ ఫ్రీ తెలంగాణ" లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఇవ్వడానికి లేదా సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1098ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో నార్కోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, మహిళల భద్రతపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెక్యూరిటీ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ కవితా రెడ్డి, ట్రెజరర్ కేతం సంతోష్, జాయింట్ సెక్రటరీలు దుష్యంత్, డాక్టర్ శిరీష్, హితిన్ భీమాని, డాక్టర్ ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కొడాలి కిషోర్, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ఎస్హెచ్ఓ వెంకటనారాయణ, రూరల్ సిఐ విజయబాబు, రుద్రూర్ సిఐ కృష్ణ, ఎస్సైలు భాను ప్రకాష్, సందీప్, మనోజ్, మహేష్, భాస్కర్, మచ్చేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. సుమారు 1500 మంది కాలేజీ విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు

## మహాశివరాత్రి మహోత్సవంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రత్యేక పూజలు

### పంచభూత లింగార్చనతో ఆధ్యాత్మిక చైతన్యం ప్రకృతి తత్త్వాల పరిరక్షణకు పిలుపు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని నిజాంపేట్ శ్రీ మాత నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో ఘనంగా పంచభూత లింగార్చన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ శ్రీ శక్తానందాగిరి స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే వివేకానంద్ స్వామీజీ ఆశీస్సులు స్వీకరించి, ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి శివార్చనలో పాల్గొన్నారు. ఆలయం పరిసరాలు భక్తులతో కళకళలాడగా, శివనామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. పంచభూత లింగార్చన ద్వారా భూమి, నీరు, అగ్ని, వాయు, ఆకాశ తత్త్వాల పట్ల గౌరవభావం పెంపొందుతుందని, ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, ఐక్యతలు నెలకొని ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్రరావు, పెద్దిరెడ్డి సుజాత, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు చంద్రగిరి సతీష్, మాజీ సర్పంచ్ నాగేష్ చారి, దుండిగల్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి, అజయ్ చౌదరి, మేకల మధుసూదన్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రదీప్, బిక్షపతి, బొబ్బ శ్రీనివాస్, జశ్వంత్, సాయి, మహిళా నాయకురాలు లలిత తదితరులు పాల్గొన్నారు. భక్తులు భారీగా హాజరై మహాశివరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు

## ప్రజా ఆరోగ్యానికి రాజకీయాలకతీతంగా అండ సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

### కాంగ్రెస్ ప్రభుత్వ మంజూరు చేసిన రూ. 3.25 లక్షల ఎల్ఓసి బాచుపల్లి బాధితునికి అందజేసిన బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర): ప్రజల ఆరోగ్య పరిరక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా సేవలందించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆర్థిక భరోసా లభిస్తోందన్నారు. బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్‌కు చెందిన బి. ఆనంద్ ఎముకమజ్జ మార్పిడి చికిత్స పొందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 3.25 లక్షల ఎల్ఓసి చెక్కును నిజాంపేట్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేద రోగులు



అవసరమైన ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం తక్షణమే సహాయం అందిస్తుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు చికిత్సకు అడ్డంకి కాకూడదని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందించడమే నా కర్తవ్యం అని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సతీష్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్ర రావు, సుజాత, శెనిగల ప్రమీల యాదవ్, పార్టీ నాయకులు సాంబశివ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, దుండిగల్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల్ల ప్రాంత క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే మా లక్ష్యం

**అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

**అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ అధినేత**


**అండపల్లి జలంధర్ రెడ్డి**

**విజయవంతంగా ముగిసిన ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్**

**విజేతలకు బహుమతులు ప్రధానం**

**మొదటి బహుమతి ఐదు లక్షలు అందజేత**

అచ్చంపేట ఫిబ్రవరి 14 ( విజన్ ఆంధ్ర) నల్లమల్ల ప్రాంత క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే మా లక్ష్యం అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి అన్నారు అచ్చంపేట పట్టణంలో రాజీవ్ ఎన్టీఆర్ స్టేడియంలో గత వారం రోజుల నుంచి సి వి కే ఆల్ ఇండియా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు విజయవంతంగా జరిగాయి ఈ సందర్భంగా శనివారం క్రీడల్లో విజేతలుగా నిలిచిన టీమ్ లకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను క్రీడాకారులకు అందజేయడం జరిగింది ప్రథమ బహుమతి 5 లక్షల రూపాయలు రెండో బహుమతి మూడు లక్షల రూపాయలు తోపాటు విజేతలకు ప్రైజ్ మనీ సీల్డు అందజేశారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో క్రీడలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తూ ఎంతోమంది క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం మా ప్రధాన లక్ష్యమని ఇందులో భాగంగా అచ్చంపేట పట్టణంలో సీజన్ 3వ ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్స్




విజయవంతంగా కొనసాగడం జరిగిందన్నారు టోర్నమెంట్కు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా మేనేజ్మెంట్ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అచ్చంపేట పట్టణంలో ప్రతి సంవత్సరం ఆల్ ఇండియా లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఈ ప్రాంత అదృష్టమని దూరప్రాంతాల నుంచి ఎంతో మంది క్రీడాకారులు ఇక్కడ జరిగిన టోర్నమెంట్లో ఆడి బహుమతులు గెలుచుకోవడం చాలా సంతోషమన్నారు ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి వివిధ భాగాల చైర్మన్లు నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## గజ్వేల్ మున్సిపల్ పీఠం ఎవరికి

### – 'గులాబీ' కోటలో ముదిరిన చైర్మన్ పోరు!


గజ్వేల్, 14 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మున్సిపల్ ఎన్నికల్లో 11 స్థానాలు కైవసం చేసుకుని స్పష్టమైన ఆధిక్యత చాటుకున్న గులాబీ పార్టీలో ఇప్పుడు "చైర్మన్" ఎంపిక సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది. చైర్మన్ రిజర్వేషన్ బీసీ మహిళకు కేటాయించడంతో, ఆశావహుల మధ్య 'నువ్వా నేనా' అన్నట్లుగా ప్రచ్ఛన్న యుద్ధం నడుస్తోంది. ప్రతాప్ రెడ్డి వర్గం మరియు హరీష్ రావు ఆశీస్సులు. మున్సిపల్ పీఠం కోసం ఇద్దరు బలమైన నేతల కుటుంబాల మధ్య పోటీ నెలకొంది. ఈ రేసులో ప్రధానంగా ఇద్దరి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, ఆయన అనుచరుడిగా గుర్తింపు పొందిన గంగిశెట్టి రవీందర్ సతీమణి చందన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రతాప్ రెడ్డి అండదండలు తమకే ఉన్నాయని ఈ వర్గం ధీమాగా ఉంది. ఉద్యమ కాలం నుండి పార్టీకి విధేయుడిగా, మాజీ మంత్రి హరీష్ రావు మరియు కేసీఆర్ నమ్మకస్తుడిగా పేరున్న కళ్యాణ్ కార్ నర్సింగరావు సతీమణి పద్మాబాయి కూడా రేసులో ముందంజలో ఉన్నారు. పార్టీ సీనియారిటీ, అధిష్టానంతో ఉన్న సాన్నిహిత్యం తమకు ప్లస్ అవుతుందని వీరు భావిస్తున్నారు. మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు అటు గంగిశెట్టి రవీందర్, ఇటు కళ్యాణ్ కార్ నర్సింగరావు తమ స్థాయిలో గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ మద్దతు ఒకరికి ఉంటే, రాష్ట్ర స్థాయి నేతల ఆశీస్సులు మరొకరికి ఉండటంతో కౌన్సిలర్లలోనూ, పార్టీ శ్రేణుల్లోనూ తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మెజారిటీ కౌన్సిలర్ల మద్దతు ఎవరికి ఉంది? అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుంది? అనే అంశాలు ఇప్పుడు గజ్వేల్‌లో హాట్ టాపిక్. ఒకవైపు స్థానిక సమీకరణాలు, మరోవైపు పార్టీ పట్ల విధేయతను బేరీజు వేసి గులాబీ బాస్ తుది నిర్ణయం తీసుకోనున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పీఠం 'చందన'కు దక్కుతుందా లేక 'పద్మాబాయి'ని వరిస్తుందా అన్నది వేచి చూడాలి.

## కృష్ణ నగర్ ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా బషీర్, సజీద్ ఎన్నిక

**నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన**

**కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**


**-- కాలనీల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని హామీ**



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని కృష్ణ నగర్, ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా బషీర్, సజీద్ లు ఎన్నికైన సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పన, సమగ్ర అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సంఘం ప్రతినిధులు సక్రియంగా పనిచేయాలని, కాలనీల అభివృద్ధి కోసం ప్రజలు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ ప్రముఖులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సినిమా

## రోషన్ హీరోగా ఏమో ఏమో ఇది మూవీ




ఛాంపియన్ హీరో రోషన్ మేక టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే క్లాసిక్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. వాలెంటైన్స్ డే సందర్భంగా శనివారం ఈ సినిమా టైటిల్‌తో పాటు 'ద ఫస్ట్ బ్రీజ్' పేరుతో ఒక చిన్న గ్లింప్స్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటివరకు 'హిట్' సిరీస్, 'సైంధవ్' వంటి ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్లతో మెప్పించిన శైలేష్ కొలను, ఈసారి పూర్తి భిన్నంగా రొమాంటిక్ కామెడీ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. ఈ గ్లింప్స్‌లో హీరో రోషన్ (అభయ్) తన తల్లితో అమ్మాయిల గురించి, నేటి తరం రిలేషన్ షిప్స్ గురించి చేసే కామెడీ సంభాషణలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రోషన్ సరసన 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ (అపూర్వ పాత్రలో) కథానాయికగా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన హేషామ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 దసరా కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

## అట్లీ-అల్లు అర్జున్ మూవీ సినిమా షూటింగ్ డిలేపై అల్లు అసహనం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ తో చేస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెతో హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విజువల్ వండర్‌గా, హైఎండ్ గ్రాఫిక్స్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. అందుకే ఈ సినిమాకు సంబంధించిన చిన్న న్యూస్ అయినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ సినిమా విడుదల తర్వాత ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌లో కొత్త ట్రెండ్ సెట్ అవుతుందని భావిస్తున్నారు. లార్జ్ స్కేల్ ప్రాజెక్ట్స్‌కు ఈ సినిమా ఫౌండేషన్‌గా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతుందనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై మరో టాక్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతుండటంతో అల్లు అర్జున్ అసంతృప్తిగా ఉన్నాడని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఎ÷-లాన్ చేసిన రిలీజ్ డేట్‌కు సినిమా పూర్తి అవుతుందా లేదా అన్న ఆందోళన కూడా బన్నీకి ఉన్నట్లు టాక్. ఈ నేపథ్యంలో మేకర్స్‌తో మాట్లాడి, మేకింగ్‌ను మరింత పక్కాగా ప్లాన్ చేసి షూటింగ్ వేగవంతం చేయాలని సూచించినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ న్యూస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ మరో తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో కూడా సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో ఫ్యాన్స్‌లో మరింత ఎగ్జైట్మెంట్ పెరిగింది. ఆ సినిమా కూడా భారీ పాన్ ఇండియా లెవల్‌లో తెరకెక్కనుందని టాక్ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే, అట్లీ – అల్లు అర్జున్ కాంబినేషన్ మూవీ 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాజెక్ట్స్ పూర్తయ్యే సరికి అల్లు అర్జున్ రేంజ్ గ్లోబల్ లెవల్‌కు వెళ్లే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ భారీ సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## లోఏశ్ కకనగరాజ్ హీరోగా డిసి



'ఖైదీ', 'విక్రమ్', 'కూలీ' వంటి విజయవంతమైన చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేశ్ కనగరాజ్ ఇప్పుడు నటుడిగా మారబోతున్నారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'డీసీ' . ఈ సినిమాకు అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తుండగా.. సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. లోకేశ్ కనగరాజ్ సరసన వామికా గబ్బీ కథానాయికగా నటిస్తుంది. అనిరుథ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను వాలంటైన్స్ కానుకగా విడుదల చేసింది చిత్రయూనిట్. గ్లింప్స లో లోకేష్ కనగరాజ్ ఇంటెన్స్ అండ్ రా లుక్ లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. లోకేష్ ఇందులో దేవదాస్ పాత్రలో కనిపించబోతున్నాడు.

## ఏప్రిల్ 1న మ పెళ్లి నిజమే ర్యూమర్స్‌పై చమత్కరించిన మృణాళ్ ఠాకూర్



సినీ ఇండస్ట్రీలో రూమర్స్ అనేవి కొత్త విషయం కాదు. ఇద్దరు నటీనటులు కలిసి ఒక ఈవెంట్‌లో కనిపించినా, సోషల్ మీడియాలో వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. ఇదే పరిస్థితి ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరియు బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విషయంలో కూడా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ రూమర్స్‌కు అసలు కారణం ఒక పార్టీ. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ ఇద్దరూ కలిసి కనిపించడంతో మొదట సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దానికి తోడు మృణాల్ నటించిన ఓ సినిమా ఈవెంట్‌కు ధనుష్ హాజరుకావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వరుసగా వినిపించాయి. మృణాల్ గతంలో 'మేము కేవలం మంచి స్నేహితులమే' అని చెప్పినా కూడా ఈ ప్రచారానికి బ్రేక్ పడలేదు. కొందరు అయితే మరో అడుగు ముందుకేసి వాలెంటైన్స్ డే రోజున అంటే ఫిబ్రవరి 14న వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు సృష్టించారు. ఇటీవల తన హిందీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ ఠాకూర్‌ను ఈ విషయంపై ప్రశ్నించారు. ఫిబ్రవరి 14న ధనుష్‌తో పెళ్లి చేసుకుంటున్నారా?' అని అడగగా మృణాల్ నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. ఫిబ్రవరి 14 కాదు ఏప్రిల్ 1న చేసుకుంటానేమో. ఎందుకంటే అది ఏప్రిల్ ఫూల్స్ డే కదా!' అంటూ చమత్కరించింది. ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. అదే ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ, 'ఈ రూమర్స్ ఎక్కడి నుంచి వచ్చాయో కూడా నాకు తెలియదు. కొందరు 'మృణాల్ పెళ్లి అధికారికంగా ఖరారు అయింది' అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది నిజంగా భయంకరంగా ఉంది' అని చెప్పింది. ఇలా క్లియర్ క్లారిటీ ద్వారా ధనుష్‌తో పెళ్లి వార్తలకు మృణాల్ పూర్తిగా చెక్ పెట్టినట్టే అయ్యింది.

## ఘట్టమనేని మరో వారసుడు జయకృష్ణ ఎంట్రీ

### శ్రీనివాస మంగాపురం మూవీ పోస్టర్ విడుదల




వాలంటైన్స్ డే సందర్భంగా తెలుగు సినీ ప్రియులకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది. విడుదలైన పోస్టర్‌లో 'ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని, వెయ్యేళ్ళ నా ఈ ఎడబాటుని' అంటూ కథానాయకుడు శ్రీను మంగతో చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. ఇక ఈ సినిమాకు ఆర్ ఎక్స్ 100, మంగళవారం చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా మరియు ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

## చక్రం తిప్పిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

### కామారెడ్డిలో హంగ్‌తో అస్పష్టత

నిజామాబాద్,ఫిబ్రవరి14:టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సొంత మండలం భీంగల్‌లో చక్రం తిప్పారు. రెండు రోజుల ముందు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దీంతో ప్రజాపాలనకు జనం జైకొట్టారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి భీంగల్ మున్సిపాలిటీని సవాల్‌గా తీసుకున్నా సక్సెస్ కాలేకపోయారు. బీఆర్ఎస్ నాలుగు స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆర్మూర్ మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరేయడానికి ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి సర్వశక్తులు ఒడ్డినా 8 చోట్ల మాత్రమే గెలుపు సాధించగలిగారు. 19 స్థానాలు దక్కించుకొని కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్ సొంతం చేసుకుంది. రెబెల్స్ పోటీలో లేకుంటే మరో మూడు వార్డులు కాంగ్రెస్ కు దక్కేవి. బీఆర్ఎస్ 5 స్థానాలు, మజ్లిస్ ఒక చోట గెలువగా ఇండిపెండెంట్‌లుగా పోటీ చేసిన ముగ్గురు రెబెల్స్ విజయం సాధించారు.

## మల్కాజిగిరి లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ అమ్మకం, వినియోగం

### నిమ్మకు నీరెత్తిన అధికారులు

### కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల వినతి

మల్కాజిగిరి ,ఫిబ్రవరి14, విజన్ ఆంధ్ర :ప్లాస్టిక్ నిషేధం అమలు అనేది మల్కాజిగిరి ,అల్వాల్ సర్కిల్ పరిధిలో ఎక్కడా కనిపించడంలేదు. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వినియోగం రోజు రోజుకుపెరుగుతూనే ఉంది. ప్లాస్టిక్ కవర్ అమ్మడం, వినియోగించడం నేరమని, వాడకూడదని చెప్పిన ఎక్కడ కూడా అది అమలు కావడం లేదు.ఇందుకు చక్కటి నిదర్శనం మల్కాజిగిరి . ఈ మున్సిపల్ పరిధిలో ఏ షాప్ లో చూసిన, రోడ్డు పక్కన ఏ బండి దగ్గర చూసిన విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడకం జరుగుతుంది. ఇక టీ దుకాణాల యజమానులు, పండ్ల బండ్ల వ్యాపారులు, కిరాణం దుకాణదారులు కూడా ప్లాస్టిక్ సంచులనువినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల అనేక సమస్యలు వస్తాయని తెలిసినా అనేకమంది వినియోగిస్తున్నారు. మానవాళి మనుగడకేప్రమాదకరంగా ఉన్న ప్లాస్టిక్ వినియోగంపై ఆరోగ్య నిపుణులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. 75 మైక్రాన్ల కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ నువినియోగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని




అధికారులు హెచ్చరికలు ఎవ్వరూ పట్టించు కోవడం లేదు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధం ఎక్కడా కనిపించడంలేదు.ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు, స్టాళ్లపై నిషేధం ఆచరణలో అమలు కావడంలేదని విమర్శలు వినవస్తున్నాయి. అనేక మంది దుకాణదారులు నేటికీ 75 మైక్రాన్ల లోపు ఉన్న ప్లాస్టిక్ గ్లాసులను, సంచులను విక్రయిస్తూనే ఉన్నారు. అయితే, అధికారులు దుకాణాలల్లో తనిఖీలు చేయడానికి వస్తున్నారని సమాచారం వస్తే మాత్రం వీటిని కొద్ది రోజులు మాయం చేస్తున్నారు. ఆ తర్వాత షరా మాములే. వినియోగదారులు కవర్లు అడుగుతున్నారు. ఇవ్వాల్సి వస్తుందంటూ యథేచ్ఛగా వీటిని వాడకంలో పేట్టేస్తున్నారు. వాడిపారేసిన ఈ ప్లాస్టిక్ కవర్లను మేతకు వచ్చే అనేకమూగ జీవాలు ప్లాస్టిక్ కవర్లలో ఉన్న ఆహారం, కూరగాయలు ఇతర తినుబండారాలను తినే సమయంలో ప్లాస్టిక్ ను సైతం తినడంతో అవి అస్వస్థతకు గురవుతున్నా యి. కొన్ని చనిపోతున్నాయి. నేటికీ రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ వస్తువులు దర్శనమిస్తున్నాయి. ఇళ్ళ మధ్య నున్న మురుగు కాల్వల్లో వీటిని పారవేస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించడానికి చర్యలు అంతంత మాత్రంగానేచేపడుతున్నట్లు విమర్శలు వినవస్తున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి దుకాణాల్లో తనిఖీలు చేసి వీటిని విక్రయిస్తున్న ,వినియోగిస్తున్న దుకాణ యజమానులకు భారీ జరిమానా విధించాలని ప్రజలు కోరుతున్నారు.

# లాయర్ స్వప్న కేసులో నిందితుల అరెస్ట్

## హత్యకు ఉప యోగించిన కార్లు, ఫోన్లు స్వాధీనం

### భూ వివాదం నేపథ్యంలోనే హత్య జరిగినట్లు పోలీసుల వెల్లడి

రంగారెడ్డి,ఫిబ్రవరి14 మొయినాబాద్ కేతిరెడ్డిపల్లిలో న్యాయవాది స్వప్న హత్య కేసులో పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్ గోటికె స్వప్న ఫిబ్రవరి 4న రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సమీపంలో దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు శనివారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. న్యాయవాది స్వప్న హత్యకు భూ వివాదమే కారణమని నిర్ధారించారు. హత్యకు పాల్పడిన నలుగురు నిందితులలో ప్రధాన నిందితుడు స్వప్న సొంత అన్న గోటికె రాజు మరో ముగ్గురు సహచరులతో కలిసి హత్యకు కుట్ర చేసినట్లు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డీసీపీ యోగేష్ గౌతమ్ చెప్పారు. సర్వే నంబర్ 339లోని 4 ఎకరాల భూమిపై వివాదం. భూమి సర్వే కోసం వెళ్లిన సమయంలో నిందితులు స్వప్నపై దాడికి పాల్పడ్డారు. మొదటగా కారుతో ఢీకొట్టి, తర్వాత రాళ్లు,కర్రలతో దాడి చేసి అనంతరం కత్తితో గొంతు కోసి హత్య చేశారు. దీంతో ఘటన స్థలంలోనే స్వప్న మృతి చెందింది. హత్య అనంతరం ఇన్నోవా కార్, స్కూటీలో నిందితులు పరారయ్యారు. ఇన్నోవా కారు, స్కూటీ సీజ్ చేశారు. నలుగురు నిందితుల మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హత్యకు ఉపయోగించిన కొడవలిని కూడా సీజ్ చేశాం అని డీసీపీ యోగేష్ తెలిపారు.చెల్లిని చంపిన సొంత అన్న కేసులో మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పటికే స్వప్న అన్న రాజుతో పాటు ఇద్దరి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. స్వప్న లొకేషన్ వివరాలు ఎప్పటికప్పుడు రాజుకు చేరవేసిన శేఖర్ అనే మరో వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. గతంలోనూ రెండు సార్లు స్వప్నను హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు రాజు విచారణలో ఒప్పుకున్నాడు. ఒకసారి కారుతో మరోసారి బుల్డోజర్‌తో స్వప్నను ఢీ కొట్టించే ప్రయత్నం చేశాడు రాజు. హత్య చేసి రోడ్డు ప్రమాదంగా మలిచేందుకు ప్లాన్ చేశాడు. రెండు ఘటనల నుంచి స్వప్న తప్పించుకుంది. సీసీ కెమెరాలు లేని ప్రదేశాలు చూసి స్వప్నను వెనుక నుంచి ఢీ కొట్టేందుకు రాజు ప్లాన్ చేశాడు. ప్లాన్ సక్సెస్ చేసేందుకు తన స్నేహితులు వీరేష్, శివ, శేఖర్ సహాయం తీసుకున్నాడు. ఈ రోడ్డు ప్రమాదం కేసులను హత్యాయత్నం కేసులుగా పోలీసులు మార్చనున్నారు.






# అమెరికాలో భారత విద్యార్థి అదృశ్యం

### కొనసాగుతున్న గాలింపు చర్యలు

బెంగళూరు,ఫిబ్రవరి14: అమెరికాలో భారత విద్యార్థి అదృశ్యమయ్యాడు. కర్ణాటకకు చెందిన సాకేత్ శ్రీనివాసయ్య (22) ఫిబ్రవరి 9 నుంచి కన్పించకుండా పోయాడు. దీంతో అతడి కోసం పోలీసులు గాలింపుచర్యలు చేపట్టారు.సాకేత్ బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. అతడు చివరిసారిగా క్యాంపస్‌కు కిలోమీటరు దూరంలో ఉన్న లేక్ అంజా సమీపంలో కన్పించినట్లు తెలుస్తోంది. అక్కడ అతడి పాస్‌పోర్టు, ల్యాప్‌టాప్ ఉన్న బ్యాక్‌ప్యాక్‌లను అధికారులు గుర్తించారు. అతడిని గుర్తించేందుకు స్నేహితులతో కలిసి స్థానిక అధికారులు గాలిస్తున్నారు. ఈ ఘటనపై శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. సాకేత్ కుటుంబసభ్యులతో మాట్లాడుతు న్నామని, వారికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చింది. అమెరికా అధికారులతోనూ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.






# శివరాత్రి రుద్రుడికి ప్రీతకరంఉపవాసంతో స్వామికి అర్చన మంచిది

ద్రాక్షారామం,ఫిబ్రవరి14 శివుడికి ఎంతో ప్రీతికరమైన రోజు మహా శివరాత్రి. హిందువులు పెద్ద పండుగల్లో శివరాత్రి ఒకటి. పార్వతీదేవిని శివుడు పెళ్లాడిన రోజునే ఈ పండుగగా జరుపుకుంటారు. అలాగే శివపురాణంలో మహాశివరాత్రికి సంబంధించి ఇంకొన్ని కథలు కూడా ఉన్నాయి. మాఘమాసంలోని కృష్ణ పక్ష చతుర్దశి రోజున మహా శివరాత్రి వస్తుంది. ఈ రోజున శివుడిని భక్తి, పూజలతో కొలిస్తే అంతా మంచి జరుగుతుందని నమ్ముతారు. ఈ ఏడాది అలాంటి పవిత్రమైన రోజు ఫిబ్రవరి 15న వచ్చింది. దేశమంతటా శివాలయాల్లో పెద్ద ఎత్తున శివరాత్రి సంబరాలు జరుగుతుంటాయి. శివరాత్రి అనగానే అందరికీ వెంటనే గుర్తొచ్చేది. ఉపవాసం, జాగరణ. ఈ రోజున ఉపవాసం ఉండి, రాత్రి జాగరణ చేస్తే పుణ్యం దక్కుతుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు.శివరాత్రి నాడు తెల్లవారుజామునే లేచి, స్నానం చేసి ఆ తర్వాత శివరాత్రి వ్రతాన్ని మొదలుపెట్టాలి. ఈ వ్రతం చేసేటప్పుడు ఉపవాసం, జాగరణం, బ్రహ్మచర్యం అనే నియమాలు పాటించాలి. ఇంట్లోనే గానీ, ఆలయంలోగానీ వ్రతాన్ని ఆచరించవచ్చు. రాత్రంతా జాగరణం ఉండి, ఉదయాన్నే స్నానం చేశాక మళ్లీ పూజ చేసి వ్రతాన్ని విడవాలి. అన్నం లాంటి రోజూ తీసుకునే ప్రధాన ఆహారం కాకుండా పాలు, పండ్లు మాత్రమే, అదీ సాయంత్రం పూటనే తీసుకోవాలి. ఇతరులతో దైవ సంబంధమైన మాటలనే ఎక్కువగా మాట్లాడితే మంచిది. ఓం నమః శివాయ మంత్రాన్ని జపిస్తూ ఉండాలి.అనారోగ్యంతో ఉన్నప్పుడు ఉపవాసం ఉండకండి.మహా శివరాత్రి నాడు భక్తులు ఉపవాస దీక్షను పాటిస్తారు. చాలామంది కఠినంగా ఉండి.. కనీసం నీరు కూడా తాగరు. దీనిని నిర్జల ఉపవాసం అంటారు. కొంతమంది పాలు పండ్లు లాంటి సాత్విక ఆహారం తీసుకుంటారు. ప్రస్తుతం జీవన ప్రమాణాల దృష్ట్యా పెరుగు, మజ్జిగ, కొబ్బరి నీరు డ్రై ఫ్రూట్స్ వంటివి కూడా తినవచ్చు. శివరాత్రి మరుసటి రోజు సూర్యోదయం అయిన తరువాత ఉపవాస దీక్షను విరమించాలి. మహాశివరాత్రి ఉపవాస సమయంలో కొన్ని ఆహారాలను ఖచ్చితంగా తినకూడదు. వీటిలో గోధుమలు, బియ్యం, పప్పులు మరియు పప్పుధాన్యాలు వంటి ధాన్యాలు ఉన్నాయి. ఉల్లిపాయలు, వెల్లుల్లి , ఉడికిన పదార్థాలను తినకూడదు. ఇంకా వీటితో పాటుగా మద్యం, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండాలని పండితులు చెబుతున్నారు. శివరాత్రికి చేసే జాగరణ మనలో ఉన్న శివత్వాన్ని జాగృతం చేస్తుంది. జాగరణం మనలో ఉన్న శివుడిని జాగృతం చేస్తుంది, తమస్సును తొలగిస్తుంది. సినిమాలు చూస్తూనో, పిచ్చి కబుర్లు చెప్పుకుంటూనో, కాలక్షేపం చేస్తూనో చేసే జాగరణకు అది జాగరణ అవ్వదు, కాలక్షేపం మాత్రమే అవుతుంది. అప్పుడు పుణ్యం రాకపోగా, ఆ సమయంలో మట్లాడిన చెడు మాటల వలన పాపం వస్తుంది. శివరాత్రి మరునాడు ఉదయం శివాలయాన్నిసందర్శించి, ప్రసాదం తీసుకుని, ఇంటికి వచ్చి భోజనం చేసి ఉపవాస వ్రతం ముగించాలి. అందరూ గుర్తుపెట్టుకోవలసిన ముఖ్య విషయం, శివరాత్రి నాడు ఉపవాసం, జాగరణ చేసినవారు, తరువాత రోజు రాత్రి వరకు నిద్రించకూడదు. అప్పుడే సంపూర్ణఫలం దక్కుతుందని చెప్తారు.

## సూరారం ఉమామహేశ్వర దేవాలయంలో భద్రతా ఏర్పాట్లపై పోలీసుల సమీక్ష

### జోన్ ఏసిపి బాల గంగిరెడ్డి, సూరారం ఎస్‌హెచ్ఓ సుధీర్ కృష్ణ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూరారం ఉమామహేశ్వర దేవాలయం వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయాలని పోలీసులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో జోన్ ఏసిపి బాల గంగిరెడ్డి, సూరారం ఎస్‌హెచ్‌ఓ సుధీర్ కృష్ణ తమ సిబ్బందితో కలిసి దేవాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. దేవాలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భంగా భక్తుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, మహిళా భక్తుల భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. దేవాలయ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెంచాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఏసిపి పేర్కొన్నారు. అదనపు బందోబస్తు అవసరమైతే తక్షణమే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులతో కూడా పోలీసులు సమావేశమై పరస్పర సహకారంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలనే అంశంపై చర్చించారు. భక్తులు కూడా పోలీసుల సూచనలను పాటిస్తూ సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఆధ్యాత్మిక క్షేత్రాల్లో భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పోలీసులు చేపడుతున్న చర్యలు భక్తుల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## స్పా సెంటర్ ముసుగులో వ్యభిచారం

### పోలీసుల మెరుపు దాడిలో 45మంది అరెస్ట్

హైదరాబాద్,ఫిబ్రవరి14: కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ పరిధిలో స్పా సెంటర్ల పేరుతో సాగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. కేపీహెచ్‌బీ 6వ ఫేజ్‌లోని గాయత్రి రెసిడెన్సీలో ఉన్న 'ఆసన వెల్నెస్ స్పా' సెంటర్‌లో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం జరుగుతుందన్న పక్కా సమాచారంతో పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పోలీసులు మొత్తం 15 మంది యువతులను, 30 మంది పురుషులను అదుపులోకి తీసుకున్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల సందడి

మల్దకల్, ఫిబ్రవరి 14(విజన్ ఆంధ్ర): ఆదిశిల క్షేత్ర మైన మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దాసంగాలు మొక్కులు సమర్పించుకున్నారు. దేవాలయం వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ సత్య రెడ్డి నిర్మించిన అన్నదాన సత్రంలో గార్లదిన్నె హనుమంతు రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేయగా పూజలు నిర్వహించి భక్తులకు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు క్యూ పద్ధతిలో వెళ్లి అన్నదానం స్వీకరించారు. లిరేపు



మహాశివరాత్రిమహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలోని శ్రీ శివాలయంలో ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్, ఈవో తెలిపారు. తెల్లవారుజామున 5 గంటల నుండి స్వామివారికి రుద్రాభిషేకం చేయించే భక్తులు రూ. 200 చెల్లించి సాంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొనవచ్చని వారు తెలిపారు. స్వయంగా రుద్రుడే తపమాచరించి శ్రీమహావిష్ణువును ఆదిశలపై వెలిసేందుకు కారణమయ్యాడు కావున ఇట్టి క్షేత్రం హరిహర క్షేత్రంగా పిలువబడుచున్నది.






EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.